20-3Pg1exHMNWJQE.qxd:20-3Pg1exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,


20-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 49 పేజీలు: 16 వెల: 6.50


హమాస్‌కు భారీ ఎదురు దెబ్బ: టాప్ కమాండర్ హతం

అమితాబ్ సినిమా 3సార్లు చూశా: కేంద్రమంత్రి గడ్కరీ

5లో

# రాష్ట్రంలో పెరిగిన రాజకీయ హింస



శాంతి భద్రతల వైఫల్యంపై ఇసి తక్షణమే దృష్టి పెట్టాలి

కుర్చీ దిగిపోయే ముందూ వైఎస్సార్సీ రాజకీయాలు

టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైఎస్సార్సీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. మరో 50 రోజుల్లో కుర్చీ దిగి ఇంటికిపోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైఎస్సార్సీ మూకలు టిడిపి కార్యకర్తలపై దాడులు చేస్తున్నాయన్నారు. ప్రజాగళం సభకు వచ్చాడన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడిచేసి బలి తీసుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. మాచర్లలో టిడిపి కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారన్నారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. వెఎస్సార్సీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. బాధిత కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, వైఎస్సార్సీకి అత్యంత అనుకూలమైనవారే అని అన్నారు. వెస్సార్సీ నేతలతో సన్నిహితసంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండచూసుకునే వైఎస్సార్సీ గూం >>2

# 'గీత' దాటితే కొరడా

## రాష్ట్రంలో కోడ్ అమలుకు ప్రత్యేక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు



మంగళవారం ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలుపై సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాతో సీఎస్ జవహర్ రెడ్డి భేటీ

ప్రభుత్వ వెబ్‌సైట్లలో ప్రజాప్రతినిధుల ఫొటోలు తొలగించాలి

ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ ప్రకటనలు నిషిద్ధం

ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు

ప్రవర్తనా నియమావళి అందరూ అనుసరించాలి

సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి భేటీ

**విజయవాడ, మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరగనున్న లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని కట్టుదిట్టంగా అమలుచేయాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలుపై ఇద్దరు సభ్యులతో కూడిన స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాతో కలిసి కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలుపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వెబ్‌సైట్‌లు అన్నింటిలో ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, ఆడియో, వీడియోలు వంటివి వెంటనే తొలిగించాలని ఆదేశించారు. గ్రామ స్ధాయి నుంచి రాష్ట్ర స్ధాయి వరకు ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పరమైన ప్రకటనలన్నింటిని తొలిగించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి తగిన చర్యలను తీసుకోవాలని స్పష్టం చేసారు. ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటే అలాంటి వారిపై విచారణ జరిపి ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అందరు చర్యలు తీసుకోవాలన్నారు. చాలావరకు కార్యదర్శి స్ధాయి అధికారులు ఎన్నికల పరిశీలకులుగా వెళ్ళనున్నందున ఎన్నికల ప్రవర్తనా నియామవళిపై పూర్తి స్పష్టత ఉండేలా ఈ మార్గదర్శకాలను పూర్తిగా చదివి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియామావళికి సంబంధించి సీఈవో ఇచ్చే ప్రత్యేక ఫార్మెట్‌లో నివేదిక ఇవ్వాలని అందరు >>2



## 'మేమంతా సిద్ధం' 27న ఆరంభం

-సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్త:** సీఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్ గత అయిదేళ్ళగా కష్టపడుతున్నారని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. గత అయిదేళ్ళల్లో ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు 99 శాతం వరకు అమలు చేసారన్నారు. ప్రజలతో మమైకమై, ఎన్నికల్లో మరోకసారి వారి ఆశ్శీస్సులను కోరేందుకు సీఎం జగన్" మేమంతా సిద్దం" పేరిట బస్సుయాత్రను చేపట్టారన్నారు. ఈ నెల27వ తేదిన సీఎం జగన్ బస్సు యాత్ర ఇడుపులపాయలో ప్రారంభమవుతుందన్నారు. మంగళవారం మీడియాతో సజ్జల రామకృష్ణారెడ్డి బస్సు యాత్ర రూట్ మ్యాప్‌ను వివరించారు. సిద్ధం సభలు జరిగిన ప్రాంతాల్లో కాకుండా, మిగిలినప్రాంతాల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. సిద్ధం >>2

# సంక్షేమం ఆగదు..

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అయిదేళ్ళలో వ్యయానికి వెనుకంజ వేయక చేపట్టామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారుఅన్ని వర్గాలకు ప్రయోజనం కలిగించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించామని, సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నమోదు చేసిందని తెలిపారు. ఇవి వారి ఖాతాలకు ఇప్పటికే విడుదల చేసినందున జమ అవుతాయని తెలిపారు. ఈ విషయంలో విపక్షాలు, వారి అనుకూల వ్యవస్థలు చేసే విషప్రచారాన్ని కార్యకర్తలంతా తిప్పికొట్టాలని సీఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఇంటింటికి తిరుగుతూ వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మన ప్రభుత్వం సాధించిన విజయాలు, సామాజిక న్యాయం అభ్యున్నతిని వివరించాలన్నారు. ఎన్నికల ప్రచార సన్నద్దతలో భాగంగా సీఎం జగన్ మంగళవారం రాష్ట్రమంతటా ఆయా నియోజకవర్గాల్లో అనుసరించిన విధానాలపైన. ప్రచారంశాలపైన మార్గ దర్శనం చేసారు. పార్టీ కీలకనేతలతో ఆయన ముఖాముఖిగా, వర్చువల్‌గా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలందరికి న్యాయం చేసేందుకు మనం అనేక చర్యలను తీసుకున్నామన్నారు. సామాజిక ఆస్తులైన గ్రామీణ సచివాలయాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లతో పాటుగా ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్‌లు, 17కొత్త వైద్య కళాశాలలో కీలక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం వ్యూహాత్మక పెట్టుబడులను పెట్టడం జరుగుతోందన్నారు. తద్వారా రాష్ట్ర ప్రజలు యొక్క జీవన ప్రమాణాలు, మెరుగయ్యాయన్నారు.

ప్రతిరంగంలో అభివృద్ధిని చూపించాం

గ్రామీణ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చాం

ప్రజలకు నేరుగా వెళ్లి చెప్పండి

పార్టీ నేతలకు సూచించిన సిఎం జగన్

ఆరోగ్యం, విద్య, గృహరంగం ఎటువంటి సామాజిక మౌలిక సదుపాయాలను నైపుణ్యం కలిగిన మానవశక్తిని, డిజిటల్ పరిజ్ఞానంతో మేళవించటం వలన గరిష్టస్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగ కల్పన సాధించవచ్చునన్నారు. ఇది రాష్ట్రాన్ని ఆర్ధికంగా బలోపేతం చేస్తూ స్ధిరమైన పారిశ్రామిక అభివృద్ధి వైపు నడిపిస్తుందన్నారు. మన ప్రభుత్వం రూ. 20వేల కోట్లు వ్యయంతో నాలుగు పర్యావరణరహిత ఓడ రేవులను, రామాయ పట్టణం, మచిలీపట్టణం, మూలపేట, కాకినాడలో నిర్మించడం జరిగిందన్నారు. వీటి ద్వారా 2025- 26 ఆర్ధిక సంవత్సరం నాటికి 110ఎంటిపిఏ అదనపు సామర్ధ్యం సృష్టించటం ద్వారా, దాదాపు 75వేల



మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మా ప్రభుత్వం రూ. 3800కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపు తిప్ప, మచిలీపట్టణంలో నిర్మిస్తోంది. వీటి ద్వారా రూ. 9 వేల కోట్లు, స్థూల విలువ గల 4లక్షల50వేల టన్నులు చేపలు, రొయ్యలవేల ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు >>2

# ప్రతికోర్టులో 50% మహిళా లాయర్లుండాలి

న్యాయవాదులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలి: సిజె ధీరజ్ సింగ్ ఠాగూర్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయ వ్యవస్ధలో నిర్మాణాత్మక అంశాలపై పరిపూర్ణమైన అవగాహన ప్రతి లాయర్‌కు అత్యంత అవసరమని ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. న్యాయస్ధానాల్లో ధర్మాసనానికి అడ్వోకేట్స్‌కు మధ్య సమన్వయత అవసరమన్నారు. వర్తమాన న్యాయవాదులు తమ కన్నా ముందు వృత్తిలోకి వచ్చిన అనుభవజ్ఞులైన వారిని మార్గనిర్దేశకులుగా భావించి అడుగులు ముందుకు వేయాలన్నారు. న్యాయవ్యవస్ధలో అనేక సంస్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిని అందిపుచ్చుకుంటూ వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఇందు కాలనుగుణంగా ఆయా అంశాలకకు సంబంధించి అంశాలతో వస్తున్న లా జర్నల్స్ చదవాలన్నారు. ప్రతి న్యాయస్ధానంలో కనీసం 50శాతం తగ్గకుండా మహిళా న్యాయవాదులుండాలన్నారు. వారికి వృత్తిలో రాణింపుకు సహకరించడమే కాకుండా, బార్స్ అసోషియేషన్ హాల్స్ అన్ని సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. ఉమ్మడి ఏపీ హైకోర్టు రెండుగా విడివడిన తరువాత ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్ధానం నల్లపాడులోకి అందుబాటులోకి



నందిగామలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్

వచ్చిందన్నారు. క్రమంలో అక్కడ మౌలిక వసతులు వృద్ధి పర్చుకుంటూ క్షేత్రస్ధాయి నుంచి న్యాయస్ధానాలకు మౌలిక వసతులతో కూడిన నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మంగళవారం సాయంత్రం సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్ అదనపు సివిల్ జడ్జి న్యాయస్ధానాల భవన సముదాయాలను ఏపీ హైకోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయితో కలిసి ప్రారంభించారు. >>2

# ప్రిన్సిపల్ పదోన్నతుల ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు

## హైకోర్టు తీర్పు



**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 197 అధ్యాపకులకు ప్రిన్సిపల్స్‌గా పదోన్నతిని కల్పించడాన్ని ఏపీ హైకోర్టు తప్పుబట్టింది. ఈ ఉత్తర్వులను రద్దు చేసింది. ఎన్నికల కోడ్ అమలులోకి రావడానికి ఒక రోజు ముందు ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 197 అధ్యాపకులకు ప్రిన్సిపల్స్‌గా పదోన్నతిని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ (లైబ్రరీ సైన్స్) అసోషియేషన్ అధ్యక్షుడు కె. సంజీవ రావు మరి కొందరు హైకోర్టులో పిటిషన్ వేసారు. ఈ పిటిషన్‌లో ప్రిన్సిపాల్స్ పదోన్నతిలో తమను పరిగణనలోకి తీసుకోకపోవడంపై వారు తీవ్రంగా పరిగణించాలని హైకోర్టును కోరారు. వివిధ జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ పోసీడింగ్స్‌ను పిటిషనర్లు మరి కొన్ని అంశాలను తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టు దృష్టిలో పెట్టారు. తమను ప్రమోషన్ల పరిధిలోకి తీసుకోవాలని కోరారు. పదోన్నతుల పరిధిలోకి పిటిషనర్లను పరిగణనలోకి తీసుకోకపోవడం 2021లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 76కు పూర్తి విరుద్ధమంది. పూర్తి వివరాలతో కౌంటరు వేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఇంటర్ విద్యా కమీషనర్. సాధారణ పరిపాలన శాఖ సీఎస్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను వారం రోజులకు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. ప్రభుత్వ లెక్చరర్లను ప్రిన్సిపాల్స్‌గా ప్రమోషన్ కల్పించే అంశంలో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది.


# ఓటుకు లక్ష పంచినా పిఠాపురం 'జనసేన'దే

దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేస్తా

వంగా గీత, చలమలశెట్టి సునీల్ భవిష్యత్‌లో జనసేనలోకి రావాలని కోరుకుంటున్నా..

కాకినాడ లోక్‌సభ జనసేన అభ్యర్థిగా ఉదయ్

పోటీ చేసే అన్ని సీట్లు గెలుస్తాం: పవన్



**అమరావతి, మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** పిఠాపురం గెలుపుతో ఎపి భవిష్యతను నిర్ధేసిద్దామని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధిచేసి, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని హామీ నిచ్చారు. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయగలడో చేసి చూపిస్తానని పవన్ వెల్లడించారు. జనసేన పోటీచేస్తున్న 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెట్ స్థానాల్లో భారీ మెజార్టీతో గెలిచి దేశం మొత్తం మనవైపు చూసేలా చేద్దామని ఆయన అన్నారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 160 మంది పవన్‌సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. మంగళవారం జనసేన కేంద్ర కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి పవన్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని పవన్ ప్రకటించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ, పిఠాపురం నాకు ప్రత్యేకమైన నియోజకవర్గమని, గెలుపుకోసం ఈ నియోజకవర్గాన్ని ఎంచుకోలేదని, రాష్ట్రం కోసం పనిచేసే నన్ను. గెలిపించే నియోజకవర్గం ఉండాలన్న సమయంలో పిఠాపురం నుంచి వచ్చిన ప్రతి ఒక్కరూ మా నియోజకవర్గంలో పోటీచేయ్.. నిన్ను అసెంబ్లీకిపంపించే బాధ్యత మేంతీసుకుంటామని చెప్పిన తీరు నాగుండెను తాకిందని పవన్ తెలిపారు.

**అందరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిని:** అందరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిని, సమస్యను తగ్గించే వ్యక్తిని అని అన్నారు. సమాజాన్ని కలిపే >>2



# సిఎఎపై 'స్టే'కు సుప్రీం నిరాకరణ

కేంద్ర వివరణ కోసం మూడు వారాల గడువు

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఎన్డీయే ప్రభుత్వం అమలులోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా సిఎఎ చట్టం అమలుపై దాఖలయిన 237 పిటిషన్లకు సంబంధించి మూడువారాల్లోపు అంటే ఏప్రిల్ 8వ తేదీలోపు వివరణ ఇవ్వాలనికేంద్రానికి స్పష్టం చేసింది. కేంద్రం నోటిఫైచేసిన సిఎఎ చట్టంఅమలును సవాల్ చేస్తూ లెక్కలేనన్ని >>2

## నేడు టిడిపి లోక్‌సభ జాబితా

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి టిడిపి తన ఎంపి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముమ్మరంచేసింది. ఈమేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బుధవారంలోగా పార్టీకి సంబంధించి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ఎంపికచేసే పనిలో బిజీగా ఉన్నారు. ఈమేరకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా బిజెపి, జనసేన పొత్తులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో టిడిపి 144అసెంబ్లీస్థానాలు, 17 లోక్‌సభ సీట్ల కేటాయింపు జరిగిందనే విషయం తెలిసిందే. కాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందే టిడిపి 128 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను అందరికంటే ముందుగా ప్రకటించింది. మరో 16 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉందనే సంగతి తెలిసిందే. కాగా లోక్‌సభ స్థానాలకు సంబంధించి టిడిపి ఇప్పటి వరకు అభ్యర్థుల పేర్లను ప్రకటించలేదు. ఇదిలా ఉండగా తాజా సమాచారం ప్రకారం లోక్‌సభ స్థానాలకు టిడిపి నుంచి ఇప్పటికే 10 స్థానాలకు అభ్యర్థులను అధినేత ఫైనలైజ్ చేశారని తెలిసింది. అయితే మంగళవారం సాయంత్రం దీనిపై స్పష్టమైన ప్రకటన రావచ్చని భావించారు. అయితే బుధవారం సాయంత్రానికి టిడిపి నుంచి లోక్‌సభ స్థానాలకు పోటీచేసే అభ్యర్థుల జాబితా విడుదల కానుందని తెలుస్తోంది..

**నవశకం ఆవిర్భావానికి నాంది: వైరల్ అవుతున్న చంద్రబాబు ట్వీట్:** రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి లోక్‌సభ >>2

20-3pg2exHMNWJQE.qxd:20-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1






ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను మంగళవారం గజమాలతో సత్కరిస్తున్న బార్ అసోషియేషన్

# ప్రతికోర్టులో 50% మహిళా లాయర్లుండాలి

>> అనంతరం శ్రీకారం కల్యాణ మండపంలో జిల్లా న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి అరుణా సారిక నేతృత్వంలో బార్ అసోసియేషన్ తోడ్పాటుతో జరిగిన సభలో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ కేసులను కక్షిదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత వేగవంతంగా పరిష్కారమయ్యేందుకు ఒక అవగాహన ఉండాలన్నారు. వాస్తవానికి న్యాయచట్టాల గురించి,వాటి లోతులను గురించి లోతైన అధ్యయనం అవసరమన్నారు.ప్రతి న్యాయస్థానంలో న్యాయవాదులతో పాటు కక్షిదారులకు అన్ని మౌలిక వసతులుండాలన్నారు. కక్షిదారులకు ప్రాథమిక హక్కులు మంచినీటి సదుపాయంతో,ఇతర నిత్యకృత్యాలకు సంబంధించిన వసతులుండాలన్నారు. న్యాయ స్థానాల్లో విమెన్ అడ్వొకేట్స్ సంఖ్య పెరగాలన్నారు.ప్రతి బార్‌లో 50శాతం న్యాయవాదులు మహిళలన్నారు.నందిగామలో అదనపు జిల్లా కోర్టుతో పాటు ఇతర కోర్టులు ఉండటం అభినందనీయమన్నారు.ఇక్కడ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, జూనియర్ డివిజన్ అదనపు సివిల్ జడ్జి న్యాయస్థానాల భవన సముదాయాలను ప్రారంభించడానికి తనను ఆహ్వానించినప్పుడు ఇది చిన్నబార్ కాబట్టి తాను వర్చువల్‌గా ప్రారంభిస్తానని తెలిపానన్నారు. అయితే న్యాయవాదుల పట్టుదలతో వచ్చానన్నారు..తీరా చూస్తే బార్ అసోషియేషన్‌లో చక్కటి సమన్వయం కన్పించిం దన్నారు.

జస్టిస్ ఎవి సాయి మాట్లాడుతూ న్యాయవాదులు వాదనల సందర్భంలో వృత్తి నిపుణతను ప్రదర్శించడం సహజమన్నారు.అయితే వారు సమన్వయంతో ఉండాలన్నారు. బెంచితో న్యాయవాదుల రిలేషన్స్ మంచిగా ఉండాలన్నారు. నందిగామ,జగ్గయ్యపేట విస్తృత న్యాయవాదులున్నారన్నారు.మీరంతా కేసుల తక్షణ పరిష్కారంలో చొరవ చూపించాలన్నారు, న్యాయమూర్తులు జస్టిస్ కిరణ్మయిమండవ ,జస్టిస్ వీఆర్కే కృపాసాగర్,జస్టిస్ వి.శ్రీనివాస్, జస్టిస్ వి.గోపాలకృష్ణారావులు సమావేశంలో క్లుప్త సందేశాలు ఇచ్చారు.

అనంతరం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు నేతృత్వంలో స్థానిక న్యాయవాదుల సంఘం గజమాలతో ఘనంగా సత్కరించింది. ఆయనతో పాటు న్యాయమూర్తి దుర్గాప్రసాదరావును బార్ అసోసియేషన్ సత్కరించింది. ఏపీపీలు ఈశ్వరప్రగడ రంగారావు, శ్రీరామమూర్తి, ఏజీపీ ఉప్పల ప్రసాద్,బార్ అసోసియేషన్ పూర్వాధ్యక్షులు బందారు శుభాకరరావు,బొండలపాటి రామకృష్ణ ,మన్నెం నారాయణ,చిరమామిళ్ల శ్రీనివాస రావు, కెవి సుబ్బారావు,టీవీ ప్రసాదరావు, మార్కొండేశ్వర రావు, దాసరి వెంకట్రావు, ఎక్కిరాల హనుమతురావు, న్యాయవాద సంఘ భాధ్యులు పి, ప్రకాశ్,అద్దంకి మణిబాబు, మహిళా న్యాయవాదులు సుజాత,ప్రవీణ తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'గీత' దాటితే కొరడా

>> కార్యదర్శులను ఆదేశించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో 4,09,37,352 మంది ఓటర్లు ఉన్నారు.వారి పురుషులు 2,00,84,276మంది,2,08,49,730 మంది మహిళలు,థర్డ్ జెండర్ 3,346 మంది ఓటర్లు ఉన్నారు.ఎన్ఆర్ఐ ఓటర్లు 7,763 మంది, సర్వీస్‌ఓటర్లు 67,393 మంది ఉన్నారు. ఓటర్లలో 18 నుండి 19 మధ్య వయస్సు ఓటర్లు 9,01,863 మంది,దివ్యాంగ ఓటర్లు 5,17,1140మంది, 85 ఏళ్ళు దాటిన వారు 2,12,237 మంది ఉన్నారు.మొత్తం పోలింగ్ స్టేషన్లలో పట్టణ ప్రాంతాల్లో 12,045,గ్రామీణ ప్రాంతాల్లో 34,120 ఉన్నాయి.అదనంగా 219 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.పోలింగ్ స్టేషనుకు సగటున 887 మంది ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ బృందాలు పర్యటించి కోడ్ నిబంధనలను పాటించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు.ఎక్కడైనా నిబంధనలను ఉల్లంఘిస్తే వెంటనే తెలియజేసి,తగిన చర్యలు తీసుకోవాలన్నారు, "సీ విజిల్" ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో అంటే 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు.ఉద్యోగులు కోడ్ నిబంధనలను పాటించాలన్నారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో రాజకీయపార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అక్కడి వీఆర్వోను సస్పెండ్ చేసామన్నారు,ఎన్నికల ఫిర్యాదులపై 24గంటల్లో చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర హైకోర్టులో దాఖలైన పలు కేసులపై తీసుకున్న చర్యలను ఆయన సమీక్షిస్తూ ఆయా కేసులకు సంబంధించి వాస్తవ నివేదికలను తనకు అందజేస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల సమయాలలో భిన్నంగా వ్యవహరించే ప్రభుత్వ ఉద్యోగులపై వెంటనే చర్యలు తీసుకుంటా మన్నారు. రాష్ట్ర సచివాలయాల పరిసరాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు ,బహిరంగ స్థలాల్లో దీన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఇద్దరు సభ్యులతో కూడిన స్టీరింగ్ కమిటీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుందన్నారు.

# సంక్షేమం ఆగదు..

>> కల్పించబడుతాయి.అదేవిధంగా రూ.127కోట్లు పెట్టుబడితో 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలను చింతపల్లి, భీమిలి, రాజయ్యపేట,దొండవాక, ఉప్పలంక,రాయదరువులలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అంతర్గత జల రవాణా అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్‌వేస్ అథారిటీని 2023 జూన్‌లో స్థాపించడం జరిగిందన్నారు.మన రాష్ట్రంలో కృష్ణానదిపై ముక్త్యాల-మద్దిపాడు మధ్య తొలి నదీ ప్రవాహ ప్రాజెక్ట్ ఐదునెలల రికార్డు స్థాయిలో రూపొందించబడిందన్నారు.ప్రభుత్వం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు.గన్నవరం,కడప, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు,విశాఖపట్టణం విమానాశ్రయాల అభివృద్ధి పనులను పునరుద్ధరించబడిందన్నారు. ఇప్పటికే కర్నూల్ విమాన సర్వీసులు ప్రారంభించబడ్డాయన్నారు.గత అయిదేళ్లలో రాష్ట్ర రహదారుల అభివృద్ధికి రూ.2,626కోట్లు ప్రధాన జిల్లా రహదారులకు రూ.1,955 కోట్లు. ప్రధాన జిల్లా రహదారులకు రూ.1955 కోట్లు, ఎల్‌డబ్ల్యూఇ ప్రభావిత ప్రాంతాలకు రహదారుల అనుసంధాన పథకం కింద రూ.272 కోట్లు వ్యయం చేసామన్నారు.ఎన్‌డిబి ప్రాజెక్ట్ మొదటి దశ కింద రూ.1,158 కోట్లు వ్యయంతో 98 రాష్ట్ర రహదారుల పనులు,132 ఎండిఆర్‌లు పూర్తయ్యాయన్నారు.ఎపిఆర్‌డిసి ద్వారా రూ.2205 కోట్లు ఖర్చుతో 8,286 కిలో మీటర్ల రహదారులు నాణ్యత మెరుగుపడిందన్నారు.సేతు బంధన్,ఆర్‌ఓబీ పథకం కింద రూ.992కోట్లతో 19ఆర్‌వోబీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.7,182 కోట్లతో సుమారు 350 కి.మీటర్లు జాతీయ రహదారులు రెండు,నాలుగు వరుసల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఎమ్‌ఒఆర్‌టిహెచ్ ద్వారా 872.52కి.మీ పొడవున్న 10 రహదారులను నూతన జాతీయరహదారులుగా ప్రకటించామన్నారు.ప్రతి రంగాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించేందుకే మనం ఈ అయిదేళ్ళు కృషిచేసామన్నారు.మనంచేసిన మంచి పనులన్ని ప్రజలకు తెలియాలన్నారు.

# నేడు టిడిపి లోక్‌సభ జాబితా

>> లో 400కు పైగా స్థానాలు, ఎపిలో 160కి పైగా అసెంబ్లీ స్థానాలు అనే నినాదం రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతోందని చంద్రబాబుపేర్కొన్నారు. ఇదినవశకం ఆవిర్భావానికి నాంది అంటూ చంద్రబాబు మంగళ వారం ట్వీట్‌చేశారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి విజయం సాధించబోతోందని చంద్రబాబ ధీమా వ్యక్తం చేస్తూ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్‌గా మారింది.




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే, రాహుల్, వేణుగోపాల్

# 'మేమంతా సిద్ధం' 27న ఆరంభం

>> సభకు ప్రతి ధ్వనిగా మేమంతా సిద్ధం సందర్భంగా 21 జిల్లాల్లో సభలు జరుగుతాయన్నారు.సిద్ధం సభల్లో లక్షలాది మంది పాల్గొన్నారన్నారు. నాలుగు సిద్ధం సభలతో క్యాడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేసామన్నారు.ఈ ఐదేళ్లలో 20 ఏళ్ళ అభివృద్ధిని చేసి చూపించామన్నారు.సిద్ధం సభలు జాతీయ స్థాయిలో పేరు పొందాయి.దీనికి కొనసాగింపుగా "మేమంతా సిద్ధం" పేరుతో జగన్ బస్సు యాత్ర చేస్తారు.ఇడుపులపాయ నుండి బస్సుయాత్ర మొదలు పెడతారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కలుస్తారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు ఈ బస్సు యాత్ర జరుగుతుందన్నారు.తరువాత మిగిలిన నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ప్రొద్దుటూరులో తొలి మేమంతా సిద్ధం సభ జరుగుతుందన్నారు.సీఎం జగన్ సభకు ఊర్లకు ఊర్లే కదలివస్తాయి.అందరు ఆశ్చర్యపడేలా సభలు ఉంటాయి.ఉదయం అన్ని వర్గాలతో సీఎం జగన్ ఇంటరాక్షన్స్ ఉంటుందన్నారు. వారినుంచి సలహాలు,సూచనలు తీసుకుంటారన్నారు.పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కనీసం రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర ఉండేలా చూస్తున్నామన్నారు.29వ తేదిన నంద్యాల,ఆళ్లగడ్డ,కోడుమూరు నియోజకవర్గాలున్నాయన్నారు.నంద్యాలలో బహిరంగ సభ ఉంటుందన్నారు.ఈ నెల30న ఎమ్మిగనూరులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ విధంగా వచ్చే నెల 18వరకు బస్సుయాత్ర సాగుతుందన్నారు.ఆ తరువాత ఎన్నికల ప్రచార సభలు జరుగుతాయన్నారు.

# సిఎఎపై 'స్టే'కు సుప్రీం నిరాకరణ

>> పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్లన్నిటికోసం ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటుచేసి విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంను నిరాకరించింది. ఈలోపు ఎవరికైనా పౌరసత్వం మంజూరుచేస్తే ఎలాగని కూడా పిటిషన్ల తరఫున న్యాయవాదులు కపిల్‌సిబాల్, ఇందిరాజైసింగ్ వాదించారు. ఇందుకు సంబంధించి సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ తానేమీ వ్యాఖ్యానించబోనని వాస్తవానికి పిటిషన్లపై కేంద్రం స్పందించేందుకు నాలుగు వారాల గడువు అవసరమని చెప్పారు. మొత్తం 237 పిటిషన్లు, 20ఇంటెరిమ్ అప్లికేషన్లపై సుదీర్ఘ పరిశీలన చేసి అఫిడవిట్ దాఖలుచేయాల్సి ఉందని అందుకుసంబంధించి నాలుగు వారాల గడువు అవసరం అవుతుందన్నారు. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించింది. కేరళ కేంద్రంగా ఉన్న రాజకీయ పార్టీ ఇండియన్‌యూనియన్ ముస్లింగ్ లీగ్, ప్రతిపక్షనాయకులు జైరామ్‌రమేష్,తృణముల్ కాంగ్రెస్‌కు చెందిన మహువా మొయిత్రాలు ఈ పిటిషన్లు దాఖలుచేసారు. ఈకేసును వచ్చేనెల తొమ్మిదవ తేదీకి బెంచ్ వాయిదా వేసింది. మరింత గడువు కోరడాన్ని పిటిషనర్లు విభేదించినప్పటికీ అప్పటివరకూ సిఎఎ అమలును నిలిపివేయాలని చేసిన విజ్ఞప్తికి కోర్టు స్పందించలేదు. ఈ చట్టం ముస్లిం జాతికి వ్యతిరేకంగా అమలవుతోందని అన్నారు. అయితే స్టే ఇవ్వడంను మాత్రం సుప్రీం బెంచ్ నిరాకరించింది. 2019లో పార్లమెంటు ఈ బిల్లును క్లియర్‌చేసింది. అప్పటినుంచి లెక్కలేనన్ని పిటిషన్లు సవాల్‌చేస్తూ దాఖలయ్యాయి. నాలుగేళ్ల తర్వాత ఇపుడు హడావిడిగా అమలుకు తెచ్చారని, ఈచట్టం కింద నిబంధనలు ఆరునెలల్లోపు రూపొందించాల్సి ఉందని,అయితే ఎవరైనా పౌరసత్వం పొందినట్లయితే తిరిగి రద్దుచేయడం కష్టం అవుతుందని న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు.2019లో ఈ బిల్లు ఆమోదం పొందేనాటికి ఎలాంటి నిబంధనలను రూపొందించలేదని,అందువల్ల స్టేను ఇవ్వలేదనిఇపుడు కూడా అదేపరిస్థితి ఉన్నందున అమలయి పౌరసత్వం వస్తే తిరిగి రద్దుచేయడమే కష్టమని, అందువల్ల సుప్రీం ఉత్తర్వులు వచ్చేంతవరకూ అమలును వాయిదా వేయాలని కోరారు. 2024సార్వత్రిక ఎన్నికలకోసమే ఈ బిల్లును వాయిదావేస్తూ వచ్చారని, ఇపుడు ఎన్నికల సమయంలో హడావిడిగా అమలుకు తెచ్చారని మహువా మొయిత్రా ఆరోపించారు.

## రాష్ట్రంలో పెరిగిన రాజకీయ హింస

>>డాలు చెలరేగుతున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలోఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 427788
2nd Prize Rs.7000/- 01678
3rd Prize Rs.3500/-
08017 11862 21295 28099 35409
36471 43450 59458 80684 99143
4th Prize Rs.200/-
1077 1084 3349 4429 5479 6404 6722
8128 8376 8600
5th Prize Rs.100/-
1151 3153 3854 4214 4267 5476 7710
8015 8900 9413
6th Prize Rs.50/-
0027 1103 2405 3901 4829 6880 8933
0252 1219 2464 3924 4837 6899 9089
0309 1244 2540 4122 4909 7011 9131
0346 1322 2541 4136 5089 7078 9231
0423 1379 2577 4181 5123 7145 9498
0538 1381 2613 4238 5291 7166 9509
0588 1627 2629 4240 5525 7505 9526
0680 1669 2713 4247 5548 7699 9833
0691 1697 2948 4387 5819 7836 9951
0750 1825 3083 4417 5963 8083 9997
0786 1977 3194 4443 6007 8086
0789 2021 3400 4702 6208 8218
0796 2169 3613 4704 6560 8272
0855 2207 3768 4747 6595 8338
0945 2388 3791 4775 6622 8629

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 129365
2nd Prize Rs.7000/- 99218
3rd Prize Rs.3500/-
02317 17059 20914 51692 53097
54805 64020 66840 72528 85670
4th Prize Rs.200/-
0168 0447 3876 5265 5304 7273 8227
9349 9657 9982
5th Prize Rs.100/-
3120 4978 6181 6629 7328 7498 8168
8753 8860 9395
6th Prize Rs.50/-
0100 1577 3632 4796 6199 7399 9324
0322 1591 3652 5124 6249 7415 9326
0535 1620 3698 5145 6325 7447 9342
0690 1749 3716 5170 6465 7511 9514
0746 1786 3764 5190 6498 7564 9537
0769 2144 3791 5231 6529 7673 9552
0788 2347 3926 5232 6758 7696 9701
0815 2354 4054 5249 6946 7833 9772
1075 2484 4120 5290 6954 7838 9878
1102 2662 4186 5467 7017 8099 9909
1167 2747 4371 5503 7221 8345
1226 3309 4452 5661 7247 8590
1357 3384 4466 5699 7250 8839
1395 3480 4495 5838 7288 8840
1471 3593 4502 5954 7290 9244

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 668523
2nd Prize Rs.7000/- 06442
3rd Prize Rs.3500/-
04955 19134 20821 33806 48416
56488 58732 70091 75807 89309
4th Prize Rs.200/-
0187 1807 2102 4453 4548 4800 7224
8332 8444 9316
5th Prize Rs.100/-
0973 2411 3348 4436 4508 5015 6891
8835 8929 9983
6th Prize Rs.50/-
0332 1536 2591 3697 5591 7417 8666
0342 1576 2679 4011 6063 7425 8954
0367 1585 2767 4079 6240 7546 9034
0378 1662 2773 4287 6372 7791 9227
0464 1689 2811 4359 6530 7801 9442
0597 1693 2817 4430 6694 8078 9493
0615 1772 2954 4469 6723 8083 9609
0643 1795 3022 4750 6799 8132 9775
0759 1926 3050 4788 6816 8259 9794
0766 2055 3102 4965 6887 8281 9907
0870 2360 3177 4982 6900 8295
1139 2378 3179 5180 7069 8325
1303 2403 3211 5189 7186 8432
1308 2503 3275 5519 7261 8469
1321 2532 3319 5569 7311 8520

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 334485
2nd Prize Rs.7000/- 97629
3rd Prize Rs.3500/-
02672 08183 20010 26909 40395
51176 56473 59973 69693 86795
4th Prize Rs.200/-
0478 1601 2259 4151 5016 5079 5555
5956 7759 8818
5th Prize Rs.100/-
1033 2611 3269 3366 4091 4737 5074
6738 8897 8916
6th Prize Rs.50/-
0022 1618 3468 4767 6088 7255 8816
0061 1709 3528 4779 6140 7270 8895
0193 1798 3698 4797 6141 7331 9078
0238 1838 3743 4981 6194 7386 9187
0267 2199 3835 5051 6374 7508 9400
0335 2202 3848 5175 6382 7749 9605
0374 2382 3892 5268 6450 7841 9651
0523 2499 3916 5417 6522 7960 9847
0599 2513 4163 5432 6560 7984 9868
0750 2641 4199 5456 6740 8149 9971
1051 2795 4440 5472 6769 8320
1117 2953 4455 5570 6906 8347
1321 2986 4465 5633 7068 8350
1508 3327 4495 5769 7093 8628
1532 3408 4748 5951 7115 8722

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 284439
2nd Prize Rs.7000/- 23857
3rd Prize Rs.3500/-
02799 14147 15187 34702 50163
55802 61978 65586 79883 97264
4th Prize Rs.200/-
0204 2359 2414 2484 3485 6192 6377
6854 7730 8258
5th Prize Rs.100/-
1471 3119 3387 3673 5356 6149 6512
7525 7644 9410
6th Prize Rs.50/-
0132 1548 3276 4501 5450 7375 8903
0200 1798 3511 4556 5540 7398 8938
0203 1869 3722 4652 5745 7464 9018
0305 1991 3802 4685 5747 7828 9047
0356 2206 3959 4716 6183 7911 9081
0412 2214 3996 4753 6350 7939 9091
0465 2338 4025 4864 6452 7954 9144
0555 2402 4050 4908 6491 8012 9671
1028 2500 4137 4954 6535 8039 9725
1066 2563 4197 5123 6549 8255 9968
1136 2765 4255 5147 6946 8438
1201 2857 4298 5169 7041 8599
1317 2893 4325 5258 7095 8628
1325 2899 4374 5263 7283 8677
1456 2946 4477 5288 7354 8707

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 173272
2nd Prize Rs.7000/- 93953
3rd Prize Rs.3500/-
04992 09849 23457 43367 45660
77263 83808 91778 91909 92081
4th Prize Rs.200/-
0243 1352 4152 4526 4535 5718 8716
8769 8797 9640
5th Prize Rs.100/-
0151 3189 3331 3393 5360 7168 7834
8287 8445 8952
6th Prize Rs.50/-
0112 1486 3251 4154 5444 7214 8555
0128 1525 3316 4301 5650 7239 8677
0191 1697 3371 4325 5670 7375 8725
0199 1725 3390 4410 5734 7452 9043
0233 1831 3498 4529 5843 7462 9281
0257 1948 3499 4696 5923 7643 9315
0571 2105 3522 4895 5984 7705 9331
0588 2168 3614 4987 6039 7754 9349
0626 2308 3673 5009 6275 7820 9473
0690 2433 3782 5051 6389 7959 9562
0783 2628 3806 5096 6399 8053
0932 2633 3831 5165 6732 8074
0983 2930 3848 5166 6820 8407
1116 2943 3905 5246 7042 8457
1342 3024 4018 5350 7075 8504

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 552139
2nd Prize Rs.7000/- 27819
3rd Prize Rs.3500/-
07047 10929 19047 39527 42179
46651 69122 76598 95448 96923
4th Prize Rs.200/-
1208 1708 2873 3331 5606 6789 8417
8904 9150 9862
5th Prize Rs.100/-
0355 0772 1375 2775 3150 5546 5562
5609 6345 9238
6th Prize Rs.50/-
0003 1414 2485 4692 6016 7008 8562
0049 1598 2527 4764 6061 7147 8603
0240 1621 2616 5017 6103 7240 8686
0258 1623 2696 5079 6163 7290 8724
0445 1722 2734 5089 6169 7526 9162
0607 1834 2850 5173 6177 7527 9323
0678 1963 2853 5240 6193 7577 9531
0708 2009 2984 5375 6260 7658 9543
0762 2078 3865 5432 6354 7842 9919
0999 2100 3885 5499 6513 7880 9982
1110 2187 3910 5556 6549 7907
1124 2305 3967 5661 6552 8016
1342 2323 4512 5709 6679 8221
1361 2418 4526 5895 6820 8266
1403 2425 4690 5955 6829 8491

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 795597
2nd Prize Rs.7000/- 93666
3rd Prize Rs.3500/-
00337 22797 30415 31350 39120
54645 70318 76623 87951 89023
4th Prize Rs.200/-
0734 2450 2509 3627 3881 4464 6030
6479 8694 9154
5th Prize Rs.100/-
0227 0696 1205 1439 4199 5137 6343
7715 7947 9428
6th Prize Rs.50/-
0045 1754 3010 5123 6075 8071 9341
0199 1781 3032 5259 6084 8108 9415
0209 1799 3339 5277 6240 8186 9552
0225 1970 3384 5283 6363 8559 9629
0363 1973 3739 5304 6472 8626 9637
0675 1980 3751 5322 6610 8813 9703
0769 2014 3845 5400 6753 8862 9747
0780 2106 4154 5438 6803 8890 9772
0908 2169 4372 5463 6819 8972 9805
1019 2395 4487 5576 7340 8987 9842
1102 2443 4611 5649 7353 9082
1113 2747 4668 5676 7648 9106
1286 2762 4711 5752 7669 9126
1338 2791 4854 5999 7944 9205
1448 3007 5004 6050 8013 9242

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 882300
2nd Prize Rs.7000/- 64435
3rd Prize Rs.3500/-
12852 24472 43708 44709 52869
62975 75796 80434 86390 89376
4th Prize Rs.200/-
1414 2340 2987 4381 5088 6250 6870
7012 8555 8582
5th Prize Rs.100/-
0392 0409 0635 2080 2097 2817 2884
6385 6456 9306
6th Prize Rs.50/-
0004 1996 3322 4781 6411 7575 8617
0127 2069 3387 4823 6455 7645 8632
0228 2224 3395 4856 6647 7699 8846
0274 2274 3606 4958 6675 7744 8858
0622 2275 3689 5049 6789 7790 8915
0643 2289 3823 5171 6822 7805 9158
0768 2391 3868 5312 6839 7807 9269
0927 2453 4010 5355 6940 7879 9393
0954 2501 4229 5367 7016 8078 9579
0966 2534 4420 5551 7173 8087 9858
1010 2552 4464 5582 7201 8173
1043 2636 4552 5587 7317 8184
1599 2972 4673 6075 7335 8205
1707 3158 4719 6147 7464 8296
1801 3248 4767 6402 7481 8444

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 558921
2nd Prize Rs.7000/- 36133
3rd Prize Rs.3500/-
35615 53844 55654 64455 71885
73150 76219 76337 79783 80969
4th Prize Rs.200/-
0305 2579 2906 3017 3054 3155 6576
7267 7512 7732
5th Prize Rs.100/-
0224 3704 4840 4983 7750 8411 8760
9251 9282 9602
6th Prize Rs.50/-
0033 1129 2720 4451 6561 8268 9506
0075 1150 2743 4482 6610 8416 9595
0149 1194 2831 4544 6624 8462 9670
0154 1323 3183 4918 6973 8500 9834
0324 1389 3392 4974 7055 8574 9844
0605 1472 3460 5024 7136 8736 9870
0620 1718 3557 5111 7481 8782 9898
0832 1873 3569 5159 7628 8814 9903
0861 1882 3790 5381 7802 8841 9947
0884 1915 3796 5423 7919 8866 9982
0910 2077 3883 5439 7948 8903
0948 2098 3902 5696 8047 9304
0999 2182 4016 5761 8133 9309
1010 2273 4256 6242 8207 9319
1030 2557 4372 6342 8224 9332

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 728518
2nd Prize Rs.7000/- 39699
3rd Prize Rs.3500/-
17409 28339 39168 41603 52754
63848 74161 85547 96399 96639
4th Prize Rs.200/-
1506 2746 3018 4899 5269 5581 6074
8259 9433 9616
5th Prize Rs.100/-
1114 1344 3932 4378 4690 6624 6720
6974 7025 8273
6th Prize Rs.50/-
0045 1526 3780 5124 6781 7887 8974
0228 1581 3863 5142 6788 7903 9010
0265 1585 4034 5316 6815 8005 9073
0273 2043 4103 5599 6884 8119 9099
0361 2095 4130 5693 7027 8124 9327
0438 2169 4135 6081 7032 8128 9528
0583 2244 4162 6225 7127 8153 9604
0609 2480 4287 6284 7128 8267 9661
0686 2600 4302 6312 7167 8450 9912
0806 2612 4304 6556 7241 8511 9923
0974 2703 4558 6586 7347 8688
1190 3040 4634 6591 7578 8723
1194 3222 4640 6612 7674 8798
1386 3347 4706 6693 7678 8857
1445 3617 4984 6774 7716 8869

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 638977
2nd Prize Rs.7000/- 84548
3rd Prize Rs.3500/-
16139 27650 38249 49840 51981
62438 73505 84171 95220 95840
4th Prize Rs.200/-
0702 0874 1859 2982 3181 3466 4945
5062 6115 9629
5th Prize Rs.100/-
0095 1000 2441 3137 5195 6604 7842
8261 9036 9410
6th Prize Rs.50/-
0021 1181 3480 4980 6685 7467 8888
0097 1769 3522 5109 6772 7623 9010
0152 1833 3523 5442 6871 7636 9052
0201 2126 3586 5855 6971 7664 9191
0278 2477 3597 5937 7009 7763 9429
0385 2593 3666 5956 7108 8291 9614
0402 2693 3715 6088 7234 8355 9825
0410 2807 3992 6130 7252 8381 9849
0439 2969 4093 6180 7294 8407 9893
0472 3090 4233 6263 7329 8445 9946
0651 3238 4393 6324 7330 8569
1033 3281 4525 6490 7366 8587
1049 3367 4883 6520 7398 8702
1154 3438 4896 6566 7409 8734
1174 3479 4952 6678 7453 8864

# బాణాసంచా గోడౌన్‌లో అగ్నిప్రమాదం

## ఆరుగురికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

**సూళ్లూరుపేట, మార్చి 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి సమీపంలోని జాతీయరహదారిపై గల హోలీక్రాస్ సర్కిల్ వద్ద ఉన్న మదీనా బాణాసంచా గోడౌన్‌లో బాణాసంచా తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. మంగళవారం బాణాసంచా తయారు చేసే కార్మికులు యధావిధిగా బాణాసంచా తయారు చేసేందుకు ఉపక్రమించగా ఉదయం 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు బాణాసంచా గోడౌన్‌లో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడుతో మంటలు పెద్దఎత్తున వ్యాపించడంతో పనిచేస్తున్న కార్మికులు కాలిన గాయాలతో బయటకు పరుగులు తీశారు. బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన శంకర్‌చౌదరి, పింకేష్ జాదవ్, కందుకూరి శివకుమార్, రవికుమార్, రాజ్‌కుమార్, గుండుమండల్ అనే ఆరుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వీరిలో శంకర్‌చౌదరి, పింకేష్ జాదవ్, రవికుమార్‌లు పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం చెన్నై కెఎంసి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆర్డీఓ చంద్రముని, తహాశీల్దార్ గోపాలకృష్ణ, సిఐ మధుబాబు, ఎస్ఐ రహీమ్‌రెడ్డి తదితర అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపకదళ సిబ్బంది యుద్ధప్రాతిపదికన ప్రమాదం జరిగిన ప్రాంతానికి వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బాణాసంచా తయారీ గోడౌన్‌లో ప్రమాదం జరిగిన సంగతి తెలియడంతో పట్టణ ప్రజలు కొంత భయాందోళనకు గురయ్యారు. మొత్తంమీద బాణాసంచా పేలుడు గతంలో జరిగిన ఘటనను గుర్తుకు తీసుకొచ్చింది.

# ఓటుకు లక్ష పంచినా పిఠాపురం 'జనసేన'దే

>> వ్యక్తిని అని స్పష్టంచేశారు. ఒక్కసారి నేను పనిచేయటం చూస్తే నన్ను ఎప్పటికీ వదులుకోరు అని, మీ అందరి సహకారం, దీవెలనలతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో బలమైన విజయాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నానని పవన్ పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మధ్యతరగతి ప్రజలుఎక్కువగా ఉన్నారని, వారికి చేయూతనిచ్చేపథకాలు లేవని తెలిపారు. కడుపు కాలిన మత్స్యకారుల బాధను అర్థం చేసుకోగలను అనిపవన్ పేర్కొన్నారు.. ఉప్పాడ గ్రామం నిత్యం కోతకు గురవుతోందని, ఇప్పటికే పాత ఉప్పాడ గ్రామం మూడొంతులు కోతకు గురైందని తెలిపారు. గుడి, బడి, రోడ్డు, ఇళ్లు అనే తేడా లేదని, సర్వం కడలి గర్భంలో కలిసిపోతోందని తెలిపారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. నియోజకవర్గంలో మట్టి, ఇసుక అక్రమరవాణా పెద్దఎత్తున జరుగుతోందన్ని, దాన్ని నిలువరించలేక పోతున్నామని చాలా మంది పెద్దలు నిస్సహాయతను వ్యక్తం చేశారని పవన్ తెలిపారు.. మన ప్రభుత్వంలోసహజ వనరులు దోపిడీకి గురికాకుండా చూసుకుంటామని చెప్పారు.

**వైసిపి వాళ్లా.. బిసిలకు అండగా ఉండేది?:** పిఠాపురంలో తనను నిలువరించే బాధ్యత పెద్దిరెడ్డి అబ్బాయి మిధున్‌రెడినడ తీసుకున్నారంట.. ఢిల్లీలో ఆయన్ని ఒక సందర్భంలో కలిసినపుడు చిత్తూరు జిల్లాలోని తమ నియోజకవర్గంలో తమకు పోటీగా బయటవారిని రానీయ్యం.. అని చెప్పారని అన్నారు. వాళ్ల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో జనసేన నుంచి యాదవ సమూహానికి చెందిన యువకుడు పోటీ చేసి ఓటమి పాలయ్యారని అన్నారు. ఆ వ్యక్తి బయటకు వెళ్లి పార్టీ పెడితే.. అతనిపై దాడిచేశారన్నారు.. ఇలాంటి వాళ్లు బిసిలకు అండగా ఉన్నామని చెబతారని, ఇలాంటి వాళ్లా.. బిసిలకు అండగా ఉండేది? అని ప్రశ్నించారు.. మళ్లీ క్రాస్ ఓటింగ్ వార్ అని మాట్లాడుతారని, వారి ఉద్దేశ్యం తాము తప్ప ఎవరూ రాజకీయాల్లోకి రాకూడదని, అది సరికాదని అంటున్నానని తెలిపారు.

**ఓటుకు లక్ష ఇచ్చేంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో?:** నేను రాజకీయాల్లో దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్నానని, ప్రజాస్వామ్యంలో నేను ఎమ్మెల్యే అయితే రాష్ట్రానికి మేలు తప్ప ఎవరికీ హాని కాదని తెలిపారు. రాష్ట్రంలో నాలాంటి గొంతుకలు ఉండకూడదని, రూ.100 కోట్లు, 150కోట్లు ఖర్చుపెడతామని అంటున్నా, అవసరం అయితే కుటుబానికి రూ.లక్ష ఇచ్చి ఓట్లు కొనేయమని చెబుతున్నారని అన్నారు. అంతడబ్బు వారికి ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలే ఆలోచించాలని అన్నారు. మద్యపాన నిషేధం అన్న సిఎం సారా వ్యాపారిగా మారిపోయారని అన్నారు. వారి డబ్బుతాలూకూ శక్తి నాకు తెలుసు అని అన్నారు. కానీ పిఠాపురంలోని శక్తి పీఠం అమ్మవారి ఆశీస్సులు , ప్రజల దీవెనలు ఉంటే మనిషికి లక్ష పంచినా జనసేనే గెలుస్తుందని, పవన్ కల్యాణ్ గెలుస్తాడు..అని వ్యాఖ్యానించారు.

**వంగా గీత 'జనసేన'లోకి రావాలని కోరుకుంటున్నా:** వంగా గీత జనసేన పార్టీలోకి రావాలని కోరుకుంటున్నానని పవన్ తెలిపారు. 2009లో పిఆర్‌పి ద్వారా ఎమ్మెల్యేగా శాసన సభకు వెళ్లారని, ప్రస్తుతం దురదృష్టవశాత్తూ నాకు ప్రత్యర్థిగా ఉన్నారన్నారు. భవిష్యతలో వారు వైసిపి వీడి జనసేంలోకి రావాలని కోరుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు. చలమలశెట్టి సునీల్ బాగా పరిచయం ఉన్నా వారేనని, 2009లో పిఆర్‌పి ద్వారా రాజకీయల్లోకి వచ్చారని అన్నారు. సునీల్ ఇటీవల ఒక పెళ్లిలో కూడ కలిశారని అన్నారు. ఆయన మంచి వ్యక్తే అని, అయితే తప్పు పార్టీని ఎంచుకున్నారని అన్నారు. కాకినాడ పార్లమెంట్ స్థానంలో జనసేన భారీ మెజార్టీతో గెలుస్తామని పవన్ ధీమా వ్యక్తం చేశారు. నేడు పార్టీలో చేరేందుకు అన్ని కులాల నుంచి వచ్చారని, నా కులాన్ని నేను అభిమానిస్తా.. మిగతా కులాలను గౌరవిస్తానని పవన్ తెలిపారు. టిటిడి ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు పింక్ డైమండ్ అదృశ్యమైందని నాకుస్వయంగా సందేశం పంపారని, నన్ను మాట్లాడమని అడిగారని తెలిపారు. ఆసమయంలో ఆయన టిడిపిని తిట్టిపోశారన్నారు. అదే గొంతుక వైసిపి రాగానే అడగటం మానేసిందని అన్నారు. టిడిపి ఉన్నపుడు ఒకలా..వైసిసి వస్తే మరోలా మాట్లాడకూడదన్నారు. ప్రతి పాలసీపై అవగాహనతో మాట్లాడాలని పవన్ పేర్కొన్నారు. పిఠాపురంను దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, భారత దేశంలో ఒక అద్భుతమైన నియోజకవర్గం ఉంది అనే స్థాయికి తీసుకొస్తానని పవన్ తెలిపారు.

తేది: 20-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
ఏకాదశి రా 2:24 , పుష్యమి రా 10:37
వ,రా 12:55 -2:42,
దు:ఉ 11:59 - 12:47,
శుభ సమయం ఉ.9:10-9:40,
రాహుకాలం - మ. 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. పనులు నిదానం పూర్తి చేస్తారు.

**వృషభ:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** దూరపు ప్రాంతపు బంధువుల నుండి శుభవార్త వింటారు.కార్య జయం కలుగును.

**కర్కాటకం:** అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. సోదరులతో కలహాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు స్వల్పమే. రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**కన్య:** ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. పనులలో విజయం సాధిస్తారు.

**తుల :** కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించండి.

**వృశ్చికం:**ఆస్తి వివాదాలు మళ్లీ మరుగున పడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**ధనుస్సు:** పుకార్లకి బానిస అవుతారు.రాజకీయ పైరవీలు లభిస్తాయి.

**మకరం** :ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:**పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మీనం:** సంతానానికి నూతన విద్యావకాశాలు కలిసి వస్తాయి. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-3Pg3exHMNWJQE.qxd:20-3Pg3exHMNWJQE.qxd 1/1/02 5:53 AM Page 1



# కదిలే రైళ్లను ఎక్కడం చట్ట రీత్యా నేరం

**- ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి**

**గుంతకల్లు రైల్వే, మార్చి 19 ప్రభాతవార్త** కదులుతున్న రైళ్లను ఎక్కటం/దిగటం లేదా రైల్వే ట్రాక్‌లను దాటటం రైల్వే చట్టరీత్యా నేరమని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. రైల్వే శాఖ ప్రజల, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ప్రజలు రైల్వే ట్రాక్‌లను దాటి సమయంలో, రైళ్లు కదిలే సమయంలో రైళ్లను ఎక్కేందుకు, దిగేందుకు ప్రయత్నించడం వంటి అసురక్షిత పద్ధతులను పాటించడం వలన ప్రాణహాని కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇలాంటి చర్యల వలన ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లడమే కాకుండా,రైలు సేవలు సజావుగా నిర్వహించేందుకు కూడా అంతరాయం ఏర్పడుతుందని పేర్కొంది. దక్షిణ మధ్య రైల్వే అసురక్షిత పద్ధతుల విషయంలో, రైలు ప్రయాణికులతో సహా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని తద్వారా భద్రతను నిర్ధారించడంలో, ప్రజల ప్రాణాలను రక్షించ డములో రైల్వేలతో సహకరించాలని రైల్వే వర్గాలు విజ్ఞప్తి చేశాయి. దక్షిణ మధ్య రైల్వే రైలు వినియోగదారులు, సాధ్యారణ ప్రజలు రైల్వేల సేవలను వినియోగించుకున్నప్పుడు, ట్రాక్‌లను ఒకవైపు నుండి మరొక వైపుకు దాటే సమయంలో తదిగువన పేర్కొన్న జాగ్రత్తలను ఎల్లప్పుడూ పాటించవలసిందిగా కోరడమైంది. రైలు ప్లాట్ ఫారమ్ నుంచి బయల్దేరే సమయంలో లేదా చేరుకునే సమయంలో రైళ్ల ఎక్కే దిగే ప్రయత్నం చేయరాదని, రైళ్లు ఎక్కే సమయంలో ప్లాట్ ఫారమ్ ఉపయోగించాలని, నిషేదిత ప్రాంతం నుంచి రైలులోనికి ప్రవేశించరాదని, రైల్వే స్టేషన్‌లలో, మార్గం మధ్యలో రైల్వే ట్రాక్‌లను దాటడానికి ప్రయత్నించరాదని, ఇందుకు బదులుగా రైల్వే ట్రాక్‌ల మీదుగా వెళ్లడానికి ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సబ్‌వేలు, రోడ్ ఓవర్/అండర్ బ్రిడ్జిలు, రైల్వే క్రాసింగ్‌లు మొదలైన వాటిని ఉపయోగించాలని, రైల్వే ట్రాక్‌ల దగ్గర నడుస్తున్నప్పుడు లేదా రైళ్లు ఎక్కేటప్పుడు /దిగుతున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను ఉపయోగించరాదని, రైల్వే రటాక్‌ల పరిసరాల్లో గుమ్మి కూడడం లేదా ట్రాక్ దగ్గర ఎలాంటి కార్య కలాపాలలో పాల్గొనకూడదని, రైల్వే ట్రాక్‌ల పరిసరప్రాంతాలలో సెల్ఫీ, ఫోటో గ్రఫీ తీసుకోవడం వంటి చర్యలు నిషేదమని స్పష్టం చేసింది. 1989 భారతీయ రైల్వే చట్టంలోని సెక్షన్ 147 ప్రకారం రైల్వే ట్రాక్‌ను దాటుట చట్టరీత్యా విరుద్ధమని గమనించ వలసిందిగా కోరడమైంది. దీనిని ఉల్లంఘించిన పక్షంలో ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా వెయ్యి రూపాయల వరకు జరిమానా లేదా రెండింటిని విధజంచడం జరుగుతుందని ఈ సందర్భంగా రైల్వే వర్గాలు హెచ్చరించారు.



# ఇష్టానుసారంగా అప్పులు చేస్తూ రెవెన్యూ వ్యయం పేరుతో వేల కోట్లు దుబారా

**- ఒక్క జనవరిలోనే రూ.10వేల కోట్ల రెవెన్యూ ఖర్చు**
**- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టాలి**
**- ప్రభుత్వ ఖర్చులపై ఇసి నియంత్రణ చేపట్టాలి :**
**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం**

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలన చివరి దశకు చేరుకుంటున్నా.. వివిధ మార్గాల్లో విచ్చలవిడి అప్పులు చేస్తూ, రెవెన్యూవ్యయం పేరుతో వేలకు వేల కోట్లు ఇష్టానుసారం ఖర్చుచేస్తున్నారని, నెలకు రూ.5వేల కోట్లు ఉండే ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు జనవరి నెలలో రూ.10వేల కోట్లు ఎందుకు దాటిపోయిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ దుయ్యబట్టారు.. ఇతర ఖర్చులు అంటే వడ్డీలు, సబ్సిడీలు, పెన్షన్లు, జీతాలు తదితరాలతో మార్పు లేక పోయినా ఖర్చు ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. ప్రతినెలా చేసే అప్పులకంటే అదనంగా రూ.4వేల కోట్లు అప్పులు చేసి నాలుగున్నర వేల కోట్లు అదనంగా ఖర్చు ఎందుకు చేశారని నిలదీశారు. రెవెన్యూ ఖర్చు అని చూపెడుతున్న ఖర్చులో పెట్టిన అసలు ఖర్చు ఏంటి? ఏ కాంట్రాక్టర్ల కోసం ఏ అస్మదీయులకు కోసం పేమెంట్లు చేశారని ప్రశ్నించారు.. ప్రభుత్వ ఖర్చు పెరిగిందంటే.. ఏదేని ప్రాజెక్టుకో, పెద్ద పథకం నూతనంగా ప్రారంభించి ఉండాలని అని, కానీ ఇవేమీ లేకపోయినా,, జనవరి మాసంలో ప్రభుత్వం రెవెన్యూ ఖర్చు ఒక్కసారిగా రెండింతలుగా పెరిగిపోయిందని అన్నారు. సాధారణంగా నెలకు రూ.5వేల కోట్లు ఉండే ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు ఒక్కసారిగా రూ.10వేల కోట్లు దాటిపోయిందని అన్నారు. ప్రభుత్వ రోజువారి ఖర్చుని రెవెన్యూ ఖర్చు అంటారని, కాఫీ, టీ,పెట్రోల్, డీజిల్ ఖర్చుల నుంచి కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల వరకు అన్నీ రెవెన్యూ ఖర్చు కిందే చూపిస్తారని తెలిపారు. కాగ్‌కు నెలవారీ ఖర్చుల జాబితా ఇచ్చేటపుడు సరిగ్గా ఆ వెసులుబాటే ఇపుడు వైసిపి ప్రభుత్వానికి అక్కరకొచ్చిందన్నారు. కాగ్ జనవరి మాసానికి ఇచ్చిన ఎపి ఖర్చుల ప్రకారం తీసుకున్న అప్పులు రూ.8,484,84 కోట్లు అని తెలిపారు. చేసిన రెవెన్యూఖర్చు రూ.10,368 కోట్లు అన్నారు. ఇది సాధారణం కంటే దాదాపు నాలుగున్నర వేల కోట్లు రూపాయలు అదనం అని తెలిపారు.. రెవెన్యూ ఖర్చు పేరుతో ఈ పద్దు కింద తోసేసి చేతులు దులుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల నెలవారి రెవెన్యూ ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయని తెలిపారు. 2023-24 2022-23 అక్టోబర్ 5662 5468 నవంబర్ 5335 5092 డిసెంబర్ 6619 5171 జనవరి 10, 3687583 పట్టికను పరిశీలిస్తే అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో రూ.5వేల కోట్లుగా ఉన్న నెలవారీ రెవెన్యూ ఖర్చులు ఈ ఏడాదిజనవరి మాసంలోమాత్రం అమాంతంగా రెండింతలు ఎందుకు పెరిగిందో ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు.

## సిఎం జగన్‌పై ఎక్స్‌లో పెట్టిన అభ్యంతరకర పోస్టు తొలగించాలి
# అచ్చెన్నాయుడుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశం

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్త:** ఎక్స్(ట్వీటరు)వేదికగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడి సీఎం జగన్‌పై ఉంచిన పోస్టులో అభ్యంతరకరమైన భాగాన్ని తొలిగించాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు.ఇది ఎన్నికలకోడ్ ,సంబంధిత విధి విధానాలను ఉల్లంఘించే దిశలో ఉందని స్పష్టం చేసింది. ఎక్స్(ట్వీటరు) వేదిక అచ్చెన్ననాయుడు అభ్యంతరకమైన వ్యాఖ్యానంతో ఒక పోస్టు పెట్టారు. దీనిపై నెటిజన్లు నుంచి అభ్యంతరాలు వెలువడ్డాయి. ముఖ్యంగా వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ పోస్టింగ్‌పై పలు విమర్శలు చేసారు.ఈ క్రమంలో అధికార పారీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు లేళ్ళ అప్పిరెడ్డి రాష్ట్ర ఎన్నికల కమీషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసారు.దీనిపై విచారించిన సీఈవో ఇందులో కొంత భాగం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉందని అభిప్రాయపడ్డారు.ఆ భాగాన్ని 24గంటల లోపు తొలిగించాలని ఆదేశించారు. ఆ దిశలో అచ్చెన్ననాయుడు తక్షణం స్పందించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో అటు వైకాంగ్రెస్‌పార్టీ,ఇటు తెలుగుదేశం పార్టీ, ఇతర రాజకీయపక్షాలు పెడుతున్న పోస్టులపై పలు అభ్యంతరాలు, ఫిర్యాదులు వస్తు న్నాయని ఎన్నికల అధికారులు వెల్లడించారు. వీటిని పరిశీలించి,అభ్యంతర కరమైన వాటిని తొలిగిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే బెలగావి ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 19 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా బెలగావి-భద్రాచలం బెలగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఏప్రిల్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెలగావి నుంచి భద్రాచలం వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఏప్రిల్ 30 వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో భద్రాచలం నుంచి బెలగావి వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 01 వరకు పొడిగించారు.

# క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవటం బాధాకరం

**-'గుంటుపల్లి' మృతికి కొల్లు రవీంద్ర సంతాపం**

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, జాతీయ క్రమశిక్షణా సంఘం ఉపాధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, బిసి సాధికార సమితి అధ్యక్షుడు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఎపుడూ ఆత్మీయంగా పలకరించే వ్యకినత ఇక లేరు అనే విషయం ఆందోళనకు గురిచేసిందని అన్నారు.. టిడిపి బలోపేతానికి, సామాజికవర్గాన్ని పార్టీకి చేరువచేయటానికి చేసిన కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకోసం పనిచేస్తూ,, చివరి క్షణం వరకు కూడాపార్టీ కోసమే ఆలోచించే అరుదైన నాయకుడు గుంటుపల్లి అని నివాళు లర్పించారు.. సామాజికంగా తమ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూనే, వారి అభ్యున్నతి కోసం చేసినసేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# టిడిపి నేత 'గుంటుపల్లి' మృతికి చంద్రబాబు సంతాపం

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత గుంటుపల్లి నాగేశ్వరరావు మృతిపట్ల పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గానికి చెందిన నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం మృతిచెందారు.. ఆయన కుటుంబసభ్యులను చంద్రబాబు ఫోన్‌ద్వారా పరామర్శించారు.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పదవులతో పాటు, రాష్ట్రస్థాయిలో నాగేశ్వరరావునాయకత్వం వహించారని చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణా సంఘం జాతీయ సభ్యునిగా నాగేశ్వరరావు ఎనలేని సేవలందించారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## 'గుంటుపల్లి' సేవలు ఎనలేవిని: నారాలోకేష్

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం తెలిపారు.. బిసి నేతగా, జాతీయ టిడిపి క్రమశిక్షణా సంఘం సభ్యులుగా గుంటుపల్లి ఎనలేనిసేవలు అందించారని నివాళులర్పించారు.

గుంటుపల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మళ్లీ పాతతరం రాజకీయాలు రావాలి

**- ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే దృష్టి, - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ - చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం: డాక్టర్ 'పెమ్మసాని'**



మంగళవారం సభలోప్రసంగిస్తున్న లోకేష్

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోమళ్లీ పాతతరం రాజకీయాలు రావాలని తాను కోరుకుంటున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం తాడేపల్లిలోని అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్ వాసులను ఆయన కలుసుకున్నారు.. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడారు.. గతంలో చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య లాంటివారు ముఖ్యమంత్రులుగా వ్యవహరిం చినపుడు విమర్శలు కేవలం విధానపరగా మాత్రమే ఉండేవని, వారు హుందాగా రాజకీయాలు చేశారని అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యక్తిగత, విద్వేషపూరిత వ్యాఖ్యలతో ముఖాముఖాలు చూసుకోలేని పరిస్థితులు కల్పించారన్నారు. ఇది రాజకీయాల్లో వాంఛనీయం కాదన్నారు. విధ్వసం, కక్షసాధింపు, డబ్బుతోనే రాజకీయాలు సాధ్యంకాదన్న విషయాన్ని జగన్ గమనించాలని అన్నారు.. ఇతర రాష్ట్రాల్లో ధనిక పార్టీలు ఓడిపోయిన విషయం గుర్తించాలనాననరు. రాష్ట్రలో పరిశ్రమలు రావాలంటే అందుకు తగ్గ ఎకోసిస్టమ్ అవసరం అని అన్నారు హైదరాబాద్ ఐటి హబ్‌గా చూడటానికి చంద్రబాబు విజన్‌తో కల్పించిన వాతావరణమే కారణం అని అన్నారు.. అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు వల్ల అక్కడ ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని లోకేష్ చెప్పారు. అలాగే చిత్తూరు జిల్లాలో సెల్‌ఫోన్ తయారీ పరిశ్రమను అభివృద్ధిచేశారని అన్నారు. అభివృద్ధిలో అగ్రగామిగా ఉన్న సింగపూర్, అమెరికా, చైనా యూరప్ దేశాలు కూడా అప్పులు చేస్తాయని, అలా తెచ్చిన డబ్బును వారు మౌలిక సదు పాయాలు, అభివృద్ధికార్యక్రమాలపై వెచ్చించటం వల్ల సంపద వృద్ధి చెంది తద్వారా పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టటానికి ఆస్కారమేర్పడిందన్నారు. తెచ్చిన అప్పులను సద్వినియోగంచేసుకోకపోతే శ్రీలంక లాంటి పరిస్థితులు దాపురిస్తామని అన్నారు. రాష్ట్ర విభజన మనం కోరుకున్నది కాదని, ఆనాడుకట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రయాణం ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకతో పోటీపడి పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి సాధించారని అన్నారు.. అన్నివిధాలా ఆలోచించియాకే 5 కోట్ల మందిని ఒప్పించి అమరావతిని రాజధానిగా నిర్ణయించారని అన్నారు.. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో ఎకనకడా మూడు రాజధానులు లేవని, అవగాహన, అనుభవంలేని జగన్ మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు.. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఏంటోచంద్రబాబు చేసి చూపించారని అనానరు. జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ రాలేదని, విశాఖలో మాత్రం రూ.550కోట్లతో విలాసవంత మైన ప్యాలెస్ కట్టుకున్నారని అన్నారు.

# ఎమ్మెల్సీ భరత్ పిఎ.. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగిపై వేటు

**- ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ ఆదేశాలు !!**

**.కుప్పం, మార్చి 19 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం, పార్టీ తరపున అధికారిక సమావేశాలకు హాజరైన ఎమ్మెల్సీ భరత్ పి.ఎ., ఓ ఫీల్డ్ అసిస్టెంట్‌ను శాశ్వతంగా విధులనుంచి తొలగిస్తూ చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్ పిఎ మురుగేష్ ఉపాధిహామీ పథకంలో కుప్పం మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం డెప్యుటేషన్‌పై ఎమ్మెల్సీ పి.ఎ.గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం కుప్పం ఆర్డీఒ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు ఈ విషయంగా ప్రతిపక్ష పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన విచారణకు ఆదేశించారు. కాగా గుడుపల్లె మండలం చీకటిపల్లి పంచాయతీలో వెంకటేష్ అనే వ్యక్తి ఉపాధిహామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇతను కూడా సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నేరుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు పార్టీ సమావేశానికి హాజరయ్యాడు. ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా వీరిని శాశ్వతంగా విధులనుంచి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

# వైభవంగా చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవం

**రథోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తదితరులు**



**ఉరవకొండ, మార్చి 19 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామివార్ల మహా రథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ దశమి మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. మహా రథోత్సవం సందర్భంగా ఉదయం నుండి చంద్రమౌళీశ్వరునికి, గవిసిద్దేశ్వరునికి, తొలి పీఠాధిపతి కర్తృ కరిబసవస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సాంప్రదాయం ప్రకారం చంద్రమౌళీశ్వరుడి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గవిమఠం సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నేత వై.మధుసూదన్‌రెడ్డి, యువనేత వై.అవినాష్‌రెడ్డి తదితరులు వెంటరాగా ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ ఊరేగింపుగా తీసుకొచ్చి అత్యంత శోభాయమానంగా పూలు, బొమ్మలు, అరటి గెలలు, మామిడి తోరణాలతో అలంకరించిన బ్రహ్మరథంలో కొలువుదీర్చారు. అనంతరం బలిహరణ, ఇత్యాది సాంప్రదాయ పూజా కార్యక్రమాలు జరిపి బ్రహ్మ రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు బాజా భజంత్రీల నడుమ బాణా సంచా పేల్చి గజలక్ష్మి ముందు నడుస్తుండగా 'హరహర మహాదేవ శంభో శంకర' అంటూ రథాన్ని 5.48 గంటల సమయంలో నేతలు, భక్తులు ముందుకు లాగారు. రథాన్ని ఎదురుబసవన్న గుడి వరకు లాగి అక్కడ బసవేశ్వరుడి ఆలయంలో పూజల అనంతరం తిరిగి 6.20 గంటలకు యధాస్థానానికి చేర్చారు. దారిపొడవునా రథంపై భక్తులు చీనీ, అరటి కాయలను విసిరి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు హాజరుకావడంతో మఠం ప్రాంగణం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, గ్రామ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ఆలయాల కార్యనిర్వహణ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కాగా చంద్రమౌళీశ్వరస్వామి రథం ప్రారంభంలోనే మోరాయించగా మఠం ఏనుగు గజలక్ష్మి సాయం అందించింది. తొలుత రథాన్ని భక్తులు ముందుకు లాగగా కదలకపోగా ఏనుగు బలంగా తోసిన తరువాతే ముందుకు కదిలింది. రథం ఎదురుబసవన్న గుడి వరకు సాఫీగానే చేరుకొని అక్కడి నుండి తిరిగి వేగంగానే యధాస్థానానికి చేరుకొంది. గతంలో పోల్చితే రథోత్సవం ప్రారంభం మినహా తిరిగి యధాస్థానానికి చేరుకునే వరకు సాఫీగా సాగడం విశేషం.

# తిరుమల సమాచారం

## నేటి నుండి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి వేసవితాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదురోజుల పాటు జరిగే సాలకట్ల తెప్పోత్సవాలు నేటి సాయంత్రం శాస్త్రోక్తంగా మొదలవుతున్నాయి. ఐదురోజుల పాటు స్వామివారి ఉత్సవమూర్తులు మొదటి రెండు రోజులు రోజుకో అలంకరణలో పవిత్ర పుష్కరిణిలో తెప్పపై విహరిస్తారు. మూడవ రోజు నుండి ఐదవరోజు వరకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి అలంకరణలో పుష్కరిణిలోని నీటిపై ప్రదక్షణలు చేస్తారు. బుధవారం సాయంత్రం 7గంటలకు ఆలయానికి ఉత్తరవైపు ఉన్న పుష్కరిణిలో స్వామివారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా వచ్చి తెప్పపై అధిరోహించి విహరిస్తారు. మొదటి రోజు నేటి సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామ చంద్రమూర్తిగా పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు ప్రదక్షణలు చేసి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరి రోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించా

## తమిళనాడు గవర్నర్ రవి

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలతోబాటు తమిళనాడురాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని, దేవ దేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెం డుగా ఉండాలని వేడుకున్నట్లు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం



చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్రీనివాసరాజు



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు.

# లక్షితను చంపిన చిరుత గుర్తింపు!

**- రక్తంమరిగిన పులిఎస్వీజూలోనే**

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి నడకమార్గంలో గత ఏడాది ఆగస్టులో 7వమైలు సమీపంలోని అటవీప్రాంతంలో ఆరేళ్ళ లక్షితపై దాడిచేసి, చంపిన చిరుతపులిని ఎట్టకేలకు రక్తనమూనాలతో అటవీశాఖ గుర్తించింది. చిరుతను తిరుపతి ఎస్వీజూ పార్కులోనే ప్రత్యేకంగా ఉంచి సంరక్షించేందుకు అటవీశాఖ చర్యలు తీసుకుంటోంది. గత ఏడాది ఆగస్టులో 11వతేదీ రాత్రి 8గంటల ప్రాంతంలో నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాళెంకు చెందిన ఆరేళ్ళ లక్షిత తల్లిదండ్రులు దినేష్, శశికళ తో కలసి కాలినడక మార్గంలో రావడంతో చిరుతపులి దాడిచేసి, లాక్కెళ్ళి చంపితినిన విషాద ఘటన తెలిసిందే. ఈ దాడితో నడకమార్గానికి చేరువగా సంచరించిన చిరుతలను టిటిడి అటవీశాఖ,విజిలెన్స్ సిబ్బంది పట్టి బంధించారు. ఇలా దాదాపు ఆరు చిరుతపులులను పట్టి తిరుపతి ఎస్వీ జూపార్కుకు తరలించారు. జూలోనే ఉంచిన చిరుతపులుల్లో ఇప్పటికే రెండింటికి విముక్తి కలిగించారు. మరో చిరుతను అప్పట్లోనే తొలిరోజుల్లో అడవిలోకి వదలిపెట్టారు. ఉన్న



రెండు చిరుతల్లో ఒకటి లక్షితపై దాడిచేసి హతమార్చినట్లు అటవీశాఖ అధికారులు రక్తం నమూనాలతో కనుగొన్నారు. ఇప్పుడు మనిషి రక్తం మరిగిన చిరుతపులిని ఎస్వీజూలోనే ఉంచి సంరక్షించాలని టిటిడి సూచించింది. దీంతో చిన్నారిని చంపిన మేన్‌ఈటర్ చిరుతపులి జూలోనే సంరక్షణలో ఉండనుంది.

# తిరుపతి తెలుగుదేశంలో తిరుగుబాటు

**- స్థానిక నేతకే కూటమి పార్టీలో టిక్కెట్ ఇవ్వాలని సుగుణమ్మ డిమాండ్**



**తిరుపతి,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయింపు పై టిడిపి నేతల్లో ఆగ్రహం వ్యక్తమువుతోంది. స్థానిక నేతలకు గాకుండా స్థానికేతరులకు, పార్టీ మారిన వ్యక్తికి తిరుపతి టిక్కెట్ ఇవ్వడం ఎంతవరకు మంచిదని అసహనంతో రగిలిపోతున్నారు. టిడిపి,జనసేన,బిజెపి పార్టీల పొత్తుల్లో తిరుపతి నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారు. అయితే ఆ పార్టీకి తిరుపతిలో బలమైన నాయకుడు లేకపోవడంతో చిత్తూరుకు చెందిన బలిజ సామాజిక వర్గం నేత, వైసిపి నుండి జనసేనపార్టీలోకి మారిన వ్యక్తి ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ ఇస్తే పనిచేసేది లేదని ఖరాఖండిగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. స్థానికేతరులకు గాక స్థానిక నేతకు టిక్కెట్ ఇవ్వాలని ఆమె మంగళవారం ఉదయం తిరుపతిలో టిడిపి, జనసేన పార్టీల నేతలతో కలసి మీడియాసమావేశంలో అల్టిమేటమ్ ప్రకటించారు. తనకు జనసేన పార్టీ తరపున పోటీచేసే అవకాశం ఇవ్వాలని, లేకుంటే తిరుపతిలో పనిచేసేది లేదని తేల్చేశారు.అంతేగాక టిడిపి,జనసేన పార్టీల నేతలు కూడా స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలని ఈ సమావేశంలో ముక్తకంఠంతో తీర్మానించారు. తిరుపతి అభ్యర్థి విషయంలో ఇరుపార్టీల అధినేతలు పునరాలోచన చేయాలని ఆమె గట్టిగా చెప్పారు. జనసేన పార్టీ అధినేత తనకు టిక్కెట్ ఇస్తే ఆ పార్టీలో చేరి పోటీకి సిద్ధమన్నారు.

వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు, అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న మందులు

ప్రజలు తమకోసం తమకుతామే ఎన్నుకునేది ప్రజాస్వామిక ప్రభుత్వం. దాని లక్ష్యం ప్రజా సంక్షేమం. సంక్షేమం అంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడం.కనీస అవసరాల్లో తిండి,గుడ్డ,గూడు తోపాటు విద్య, వైద్యం తదితర అంశాలు అన్నీ కలిసి ఉన్నాయి. ప్రజలందరికీ జీవించేహక్కు కల్పించేది భారత రాజ్యాంగం. దాని అమలు బాధ్యత ప్రభుత్వాలపై పెట్టింది. కానీ దురదృష్టవశాత్తు మన పాలక పెద్దలు దాన్ని పూర్తిగా అమలు చేయలేకపోతున్నారు.ముఖ్యంగా వైద్యం విషయంలో పాలకులు కేటాయిస్తున్న నిధులు, తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం సంతృప్తికరంగా లేవు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ కనీస వైద్య అవసరాలు తీర్చలేని దుస్థితిలో ఉన్నాం. అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు.మొన్న కరోనా రక్కసి విజృంభించిన సమయంలో మన వైద్యరంగం డొల్లతనం బయటపడింది. మందుల సంగతి దేవుడెరుగు.కనీస మౌలికవసతులు కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం. చివరకు ప్రాణవాయువును అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటనలు కోకొల్లలు. ఇప్పుడు భారత్‌లో నకిలీ,నాసిరకం మందులు విపరీతంగా చెలామణి అవుతున్నాయి. సంబంధిత అధికారులు దాడులు చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువచేసే ఈ నాసిరకం మందులు పట్టుకుంటున్నారు. అరెస్టులు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు. అయినా ఇవేమీ ఆగడంలేదు. కోర్టులకు వెళ్లి జరిమానాలు చెల్లించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. మరొకపక్క భారత్‌లో ఇప్పటికీ నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చులో దాదాపు డెబ్భైశాతం మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొందరు దళారులు పెద్దఎత్తున నకిలీ, నాసిరకం మందులు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. గతంలో ఇలా నకిలీ మందులు వాడడంతో ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు. అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న ఈ నకిలీ నాసిరకం మందులు నిరోధించడంలో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. నకిలీ మందుల సమస్య భారత్‌కే కాదు ఇతర దేశాల్లోకి కూడా విస్తరించింది. ఇండియాతోపాటు మరికొన్నిదేశాల్లో అమ్ముడవుతున్న ఔషధాల్లో నకిలీల వాటా పదిన్నర శాతంపైగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏడేళ్ల క్రితమే ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజారోగ్యాన్ని బలిపీఠంవైపు తీసుకువెళ్తున్న ఈ నకిలీ మందులు తక్షణం కట్టడి చేయాలని హెచ్చరించింది.క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ 'క్రిసిల్' గత యేడాది మరో సంస్థతో కలిసి ఒక నివేదికను వెలువరించింది. ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా తదితర పన్నెండు నగరాల్లో నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైన విషయాలను ప్రకటించింది. ఆయా నగరాల్లో అమ్ముడవుతున్న మందుల్లో ఇరవైశాతం నకిలీయేవనే విషయం పేర్కొంది. అంటే యేడాదియేడాదికి ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం చాపకింద నీరులా విస్తరిస్తుందని ఈ అధ్యయనంతో బయటపడింది. మొన్న ఆ మధ్య ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇరవైఆరు లక్షల విలువ చేసే నకిలీ ఔషధాలను అధికారులు పట్టుకున్నారు. అంతకుముందు ఖమ్మం జిల్లాలో దాదాపు ఐదుకోట్ల రూపాయల విలువైన నాసిరకం మందులు పట్టుబడ్డాయి. హైదరాబాద్‌లో యంత్రాంగం నిర్వహించిన సోదాల్లో పదహారు రకాల రోగాలకు సంబంధించిన నకిలీ ఔషధాలను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ మందుల జోరుఊపందుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఈనకిలీ వ్యాపారం ఆగడం లేదు.ప్రపంచవ్యాప్తంగా చెలామణి అవుతున్న నకిలీ, నాసిరకం ఔషధాల్లో మూడొంతులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భారత్‌కు సంబంధం ఉందనే విషయం అనేక అధ్యయనాల్లో బయటపడుతున్నట్లు చెబుతున్నారు. పట్టుబడుతున్నది, న్యాయస్థానాల వరకు వెళ్తున్నది, అమ్ముడవుతున్న నకిలీ మందుల్లో పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యంపై ఈనకిలీ, నాసిరకం మందులు ఎంతటి ప్రభావం చూపుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రజారోగ్యాన్ని కబళిస్తున్న ఈనకిలీ మందుల వ్యాపారంపై ఉక్కుపాదం మోపాలి. ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ నకిలీ మందుల వ్యాపారులకు మరణశిక్షలు వేసే విధంగా చట్టాన్ని సవరించాలి.

> జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.



టెరెన్స్

> జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు.ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవాల్సిందే.



హెన్రీఫోర్డ్

# విద్య నేర్చుకునే అలవాటు కలిగిస్తున్నామా?

**చదువుచెప్పడం ముఖ్యమైన వృత్తి అయినప్పటికిని ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు ఈ మధ్యకాలంలో విద్యార్థులు, సమాజం ఇవ్వటంలో కొంత కొరత కనపడుతున్నది. తల్లీతండ్రీ తర్వాత గురువుకే మన పూర్వీకులుసముచితస్థానాన్ని ఇవ్వడం మర్చిపోతు న్నాం. స్టూడెంట్స్ క్లాసుల్లో పాల్గొనే ప్రక్రియను ప్రోత్సహిం చడం అందరిబాధ్యత.క్లాసురూంలో విద్యాబోధన పద్ధతుల్లో కూడా మార్పురావాలి. విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు కూడా నిరంతరం అభ్యసించి విద్యావిధానంలో విద్యార్థిని పూర్తిగాపాల్గొనేటట్లు చేయడం విద్యాహక్కుతో పాటుబోధనా హక్కును కూడా అందరూ గుర్తించిన నాడే సంస్కారవంతులైన భావితరాల యువతను నిర్మించినవారమవుతాం.**



రావులపాటి సీతారాంరావు

విద్య వినయమే కాదు అన్నీ ఇస్తుంది. జీవనోపాధికి మార్గం చూపించటమే కాకుండా మానవత్వపు విలువను మనసులో నిలుపుతుంది. మంచీ-చెడుల విచక్షణను కల్పిస్తుంది. మనిషి ఎదుగుదలకు నిలువెత్తు నిదర్శనంలా నిలుస్తుంది. ఇతిహాసాలు తిరగేస్తే గురుపరంపర కళ్లముందు సాక్షాత్కరిస్తుంది. శ్రీరామునికి విశ్వామిత్రుడు గురవయ్యి అన్నీ నేర్పించాడు. శ్రీకృష్ణుడు సందీ పని ఆశ్రయంలో, ఆటపాటలూ గొల్లకాపరిగా అనుభవించిన తర్వాత విద్యను నేర్చుకున్నాడు. ఏకలవ్యుడిలోని ఆసక్తి, గురువుకు తెలియకుండానే విద్యను గరిపింది.జీవనానికి విద్య మూలాధారం అయినప్పుడు 'రైట్ టు ఎడ్యుకేషన్' రాజ్యాంగంలో పొందుపర్చినప్పుడు, (ఆర్టికల్ 21-ఎ) రైట్ టు లర్నింగ్ మీద ప్రభుత్వాలు ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదు? 2023 సంవత్సర స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు ప్రకారం 86.8 శాతం మంది 14-18 సంవత్సరాల వయసులోని పిల్లలు స్కూళ్లలో జాయిన్ అయ్యారు. కానీ 1/4వంతు మంది రెండవ తరగతి టెక్ట్స్ పుస్తకాలు (మాతృభాషలోనివి) ధారాళంగా చదవలేని పరిస్థితిలో ఉన్నారని తెలపటం విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగిస్తేనే విద్య బాల్యం నుంచి ఎంత అవసరమో గుర్తించగలుగుతారు. స్కూళ్లలోని పరిస్థితులు గమనిస్తే బాధకలుగుతుంది. మన రాష్ట్రాలలో, దేశంలో, నేర్చుకునే అలవాటును పిల్లలలో కలిగించలేకపోతున్నాము. విద్యాభివృద్ధి మా లక్ష్యం అని చెప్పుకోవడం వరకే పరిమితం అవుతున్నాం. కానీ క్షేత్రస్థాయిలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి దయనీయంగా ఉంది. క్లాస్‌రూంఅంటే బలమైన ఆకర్షణ విద్యార్థులకు కలిగించాలి. అది ఉపాధ్యాయులు సంకల్పించటమే కాకుండా బలంగా ప్రయత్నించినప్పుడే విద్యార్థులలో ఒక రకమైన ప్రేరణ కలుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా క్లాసులు ఎగ్గొట్టకూడదన్న దృఢసంకల్పం కలుగుతుంది. పరీక్షలప్పుడు విద్యార్థులు ధ్యాసను కేంద్రీకరించి చదువుకుంటారు. పరీక్ష పాస్‌కావడం అనేది ఒక లక్ష్యంగా వారికి తెలియకుండానే వారిలో ఉద్భవిస్తుంది. కాబట్టి అలాంటి మానసిక ప్రవృత్తి అలవర్చుకుంటారు. క్లాసుల్లో పాఠాలు వినటానికి అదే రకమైన దృఢసంకల్పం తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులపై నిస్సందేహంగా ఉంటుంది. కిందటి తరంలోని ఎక్కువ మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, చరిత్ర క్లాసులను విపరీతమైన ఆసక్తితో ఉపాధ్యాయులు ఏం చెప్తారో అనే కుతూహలంతో అటెండ్



అయ్యేవారు. దానికి కారణం తెలుగులో ఆ ఉపాధ్యాయుడు రాగయుక్తంగా పద్యం మొదలుపెట్టి తెలుగు పాఠంలోని ఒక అంశాన్ని ఉదహరించటం ఆకర్షణగా ఉండేది. రాగంతీయడం కుతూహలాన్ని కలిగిస్తే, పాఠంలోని అంశం ధ్యాసపెట్టి వినటం వల్ల ఆ తరగతిలోని పాఠాలు మెదడులో బలంగా నాటుకొనేవి. ఇంగ్లీషు మాష్టారు 'ప్యూన్' స్పెల్లింగ్ అడిగి 'ఎస్ ఇంతేనా' అనుకొని విద్యార్థుల్లో చాలా మంది తప్పు చెబుతే మీ మొహం మీరు అనుకున్న స్పెల్లింగ్ కాదు ప్యూన్‌లో ఇంగ్లీషు అక్షరాలు పిఇఓయన్ స్పెల్లింగ్‌గా ఉంటాయి' అని భిన్నమైన స్పెల్లింగ్ మనసుకు హత్తుకొనేలా చెప్పటం వల్ల మరిచిపోలేని విధంగా బోధన ఉండేది. చరిత్రలో షెర్షా రాజుగా అయిదేళ్ల పాలనలో చేసిన సంస్కరణలు లాంటివి కథా విధానంలో పాఠంగా మల్చటంతో విద్యార్థులు ఆకర్షింపబడేవారు. విద్యార్థులే కాదు టీచర్ కూడా విద్యార్థిగా మారి కొత్తవిషయాలు వారితో పంచుకున్నప్పుడే పాఠశాలల్లో 'డ్రాపౌట్స్' ఉండవు. బళ్లకు రాకుండా విద్యార్థులు ఉండరు. ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య సంభాషణా ధోరణిలో పాఠాలు నేర్పటం జరిగితే విద్యార్థులకు ఉత్సాహంగా ఉంటుంది. ఉపాధ్యాయులకు కూడా తాము చెబుతున్నది విద్యార్థులకు అర్థం అవుతున్నదో లేదో తెలుస్తుంది. విద్యార్థులు తమలో తాము ఉపాధ్యాయుని సమక్షంలో క్లాసులోని పాఠాలలోని ముఖ్య విషయాలను చర్చించుకోవటం పెద్ద క్లాసులలో చేయడం అలవాటుగా చేసుకుంటే అవగాహనతోబాటు పాఠాలు మనసుకెక్కించుకోవటం దానంతట అదే జరుగుతుంది. దానితో నేర్చుకున్న పాఠ్యాంశాలు విద్యార్థులు సొంతం చేసుకుంటారు. అయితే ప్రభుత్వాలు స్కూళ్లల్లో, విద్యాసంస్థల్లో కావల్సిన ఉపాధ్యాయులను (విద్యార్థుల సంఖ్య మేర) నియమించటం కొన్ని చోట్ల జరగడం లేదు.టీచర్-స్టూడెంట్ సంబంధాలు క్రమేపీ ముఖ్యంగా పట్టణాల్లో గవర్నమెంటు విద్యాలయాలలో తగ్గిపోతున్నాయి.విద్యార్థులపేర్లు జ్ఞాపకం ఉంచుకోకుండావారిని గుర్తుపెట్టుకోకుండా ఉపాధ్యాయులు ఎంత గొప్పగా బోధించినా వారిని ఆత్మీయభావంతో సొంతం చేసుకోకపోతే విద్యార్థుల స్పందన తక్కువగా ఉంటుంది. ఉపాధ్యాయులు నిరంతరం నేర్పుతూ,నేర్చుకోవడం చేస్తుంటేనేవిద్యార్థులకు ఉత్సాహంతోపాటు చదువు ద్వారా ఎలాంటి లక్ష్యాలు ఏర్పరుచుకోవాలనే సంకల్పబలం ఆత్మవిశ్వాసంతో పెరుగుతుంది.కానీ ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధానం కనుమరుగు అవుతున్నది. వారికి స్కూలులో సరైనసపోర్టు లభించని సూచనలే ఎక్కువగా కనపడుతున్నాయి.చదువుచెప్పడం ముఖ్యమైన వృత్తి అయినప్పటికిని ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు ఈ మధ్యకాలంలో విద్యార్థులు, సమాజం ఇవ్వటంలో కొంత కొరత కనపడుతున్నది. తల్లీతండ్రీ తర్వాత గురువుకే మన పూర్వీకులుసముచితస్థానాన్ని ఇవ్వడం మర్చిపోతున్నాం. స్టూడెంట్స్ క్లాసుల్లో పాల్గొనే ప్రక్రియను ప్రోత్సహించడం అందరిబాధ్యత.క్లాసురూంలో విద్యాబోధన పద్ధతుల్లో కూడా మార్పురావాలి. విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు కూడా నిరంతరం అభ్యసించి విద్యావిధానంలో విద్యార్థిని పూర్తిగాపాల్గొనేటట్లు చేయడం విద్యాహక్కుతో పాటుబోధనా హక్కును కూడా అందరూ గుర్తించిన నాడే సంస్కారవంతులైన భావితరాల యువతను నిర్మించినవారమవుతాం. •

# అన్ని రుగ్మతలకు హేతువు మద్యపానమే!

రావుశ్రీ

ప్రస్తుతం ఎన్నికలవేళ మనదేశంలో మద్యం ఏరులై పారుతుంది అని తెలుపుటలో అతిశయోక్తి కాదేమో.ఈ ఎండాకాలంలో మంచినీళ్లు దొరక్కపోవచ్చు. కానీ మద్యం మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అనేది వాస్తవం. దీంతో అనేక మంది మత్తులో మునిగి తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకోవడంతోపాటు అనేక విధాలుగా తమ జీవితాలను దుర్భరం చేసుకోవడం జరుగుతుంది. తస్మాత్ జాగ్రత్త. అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వాలకు కూడా ప్రధాన ఆర్థిక వనరుగా మద్యపానమే కనపడుతుంది. అందుచేతనే పటిష్టమైన చర్యలు తీసుకోవడంలో తటపటాయిస్తూ ఉంటాయి. అసలు మద్యపాన దుష్పరిణామాల నుంచి ప్రజలను బయటపడవేయవలసిన ప్రభుత్వాలే ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మద్యం ఆదాయం మీదే గరిష్టంగా ఆధారపడి నడుస్తున్నాయి అంటే ఆశ్చర్యం కలుగకమానదు.ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న వ్యసనాల్లో ముఖ్యమైనది మద్యపానం. మగవారికే పరిమితమై ఉండే ఈ మద్యపాన వ్యసనం ఈ ఆధునిక కాలంలో పాశ్చాత్య దేశాలతోపాటు మనదేశంలో కూడా మహిళలు బానిసలుగా మారటం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క అమెరికాలోనే యాభై శాతం మహిళలు మద్యపానంమత్తులో ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక మన భారతదేశంలో ఐదు శాతం మహిళలు మద్యపానం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య నిపుణులు సూచనల ప్రకారం మద్యపానం మహిళల ఆరోగ్యానికి ఏమాత్రం శ్రేయస్కారం రాదు అని తెలిపారు. మద్యపానం సేవిస్తున్న మహిళలు ఎక్కువగా రొమ్ము కేన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటీవల కాలంలో యువత ఆమాటకొస్తే హైస్కూల్‌లోచదువుతున్న విద్యార్థులు 14 సంవత్సరాల వయస్సు వారి నుంచి మద్యపానానికి బానిసలు అవుతున్నారు. ఇది ఆందోళన కలిగిస్తున్న విషయం. దీనికి ప్రధాన కారణం ఆల్కహాల్ అందుబాటులో లభ్యం అవుతుంది. సినిమాలు, హీరోయిజం, సెల్‌ఫోన్లు, సీరియల్స్, చెడు స్నేహాలు, వ్యామోహం ఇలా



పలు కారణాల వల్ల యువత మద్యపానానికి, మత్తు పదార్థాలకు లోనవుతూ, జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్నారు. 14 సంవత్సరాల వయస్సు నుంచే మద్యపానానికి లోనవుతుంటే ముఖ్యంగా వారి మెదడు, లివర్, కండరాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది అని వైద్యులు చెబుతున్నారు. అమెరికాలో ఎక్కువగా నేరాలు, యాక్సిడెంట్స్ చేసేవారిలో ఎక్కువ మంది యువకులే అని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆల్కహాలిజం అండ్ డ్రగ్స్ డిపెండెన్సీ తెలిపింది.80శాతం గృహహింసకు కారణం కూడా మద్యపానమే. మనదేశంలో కూడా పురుషులు, స్త్రీలు, యువత గతంలో లేనివిధంగా మద్యపానానికి మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా తమ జీవితాలను దుర్భరం చేసుకోవడం జరుగుతుంది.ఇటీవలకాలంలో మహిళలు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ యాక్సిడెండ్స్ చేస్తూ పోలీసులకు చిక్కుతున్న సందర్భాలు తరచూవార్తల్లో నిలుస్తున్నాయి. భవిష్యత్తులో కుటుంబవ్యవస్థ కూడా చిందరవందరగా మారే అవకాశం కనిపిస్తోంది. నేరాలు యాక్సిడెంట్స్ చేస్తున్న వారిలో ఎక్కువ భాగం మద్యపానం సేవించినవారే 'వరల్డ్ రిపోర్ట్ ఆన్ వయోలెన్స్ అండ్ హెల్త్ (డబ్ల్యూ ఆర్.వి.హెచ్) తెలిపింది. స్వీడిష్ సర్వేప్రకారం యూత్‌వయోలెన్స్‌లో నాలుగింట మూడొంతులు మద్యపానం సేవించినవారే.గృహ హింసకు,ఆస్తి నష్టాలకు, సమాజంలో అనేక అనర్థాలకు, కుటుంబాల విచ్ఛితికి, అఘాయిత్యాలకు,మానభంగాలకు,దురుసుప్రవర్తనలకు,హింసా ప్రవృత్తి పెరగడం, నేరాలు పెరగడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దాదాపు అన్నిరుగ్మతలకు ప్రధాన కారణం మద్యపానమే. మత్తు పానీయాలు సేవించడమే. ముఖ్యంగా కుటుంబస్థాయినుంచి క్రమపద్ధతిలో జీవనశైలి ఉండాలి. తల్లి దండ్రులు తమ పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలు చేసే స్నేహాలపై దృష్టిసారించాలి.సెల్‌ఫోన్ల వినియోగంపై నియంత్రణ ఉండాలి. ప్రభుత్వాలు కూడా మద్యపానం,మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలుచేపట్టాలి. ముఖ్యంగా మత్తుపానీయాలు సేవించడంవల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు,స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు, సంబంధించిన శాఖలు, మీడియా ప్రముఖపాత్ర పోషించాలి. నైతిక విలువలు, ప్రవర్తనకు పాఠ్యపుస్తకాల్లో సముచిత స్థానం కల్పించాలి. చిన్నతనం నుంచే ఆరోగ్య అవగాహన కల్పించాలి. •

# యురేనియం తవ్వకాలతో ఉపద్రవాలు

సి.ఎన్.మూర్తి

మానవాళికి భగవంతుడు ప్రసాదించిన గొప్పవరం ప్రకృతి. ఎన్నోరకాల వనరులు, ఖనిజాలు, ప్రకృతిలోనే లభ్యమవుతాయి. వీటిని తవ్వి తీసి వివిధ ప్రయోజనాల కోసం వినియోగించుకొంటాం. అయితే యురేనియం లాంటి అణుధార్మిక రసాయన మూలకాన్ని తవ్వి తీయడమంటే ఉపద్రవాలు కొని తెచ్చుకున్నట్లే. దీనివల్ల మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. యురేనియం ప్రకృతి సిద్ధంగా భూమిలో, నీటిలో లభించే అణుధార్మిక రసాయన మూలకం. ఇది మూడు ఐసోటోపుల మిశ్రమం. దీనిని అణ్వాయుధాలలో, అణురియాక్టర్లలో ఇంధనంగా వాడుతారు. ప్రకృతిలో యురేనియం మూడు రూపాలలో లభిస్తుంది. అవి యు 234, యు 235, యు2138, యు 235 అనేది అణురియాక్టర్లు, అణ్వాయుధాల్లో వాడే అతి ముఖ్యమైన ఇంధనం. భూమి పొరల్లో 2-4 పార్ట్ మిలియన్‌గా లభిస్తుంది. భారత్‌లో ప్రధానంగా మేఘాలయ, అసోం, నాగాలాండ్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో యురేనియం వనరులు పుష్కలంగా ఉన్నాయి. భారత్‌లో యురేనియం లభ్యమయ్యే ఈ ప్రాంతాలన్నీ దట్టమైన అడవులతో ఉన్న ప్రాంతాలు కాబట్టి సహజంగానే ఇవి ఖనిజ నిక్షేపాలను భూగర్భంలో దాచుకున్నాయి. యురేనియం రేడియోధార్మిక శక్తికలిగిన ఒక ఖనిజం. దీనిద్వారా అసాధారణమైన శక్తి విడుదలై న్యూక్లియర్ శక్తి ఉత్పన్నమవుతుంది. ఈశక్తిని అణుబాంబులు తయారీ, ఉపగ్రహాలలో ఇంధనంగా వాడతారు. యురేనియం అంటే మానవాళిపట్ల వినాశకారిగా చెప్పుకోవచ్చు.యురేనియం తవ్వకాలతో ఉపద్రవాలు సంభవిస్తాయి. అలాంటి యురేనియం ఖనిజ నిల్వలు నల్లమల అటవీ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని తెలపడంతో కొన్ని సంస్థలు, వాటికి అండగా రాజకీయ రాబందుల కళ్లు యురేనియం నిల్వలు ఎక్కువగా ఉన్న అటవీ ప్రాంతంపై పడింది. నల్లమల అటవీ ప్రాంతం ఎన్నోరకాల వన్యప్రాణులకు, అటవీ ఉత్పత్తులకు, వాటిపై ఆధారపడి జీవించే గిరిజనులకు ఆవాసంగా, పెట్టని కోటలా, పర్యాటకులకు కనువిందు చేసేవిధంగా ఉంది. అలాంటి ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టడం ద్వారా విడుదల అయ్యే వ్యర్థాలు నదుల్లో కలిస్తే వన్యప్రాణులు, గిరిజనులు, అక్కడి పంటల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీని నుండి వెలువడే రసాయనాలు గాలిలో కలవడం వల్ల సుమారు 13 కిలోమీటర్ల దూరం వరకు గాలి పూర్తిగా కలుషితమై అక్కడ ప్రజలు కలుషిత గాలిని పీల్చడం వల్ల ప్రత్యక్షంగా పరోక్షం ఎన్నో రకాల ఇబ్బందుల, వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. భూమిలో ఉన్నంతవరకు యురేనియం క్షేమకరమైంది. భూమిలో నుంచి బయటకురాగానే గాలిలోని ఆక్సిజన్‌తో చర్యజరిపి ఆక్సైడ్‌గా విడిపోయి గాలిలో కలిసిపోతుంది. బయటికి రాగానే దీనికి అణుధార్మికత వస్తుంది. దీనికి అణుభారం ఎక్కువ. దీని సాంద్రత సీసం కంటే 75శాతం అధికంగా ఉంటుంది. ఇది న్యూక్లియర్ రియాక్టర్లలో చర్యల జరిగినప్పుడు అత్యధిక ఉష్ణోగ్రతలను విడుదల చేస్తుంది. అణ్వాయుధాలలో ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఇంధనం యు-235 తక్కువలో తక్కువగా 7కిలోల యురేనియంతో ఒక అణుబాంబును తయారు చేయవచ్చు. యురే



నియం నుంచి జనించే ప్లుటోనియం అనే రూపం అత్యంత ప్రమాదకరమైంది.యురేనియం తన ప్రతి రసాయనిక చర్యలో అత్యంత ప్రమాదకరమైన బీటా, గామా, కిరణాలను వెదజల్లుతుంది. దీనిలోని అణుధార్మికత గాలిలో ప్రవేశించిన తర్వాత మనుషుల, జంతువుల శరీరాల్లోకి ప్రవేశించి ఎముకల్లో స్థిరపడుతుంది.దీనితో చాలా సులభంగా కేన్సర్‌వ్యాధి వ్యాపిస్తుంది. భూమిలో నుంచి యురేనియం బయటకు తీయడమే ఆలస్యం. తక్షణమే గాలితో చర్య జరిపి విషంగా మారుతుంది.యురేనియం తవ్వకాలు జరిపేప్రాంతం నుంచి దాదాపు కొన్ని వందల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోముడి ఖనిజం నుంచి వెలువడిన రేడియో ధార్మిక పదార్థాలు వేల సంవత్సరాలు వాతావరణంలోనే ఉండిపోతాయి. తద్వారా గాలి,నీరు కలుషితమై మనుషులు, జంతువులు ఊపిరితిత్తుల కేన్సర్‌తో చనిపోతారు. కొన్ని వందల తరాలు వికృత సంతానం లేదా పూర్తిగా సంతాన లేమితో మానసిక వ్యధకు గురయ్యే ప్రమాదం ఉంది. యూఎస్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ నివేదిక ప్రకారం యురేనియం గాలిని, నీటిని, మట్టిని, ఆహారాన్ని తొందరగా కలుషితం చేస్తుంది. గాలిలో దుమ్ములాగా ప్రయాణించి నీటిని చేరుతుంది. తద్వారా మొక్కలు గ్రహిస్తాయి. వానలు పడినప్పుడు ఈ అణుధార్మికత దుమ్ము భూమిలోకి చేరుతుంది.యురేనియం కోసం బోర్లుతవ్వే ప్రాంతాలలో తాగే నీటిలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. భూ ఉపరితల నీటిలో ఇది చాలా దూరం ప్రయాణిస్తుంది. యురేనియం ఆనవాళ్లు మట్టిలో కలిసి ఉంటాయి.అందువల్ల మొక్కలు, చెట్లవేర్లలో నిక్షిప్తమవుతాయి. యురేనియం తవ్వకాల కోసం వెయ్యి అడుగుల వరకు బావులు తవ్వడం వల్ల 200-300 అడుగుల లోతులో ఉండే నీటి వనరులు కిందికి దిగుతాయి. తద్వారా భూగర్భజలాలు అడుగంటిపోయి నీటి కొరత ఏర్పడుతుంది. ప్రకృతిసిద్ధంగా ఏర్పడే నదులు, నీటి సెలయేర్లలో, అణుధార్మిక పదార్థాలు కలవడం వల్ల రానురాను నీటి వనరుల మొత్తం విష పదార్థాలుగా మారి జలరాశులు మొత్తం అంతరిస్తాయి. మండుతున్న యురేనియంతో కార్బన్‌ను చర్య జరపడం వల్ల యురేనియం మోనాక్సైడ్ ఉష్ణోగ్రతను విడుదల చేస్తుంది. అందువల్ల వాతావరణంలోని ఓజోన్ పొర దెబ్బతిని, భూవాతావరణం వేడెక్కి వివిధ రుతువుల్లో విపరీత పరిణామాలు సంభవిస్తాయి. మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలో ప్రభుత్వం యురేనియం తవ్వకాలను అనుమతించింది. ఈ యూరేనియం తవ్వకాలు జరిగితే రెండు తెలుగురాష్ట్రాల్లో తీవ్ర ప్రభావాలు, ఉపద్రవాలు సంభవించే ముప్పు ఉంది. యురేనియం తవ్వకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసినప్పటికీ తమతమ రాష్ట్రాలు, ప్రాంతాలలో వ్యాపించి ఉన్న నల్లమల అడవుల్లో ఎట్టి పరిస్థితుల్లో తవ్వకాలను అనుమతించేది లేదని ప్రభుత్వాలు, ప్రజలవద్ద నుండి నిరసనలు, వ్యతిరేకతలు, రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ఈ వ్యతిరేకతల్లో పాలు పంచుకొంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుమారు 8వేల ఎకరాలలో వ్యాపించి ఉన్న నల్లమల అడవుల్లో యురేనియం తవ్వకాల వల్ల ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, ప్రకృతిప్రకోపిస్తుందని, వన్యప్రాణుల, జీవజాలం అంతరించిపోతుందని, వాటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని పర్యావరణవేత్తలు పలు సమస్యలను ఏకరువు పెడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు యురేనియం తవ్వకాలు అనుమతించేది లేదని తీర్మానం కూడా చేశాయి. అంతేకాకుండా వివిధ రాజకీయ పార్టీలు కూడా యురేనియం తవ్వకాలను అడ్డుకొని ప్రజలను, జీవ జాతులను, సంరక్షించుకొనేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నాయి. •

# ప్రజావాక్కు



### నీటి కొరతను అధిగమించాలి

వేసవికాలంఆరంభంలోనే బెంగళూరు,హైదరాబాద్ వంటి మెట్రో పాలిటన్ నగరాల్లో నీటి సంక్షోభం పతాకస్థాయికి చేరుకుంది. భూగర్భజలాలు ఎప్పుడూ లేని విధంగా అడుగంటిపోయాయి. నగరాలు మొత్తం కాంక్రీట్‌మయం అయిపోయాయి. ఫలితంగా వర్షపునీరు భూమిలోకి ఇంకలేకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. దీనితోపాటు నగరాల్లో ప్రణాళిక బద్ధంగా లేని భవనాల నిర్మాణం, నీటి లభ్యత ఉన్న చెరువులు, ఆక్రమణలకి గురికావడం, వర్షపు నీటిని భవిష్యత్‌లో ఎలా వాడుకోవాలో తెలియక నిరూపయోగంగా అలాగే వదిలి వేయడం కూడా నీటి కొరతకు కారణాలుగా చెప్పవచ్చును. వేసవి ఆరంభంలోనే ఇలా ఉంటే వేసవి ముగిసేలోపు నీటి కొరత ఎలా ఉంటుందో ఊహించుకుంటుంటేనే భయం వేస్తోంది. ప్రభుత్వాలు ఈఅనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో నీటి సమస్యలు రాకుండా ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువుల తవ్వకం వంటి జలసంరక్షణ చర్యలు చేపట్టి భూగర్భజలాలని పెంచుకోవాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### వృధాగా ఆటస్థలాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం చేసిన ఆటస్థలాలు వృధాగా ఉంటున్నాయి. వాటిలో కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద ఉపాధి హామీలో చెట్లు పెట్టించిన అది ఆదాయ వనరులుగా మారుతాయి. అంతేకాదు చిన్న గ్రామ పంచాయతీలకుఆయువుపట్టుగాఉంటుంది.అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ నిధులు అందక సంవత్సరంపైన అవుతుండడంతో గ్రామ పంచాయతీలు కునారిల్లుతున్నాయి. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రచార సాధనంలా రేడియో

గతంలో రేడియోలో పాటలు,నాటకాలు,హరికథలు, కళాకారులలో పరిచయ కార్యక్రమాలు, వ్యవసాయ కార్యక్రమాలు ప్రసారమవుతుండేవి.ఇప్పుడుకూడా ఈ కార్యక్రమాలన్ని ప్రసారమవుతున్నాయి. అయితే కార్యక్రమాల మధ్యలో నరేంద్రమోడీ గొంతు వినిపిస్తుంటుంది. పాడిందేపాట అన్నట్టుగా మోడీ తన పథకాల గురించి పదే,పదే చెప్పుకంటూ ప్రచారంచేసుకుంటున్నారు. మొత్తానికి రేడియో ప్రధానికి ఓట్లు రాల్చిపెట్టే సాధనంగా మారింది.

-మిథునం, హైదరాబాద్

### సోషల్ మీడియాలో భావ ప్రకటనా స్వేచ్ఛ

చెప్పేది మంచి అయినప్పుడు వినదగునెవ్వరు చెప్పిన అన్నది కరెక్టే. ద్వేషభావం, కోపం,బాధ కలిగించనివి, అసత్యాలు కానివి చెప్పడమైనా, వినడమైనా మంచిదే.కానీ నేడు ఆ సంస్కృతి కనపడడంలేదు. సెల్‌ఫోన్ విచ్చలవిడి వాడకం మొదలైన దగ్గర నుండిసంభాషణల విలువఅథఃపాతాళానికి దిగజారి ఉన్నావా? తిన్నావా? పడుకున్నావా? వృధా కాలయాపన జరుగుతోంది. వ్యక్తిగత విషయాలు వదిలేస్తే సామాజిక రాజకీయ విషయాలకు సంబంధించిన వితండవాదన, విపరీత ధోరణి, విశృంఖల సంభాషణలు, వినలేని, రాయలేని మాటలతో కొత్త పుంతలు తొక్కుతూ జర్నలిజంపుల్ మాస్కులు తొడుక్కున్న అనేక చిన్నాచితకాయూట్యూబ్ ఛానల్స్,మిగతా సోషల్‌మీడియా వేదికలు, వారు చెప్పిందే వార్త అన్నట్టు వారి వ్యక్తిగత అభిప్రాయాలను వినాల్సిందే అన్నట్లుగా ప్రజలకు విషయంలో విషాన్ని కలిపి బుర్రలోకి ఎక్కిస్తున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### చెదురుతున్న ఎస్‌బిఐ విశ్వసనీయత

దేశీయ బ్యాంకింగ్ రంగంలో ప్రథమ స్థానంలో ఉన్న భారతీయ స్టేట్‌బ్యాంక్ ఇటీవలచర్యలతో ఖాతాదారుల్లో విశ్వసనీయత సన్నగిల్లుతోంది. పారదర్శకతకు పెద్దపీట వేయాల్సిన బ్యాంక్ ఎన్నికల బాండ్ల విషయంలో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నుంచి పదే పదే చివాట్లు తినడం సరికాదు. ఎన్నికల బాండ్లకు సంబంధించి కోర్టు రాజ్యాంగ ధర్మాసనం అడిగిన బాండు నెంబరు, కొనుగోలుదారుల సమాచారం,వాటిని నగదుగా మార్చుకున్న పార్టీలవివరాలు ఎన్నికలసంఘానికి అప్పగించడం బ్యాంకు బాధ్యత. ఈ విషయంలో బ్యాంకు అనుసరిస్తున్న తీరు సరైంది కాదు.బాండ్ల రహస్యాన్ని బట్టబయలు చేయడం, అన్ని వివరాలను ప్రజలకు తెలియచెప్పడంలో తప్పేముంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి కేకలతో పాలస్తీనియన్లు

పాలస్తీనియన్ల పరిస్థితి దారుణంగా మారింది. వారి ఆకలి కేకలు, ఆర్తనాదాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతిలో ముంచి వేసాయి. ఇటీవల ఆకలితో ఆహారపొట్లాల కోసం చేయిచాస్తున్న వందలాది మందిని ఇజ్రాయిల్ నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోసిన సంఘటనను యావత్ ప్రపంచం ఖండించినప్పటికీ ఇజ్రాయిల్ దురాగతాలను ఆపేందుకు ఐక్యరాజ్యసమితితో సహా ఏ దేశం బాహాటంగా ముందుకు వచ్చి కృషి సల్పడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మైనారిటీ హక్కుల పరిరక్షణకే సిఎఎ

## దేశ వలస విధానంలో ముఖ్యమైన మైలురాయి!

వలస సవాలు భారతీయ సమాజానికి క్లిష్టమైన సామాజిక, ఆర్థిక, చట్టపరమైన గందరగోళాలను అందిస్తుంది. విరుద్ధమైన అభిప్రాయలతో ఆజ్యం పోసి, భారతదేశంలో వలసలు, పౌరసత్వం అనే అంశం సార్వభౌమాధికారం, జాతీయ గుర్తింపు, మానవతా వాదం చుట్టూ వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన పార్సీ, క్రైస్తవ వర్గాలకు చెందిన వలసదారులకు భారత పౌరసత్వం కల్పించే ప్రతిపాదిన చట్టం, ఈ దేశాల ఉండి పీడించబడుతున్న మైనారిటీలను రక్షించే లక్ష్యంతో రూపొందించబడింది. వారికి ఆశ్రయం మాత్రమే కాకుండా చివరికి పౌరసత్వానికి మార్గం కూడా అందిస్తుంది.


సిఎఎ భారతదేశ సార్వభౌమాధికార వనితీరును ప్రతిబింబిస్తుంది. భారత పార్లమెంటుకు ఎవరు పౌరులు ఉండాలనే దానిపై పూర్తి అధికార పరిధి ఉంది. అయినప్పటికీ, ఈ కమ్యూనిటీల నుండి ప్రజలు తమ స్వదేశాలను విడిచి పెట్టి పారిపోయేలా చేసే భయంకరమైన పరిస్థితుల వాస్తవ కథను కూడా ఇది తద్వారా గుర్తిస్తుంది. ఈ వలసదా రులకు పౌరసత్వం ప్రధానం చేయడం ద్వారా, వారిపై ఎలాంటి చట్టపరమైన లేదా ప్రజాస్వామ్య పక్షపాతం లేని వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తుంది. అంతేకాకుండా, ఈ చట్టం ఇప్పటికే ఉన్న హక్కులకు భంగం కలిగించదు లేదా భారతీయ పౌరులలో ఎవరికైనా చట్ట పరమైన ప్రజాస్వామ్య, లేదా లౌకిక హక్కులను ప్రభావితం చేయదు. భారతదేశంలో పౌరసత్వం పొందేందుకు, మతా నికి చెందిన విదేశీయులు ఇప్పటికే చట్టబద్ధంగా భార తదేశానికి ప్రయాణించవచ్చు లేదా వలస వెళ్లవచ్చు, భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రస్తుత పరిస్థితులను సంతృప్తి పరచినట్లయితే పౌరులుగా మారవచ్చు.

ఈ చట్టం సంభావ్య వలసదారుల మధ్య తేడాను చూపుతుంది. ఈ ప్రక్రియ చట్టనిబంధనలను 'అర్థమైన భేదం'గా సూచిస్తుంది. పౌరసత్వం కోసం ఈ సంఘాల ఎంపిక ప్రక్రియ వారి స్వంత దేశాలలోని దేశ-మతాల నుండి వేరుగా ఉన్న వారి విభిన్న మతాల కారణంగా, అర్ధత కలిగిన హింసపై ఆధారపడి ఉంటుంది. ఈ అర్థమయ్యే భేదం చట్టం వెనుక ఉద్దేశ్యం ఏకపక్షంగా కాకుండా దృష్టి కేంద్రీక రించబడిందని నిర్ధారిస్తుంది. తద్వారా చట్టాలను రాజ్యాంగం లోని ఆర్టికల్ 14కు అనుగుణంగా చట్టం చేయడం, చట్టాలకు ఏ సమాన రక్షణ కల్పించడం జరిగింది. సంద ర్భోచిత వాస్తవాల చట్టం యొక్క ఉనికిని మరింత సమర్థి స్తాయి. సరిహద్దు దాటి, రాష్ట్ర సంస్థలు, జనాభా లక్ష ణాలు, భౌగోళిక రాజకీయ కారకాలు ఈ హింసించబడిన వర్గాలకు భారతదేశం అత్యంత సాధ్యమయ్యే ఆశ్రయం ఉన్నట్లు ప్రకృతి దృశ్యాన్ని చెక్కాయి. అందువలన, చట్టం దాని శాసన అవతారంలో మానవత్వం యొక్క భావాన్ని తెస్తుంది. అయితే, ఇది మతతంత్ర సంఘర్షణ, రాజకీయ ఉద్యమాలు రోహింగ్యా సంఘానికి సంబంధించిన సమ స్యల వంటి ఇతర అంశాలు ప్రత్యేక పారామితులను కలిగి ఉంటాయి, ప్రత్యేకపాలనలో పరిష్కరించబడతాయి. చెల్లు బాటు అయ్యే పేలవతో భారతదేశంలో నివసిస్తున్న నిర్దిష్ట దేశాలలోని మెజారిటీ కమ్యూనిటీల నుండి పౌరులు ఉన్నారని, వారు ప్రస్తుత చట్టాల ప్రకారం పౌరసత్వానికి బాగా అర్హులని కూడా గమనించాలి. పెరుగుతున్న ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన ప్రపంచంలో, భారతదేశం యొక్క సిఎఎ జాతీయ చట్టం, అంతర్జాతీయ బాధ్యతలు ఎలా ముడిపడి ఉన్నాయో వివరిస్తుంది. ఆజాదీవేతను గుర్తైన మతపరమైన మైనార్టీలకు ఆశ్రయం, కొత్త జీవితానికి అవకాశం కల్పిస్తూ లౌకికవాదం, మానవతా సూత్రాలకు భారతదేశ వలస విధానంలో ఒక ముఖ్యమైన మైలురాయి. వారి మత విశ్వాసాల కారణంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో భారతదేశం యొక్క నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలువరిస్తుంది. ఈ విషయంలో, భారతదేశ సిఎఎ ప్రారంభించిన ప్రయాణం సమతుల్యంగా విజయవంతమవుతుంది. అది పరిపాలనా దక్షత, శాసన చతురత, నిజమైన సానుభూతి యొక్క దారాలను నిజమైన బహుళ సాంస్కృతిక, లౌకిక సమాజం యొక్క ఆశాజనక వస్త్రంలో నేయగల క్లిష్టత కనుగొన్నప్పుడు మాత్రమే ఈ సమగ్రమైన విధానంలో, వలసలు, పౌరసత్వానికి సంబంధించిన సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో భారతదేశం అంతర్జాతీయ ప్రమాణాలను సమర్థవంతంగా మార్గ నిర్దేశం చేయవచ్చు.

-అల్తాఫ్ మీర్, పిహెచ్‌డి స్కాలర్, జామియా మిలియా ఇస్లామియా

### అమితాబ్ సినిమా మూడుసార్లు చూశా: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, మార్చి 19:** ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ ఎప్పటికీ తన 'ఫేవ‌రెట్' అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. 'న్యూస్ 18' నిర్వహిం స్తోన్న రైజింగ్ భారత్ సమ్మిట్ 2024 లో ఇలా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల గురించే కాకుండా తన ఇష్టాలను వెల్లడించారు. ఈ సమ్మిట్ వ్యాఖ్యాతా కొందరు బాలీవుడ్ నటీనటుల ఫొటోలను గడ్కరీకి చూపించారు. వాటిలో రణబీర్ కపూర్, రణ్‌వీర్‌సింగ్, విక్రాంత్ మస్సే, ఆలియా భట్, కియారా అద్వానీ, తాప్సీతో సహ పలువురు తారల చిత్రాలున్నాయి. 'వీరిలో మీరు అభిమానించే నటీనటులు ఎవరు?' అని ప్రశ్నించారు. 'వీరి అందరి యాక్టింగ్ నచ్చుతుంది. కానీ అమితాబ్ బచ్చన్ ఎప్పటికీ నా ఫేవరెట్ హీరో. మేమంతా ఒక తరానికి చెందిన వాళ్లం. నేను అమితాబ్ ట్రెండ్ ఫాలో అయ్యేవాడిని. జంజీర్ చిత్రాన్ని మూడుసార్లు చూశా నని ఓ సందర్భంలో ఆయన చెప్పారు. మరో చిత్రం ఆనంద్‌ను మూడు నాలుగుసార్లు చూశారు. ఆయన యాక్షన్ చిత్రాలంటే నాకు ఇష్టం' అని మంత్రి సరదాగా సంభాషించారు.



ఈ సందర్భంగా తాను తగిన పార్టీలో లేనంటూ విపక్షాలు చేసే విమర్శలపై తనదైన శైలిలో స్పందించారు. 'నాలాంటి వ్యక్తి బిజెపి తగరని చేస్తోన్న వ్యాఖ్యలు పూర్తిగా తప్పు. పార్టీ, నేను రెండూ సరైనవే. ఆర్‌ఎస్‌ఎస్‌తో నాకు అనుబంధం ఉంది. ఒక విద్యార్థి నాయ కుడిగా నా రాజకీయ జీవితం ప్రారం భమైంది. ఈరోజు మీరు నాలో చూస్తున్న మంచి ఆర్‌ఎస్‌ఎస్ నుంచి నేర్చుకున్నదే' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు.

### ఎనిమిది మందిని కేబినెట్‌లోకి తీసుకున్న హర్యానా కొత్త సిఎం



**ఛండీఘర్, మార్చి 19:** హర్యానా కొత్త ముఖ్యమంత్రి నాయబ్ సైనీ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మొత్తం ఎనిమిది మంది మంత్రులుగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. వీరికాకుండా సైనీతోపాటు ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వీరందరిచేత ప్రమాణం చేయించారు. హిసార్ ఎమ్మెల్యే కమల్ గుప్తా కేబినెట్‌మంత్రిగా ప్రమాణం చేశారు. గుప్తా సంస్కృతంలో ప్రమా ణం చేసారు. ఖట్టర్ మంత్రివర్గంలో కూడా ఆయన కొనసాగారు. ఆ తర్వాత బద్‌ఖల్ ఎమ్మెల్యే సీమా త్రిఖా, పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహిపాల్ ధండా, అంబాలా నగర ఎమ్మెల్యే అసీమ్ గోయెల్, నంగల్ చౌదరి, అభేసింగ్ యాదవ్, ఛానెసర్ ఎమ్మెల్యే సుభాష్ సుధ, భవానికేర ఎమ్మెల్యే బిషంబర్‌సింగ్ బాల్మీకి, సోహ్నా ఎమ్మెల్యే సంజయ్‌సింగ్‌లు సహాయ స్వతంత్ర మంత్రులుగా ప్రమాణం చేసారు. ఈకార్యక్రమంలో మాజీసిఎం మనోహర్‌లాల్‌ఖట్టర్ కూడా పాల్గొన్నారు.

### జెఎంఎంకు సీతా సొరేన్ షాక్...
### ఎమ్మెల్యే పదవికి రాజీనామా, బిజెపిలో చేరిక



**రాంచీ, మార్చి 19:** జార్ఖండ్ జేఎంఎం గట్టి షాక్ తగిలింది. జెఎంఎం అధినేత శిబుసొరెన్ పెద్ద కోడలు, జెఎంఎం నేత సీతా సొరేన్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆ వెంటనే భారతీయ జనతా పార్టీలో చేరారు. గత 14 ఏండ్లుగా తాను జెఎంఎంలో పనిచేస్తున్న తనకు గౌరవం దగ్గదని సీతా సొరెన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షుడు జేపీనడ్డా, హోంమంత్రి అమిత్‌షాల మీద ఉన్న నమ్మకంతో తాను బిజెపిలో చేరుతున్నానన్నారు. కాగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికలైన సీతా సొరెన్ మాజీ సీఎంహేమంత సొరెన్ అన్న దుర్గాసొరెన్ సతీమణి, ఈయన 2009లో మరణించారు. తన భర్త మరణానంతరం తనను, తన కుటుంబాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రాజీనామా లేఖలో సీతా సొరెన్ పేర్కొ న్నారు. పార్టీ సభ్యులు, కుటుంబం తమను వేరుచేసే విధంగా వ్యవహరించడం తను తీవ్రంగా కలిచివేసిందని, తాను సహనంతో ఉన్నప్పటికీ తన భర్త విడిచి పెట్టిన ఆశయాలను తీసుకెళ్లడంతో పార్టీ చొరవ చూపడంలేదని ఆరోపించారు.

### లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బిజెపి, అకాలీదళ్



**చండీఘర్, మార్చి 19:** రానున్న లోక్‌సభ ఎన్నికలకు పంజాబ్‌లో బీజేపీ, శిరోమణి అకాలీదళ్ చేతులు కలుపనున్నాయి. ఈ పార్టీల మధ్య చర్చలు ఊపందుకు న్నాయి. పంజాబ్‌లోని 13స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనుంది. పంజాబ్‌లో బీజేపీ, ఎస్ఏడీ మధ్య పొత్తుపై చర్చలు జరుగుతున్నాయిని బీజేపీ సీనియర్‌నేత, పార్టీ ప్రతినిధి ఎస్ఎస్ చన్నీ తెలిపారు. ఇరుపార్టీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. మార్చి 22న అకాలీదళ్ కోర్ కమిటీ భేటి జరుగ నుంది. పొత్తుపై అకాలీదళ్ నిర్ణయం అనంతరం బీజేపీ, ఎస్ఏడీ మధ్య లాంఛన ప్రాయంగా చర్చలు సాగుతాయని, ఆపై పొత్తు ఖరారు అవుతుందని చన్నీ చెప్పారు. పొత్తుపై తుదినిర్ణయం బీజేపీ అధిష్టానం తీసుకుంటుందన్నారు. ఇక తమ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఎన్నికల పొత్తులు సహా అన్ని అంశాలపై చర్చిస్తామని అకాలీదళ్ సీనియర్ నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దల్జిత్ సింగ్ చీమా తెలిపారు. భావ సారుప్యత కలిగిన పార్టీ ఎన్నికల పొత్తు ఉండే అవకాశం ఉందని పొత్తుపై చీమా సానుకూల సంకేతాలు పంపారు.

# ఎన్డీయేనుంచి వైదొలిగిన పశుపతిపరాస్

### కేంద్రమంత్రి పదవికి రాజీనామా
### సొంతంగా పోటీచేసేందుకు ఆరెల్జేపీ నిర్ణయం

**న్యూఢిల్లీ, మార్చి 19:** కేంద్ర మంత్రి పసుపతిపరాస్ తన రాజీనామాను ప్రకటించారు. అంతేకాకుండా ఎన్డీయే కూటమినుంచి తన రాష్ట్రీయ లోక్‌జనశక్తి పార్టీ తప్పుకుంటున్నదని ప్రకటించారు. బిజెపి తన మేనల్లుడు చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్జేపీతో సీట్ల పొత్తు కుదుర్చుకున్నందున కినుకువహించిన ఆయన మంత్రి పదవికి, పార్టీ ఎన్డీయేకు మద్దతును కూడా ఉపసంహరించారు. బీహార్‌లో వచ్చేనెల జరిగే లోక్‌సభ ఎన్నికలకు గాను బిజెపిఎల్జేపీ, జెడియుల మధ్య సీట్ల ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ పొత్తుల వ్యవహారంలో పరాస్ పార్టీని బిజెపి పూర్తిగా పక్కనపెట్టింది. ఆరెల్జేపీకి ఒక్కసీటును కూడా ఇవ్వలేదు. పాశ్వాన్ ఎల్జేపీకి మాత్రం ఐదు సీట్లుకేటాయించారు. వీటితో పాటు హాజీపూర్ నియోజకవర్గం కూడా ఎల్జేపీకే కేటాయించింది. ఎన్డీయే కూటమి ఏల్జేపీతో జరిగిన డీల్‌ను ప్రకటించింది. తమను పూర్తిగా పక్కనపెట్టిందని అందువల్లనే తానున రాజీనామా చేసానని, మంత్రిగా రాజీనామాతోపాటు తమ పార్టీ ఎన్డీయేతో కూడా తెగతెంపులు చేసుకుందని ప్రకటించారు. ఎన్డీయేనుంచి వైదొలిగిన పరాస్ అటు ఆర్జేడి కాంగ్రెస్‌లతో కూడిన రాష్ట్ర కూటమితోకానీ, జాతీయ స్థాయిలో ఇండియా కూటమితోకానీ ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరపలేదని తెలుస్తోంది. అయితే హాజీపూర్ స్థానంలో ఆరెల్జేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. ఆర్ఎల్‌జెపికి ఐదుగురు ఎంపిలున్నారు. వీరంతా ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉందని అందువల్లనే ఎన్డీయేనుంచి బైటికి వచ్చేసామన్నారు. పరాస్ హాజీపూర్ స్థానంనుంచే గత ఎన్నికల్లో ఎన్నికయ్యారు. తర్వాత పార్టీలో చీలిక రావడంతో ఆయన ఎన్డీయేవైపు మొగ్గుచూపించడం, అసెంబ్లీ ఎన్నికల్లో జెడియుకు గట్టిషాక్ ఇవ్వడంతో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ముందుండి సీట్లను సర్దుబాటుచేయడం వంటివి జరిగాయి. దీనితో చిరాగ్‌పాశ్వాన్ తిరిగి ఎన్డీయే గూటికి వెళ్లారు. దివంగత కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ హాజీపూర్ స్థానంనుంచి ఎనిమిదిసార్లు ఎంపిగా ఎన్నికయ్యారు. ఈస్థానంలో బిజెపి ఎప్పుడూ ఒక్కసారి కూడా గెలిచిందిలేదు. అయితే ఈసారి బిజెపి చిరాగ్ ఎల్జేపీకే ప్రాధాన్యతనిచ్చి చిరాగ్‌కు ఆకుల ఓట్లపై మంచి పట్టు ఉన్నట్లు గుర్తించింది. పాశ్వాన్ వర్గీయులకు బీహార్‌లో ఆరుశాతం ఓటింగ్ జనాభా ఉంది. లోక్‌సభ స్థాయిలో పొత్తులు జరిగినా ఇప్పటికీ ఎల్జేపీ, జెడియులమధ్య సఖ్యత ఉన్నట్లు కనిపించడంలేదు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం కలగడానికి ఎల్జేపీయే కారణమని జెడియు సీఎం నితీష్ ఇప్పటికీ భావిస్తారు. జెడియు 115 స్థానాల్లోపోటీచేస్తే 43 మాత్రమే గెలిచింది. ఈ చీలికను బిజెపి స్వాగతించి పరాస్‌కు కేంద్రమంత్రి పదవి ఇచ్చింది. అయితే జూనియర్ పాశ్వాన్ రాష్ట్రఎన్నికల్లో సొంతంగా పోటీచేసి రెండుపార్టీల ఓట్లను గణనీయంగా చీల్చారు. అయితే తన ఓటు బ్యాంకును జెడియుకు కాకుండా బిజెపివైపు వెళ్లేటట్లు చేయడంతో రెట్టింపుస్థానాలు గెలిచింది.



ఈసారి కూడా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సగానికిపైగా సీట్లలో పోటీచేస్తోంది. మొత్తం 40స్థానాల్లో బిజెపి 17, జెడియు 16, చిరాగ్ పాశ్వాన్ ఐదు స్థానాల్లోను మాజీ సీఎం మాంజి ఒకటి మరో చిన్నపార్టీకి ఒక స్థానం చొప్పున కేటాయించారు. గత ఎన్నికల్లో కిషన్‌గంజ్ స్థానం కాంగ్రెస్‌కు వెళ్లింది.

# 'బరువు ఉన్నామని విమానం నుంచి దించేశారు'

**లండన్, మార్చి 19:** విమాన ప్రయాణం సందర్భంగా ఇద్దరు మహిళలకు ఊహించని పరిణామం ఎదురైంది. అధిక బరువు ఉన్నారనే నెపంతో వారిని కిందకు దించేసిన ఘటన 'ఎయిర్ న్యూజిలాండ్'లో చోటుచేసుకుంది. మార్చి 8న జరిగిన ఈ వ్యవహారంపై స్పందించిన సదరు విమానయాన సంస్థ, ఇద్దరు మహిళలకు క్షమాపణలు చెబుతున్నట్లు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, ఏంజెల్ హార్డింగ్ అనే మహిళ స్నేహితురాలితో కలిసి నేపియర్ నుంచి ఆక్లాండ్‌కు బయలుదేరారు. విమానం రన్‌వేపైకి చేరుకున్న సమయంలో అటెండెంట్ వచ్చి సీట్ ఆర్మ్‌రెస్ట్‌ను కిందకు దించేందుకు ప్రయత్నించింది. ఎందుకని వారు ప్రశ్నించగా, సరైన స్థితిలో కూర్చునేంత వరకు విమానం టేకాఫ్ చేయబోనని పైలట్ చెప్పినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో అటెండెంట్ అమర్యాదకంగా, దురుసుగా వ్యవహరించిందని బాధిత మహిళ ఆవేదన వ్యక్తంచేశారు. విమానం కదులుతున్నందున కేటాయించిన సీట్లలో కూర్చోబెట్టాలని వారిని కోరడంతో సిబ్బంది తమను కిందకు దించేస్తామని బెదిరించినట్లు చెప్పారు. ఈ పరిణామంతో షాక్‌కు గురయ్యామని బాధిత మహిళ వాపోయారు. ఈ వివాదంతో విమానం తిరిగి బోర్డింగ్ ప్రదేశానికి వచ్చింది. 'అసౌకర్యం' కారణంగా ప్రయాణికులంతా కిందకు దిగిపోవాలని సిబ్బంది కోరారు. తిరిగి వారిని ఎక్కించుకొనే వేళ బాధిత మహిళలను మాత్రం విమానంలోకి అనుమతించలేదు. ఎందుకని ప్రశ్నిస్తే, ఒక్కొక్కరు రెండు సీట్లు బుక్ చేసుకోవాలని సూచించారు. కారణంగా స్పష్టంగా చెప్పనప్పటికీ, తమ శరీర ఆకృతి, అధిక బరువు కారణంగానే తమను దించేశారని అర్థమైనట్లు సదరు మహిళ వాపోయారు. ఇలాంటి అవమానకర పరిస్థితి మరెవ్వరికీ ఎదురు కాకూడదన్నారు.

ఈ విషయంపై బాధితులు ఫిర్యాదు చేయడంతో సదరు విమానయాన సంస్థ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వారి టిక్కెట్ డబ్బులు వాపస్ చేయడంతో పాటు ఆ రోజు స్థానికంగా బస కల్పించినట్లు వెల్లడించింది. వారిద్దరికీ ఎదురైన చేదు ఘటనకు క్షమాపణలు చెప్పింది. ప్రయాణికులతో హుందాగా నడు చుకునేందుకు తమ సంస్థ కట్టుబడి ఉం దని తెలిపింది.

# హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ: ఇజ్రాయెల్ దాడిలో టాప్ కమాండర్ హతం

**వాషింగ్టన్, మార్చి 19:** హమాస్ అంతమే లక్ష్యంగా తీవ్ర దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ సైన్యం కీలక పురోగతి సాధించింది. గతవారం జరిపిన దాడుల్లో హమాస్ నంబర్ 3 కమాండర్ మార్వాన్ ఇస్సా హతమయ్యాడు. ఈ విషయాన్ని అమెరికా నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జేక్ సలివన్ ప్రకటించారు. హమాస్ మిలిటరీ డిప్యూటీ కమాండర్ అయిన ఇస్సా సెంట్రల్ గాజాలో జరిపిన ఇజ్రాయెల్ జరిపిన ఎయిర్‌స్ట్రైక్‌లో మరణించినట్లు అమెరికా పేర్కొంది. హమాస్‌పై పోరులో ఇజ్రాయెల్ కీలక పురోగతి సాధించింది. మిలిటెంట్ల కీలక బెటాలియన్‌లను విచ్ఛిన్నం చేయడమే కాకుండా టాప్ కమాండర్లతో సహా వేలమంది ఫైటర్లను ఇజ్రాయెల్ హతమార్చింది. గతవారం ఐడిఎఫ్ దాడుల్లో హమాస్ గ్రూప్ మూడో ర్యాంక్ కమాండర్ మార్వాన్ ఇస్సా హతమయ్యాడు. మిగతా టాప్ కమాండర్లు టన్నెల్స్‌లో దాక్కున్నారు అని జేక్ పేర్కొన్నారు. గత 5 నెలలుగా కొనసాగుతున్న దాడుల్లో హమాస్ టాప్ కమాండర్ మృతి చెందడం ఇజ్రాయెల్ అతిపెద్ద విజయంగా భావిస్తున్నారు. హమాస్ మిలిటరీ అధిపతి మహమ్మద్ దీఫ్ డిప్యూటీగా ఇస్సాను పేర్కొంటారు. మిలిటరీ కార్యకలాపాల్లో ఇస్సా చాలా చురుకుగా ఉండేవాడని, అక్టోబర్ 7 నాటి మారణకాండలో కీలకపాత్ర పోషించాడని ఇజ్రాయెల్ భావిస్తోంది. సెంట్రల్ గాజాలోని ఒక భూగర్భ సొరంగంలో దాక్కున్న ఇస్సా లక్ష్యంగా మార్చి 11న ఎయిర్ స్ట్రైక్ చేసినట్లు ఇజ్రాయెల్ దళాలు పేర్కొన్నాయి. అయితే ఈ దాడుల్లో మృతిచెందింది ఇస్సా నా? కాదా? అనే వివరాలు తెలియాల్సి ఉందని ఐడిఎఫ్ అధికార ప్రతినిధి రేర్ అడ్మిరల్ డానియేల్ హగరీ పేర్కొన్నారు. ఈ దాడికి సంబంధించి ఇంకా పరిశోధిస్తున్నట్లు పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయన్నారు. కాగా, అతడు మృతి చెందినట్లు అమెరికా ప్రకటించడం గమనార్హం. గాజాలో కాల్పుల విరమణ, మానవతా సాయం విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వైఖరి కారణంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఎడముఖం పెడముఖంగా ఉన్న విషయం తెలిసిందే. దాదాపు నెల తర్వాత సోమవారం ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. రఫాలో శరణార్థుల విషయమై మాట్లాడినట్లు తెలుస్తోంది. రోజురోజుకు గాజాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో రఫాలో యుద్ధప్రణాళికల కోసం సీనియర్ అధికారులు బృందాన్ని అమెరికాకు పంపించడానికి నెతన్యాహు అంగీకరించినట్లు జేక్ సలివన్ తెలిపారు.



### బిజెపిలో చేరిన తరన్‌జిత్ సింగ్ సంధూ



**న్యూఢిల్లీ, మార్చి19:** గతంలో అమెరికాకు భారతీయ అంబాసిడర్‌గా చేసిన తరన్‌జిత్ సింగ్ సంధూ ఇవాళ బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఆ పార్టీ తరఫున పంజాబ్‌లోని అమృత్‌సర్‌నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన కార్యదర్శులు వినోద్ తవడే, తరుణ్‌చుగ్ సమక్షంలో సంధూ పార్టీలో చేరారు. అమెరికా, భారత్ మధ్య బంధం బలోపేతం అయ్యిందని సంధూ తెలిపారు. రెండు దేశాల మధ్య అభివృద్ధిపై ఫోకస్ చేశామని, సెమీకండక్టర్ పరిశ్రమలో ఇంకా వృద్ధి సాధిం చాల్సి ఉందన్నారు. తన రాజకీయ ఇన్నింగ్స్‌కు అవకాశమిచ్చిన ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

### తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో.. రామ్‌దేవ్‌బాబాకు సుప్రీంకోర్టు సమన్లు



**న్యూఢిల్లీ, మార్చి 19:** యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు మంగళవారం సుప్రీం కోర్టు సమన్లు జారీచేసింది. పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయనతో పాటు మేనే జింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టిం చే ప్రకటనల కేసులో ధిక్కార పిటిషన్‌పై సమాధానం ఇవ్వకపోవడంతో ఈ సమన్లు ఇచ్చింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సం స్థను మందలించింది. తమ ఉత్పత్తులు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తా యంటూ 'అసత్య', 'తప్పుదోవ' పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అయితే ఆ హామీని ఉల్లంఘించడంపై గత నెల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపా లంటూ రామ్‌దేవ్ బాబాకు, ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీచేసింది.

## బిజెపి విస్తరణకు మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్ ఎంతో కృషి

### ప్రధాని నరేంద్రమోడీ భావోద్వేగం

**చెన్నై, మార్చి 19:** లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్రమోడీ దక్షిణ భారతదేశంపై దృష్టి సారించారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి తమిళనాడు తన మద్దతు గట్టిగా ప్రకటించిందని మోడీ మంగళవారం ప్రకటించారు. తమిళనాడులోని సేలంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఏప్రిల్ 19న ప్రతి ఒక్క ఓటు బిజెపి, ఎన్‌డిఎకు వేయాలని తమిళనాడు నిర్ణయించింది. తమిళనాడులో బిజెపికి ప్రజలు ఇస్తున్న మద్దతు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ మద్దతు ప్రతిపక్ష పార్టీలకు నిద్రలేకుండా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షుడు దివంగత కెఎన్ లక్ష్మణన్ రాష్ట్రంలో బిజెపి విస్తరణకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నప్పుడు ప్రధాని ఉద్వేగానికి లోనయ్యారు. బిజెపి ప్రధాన కార్యదర్శి ఆడిటర్ వి.రమేష్‌ను గుర్తుచేసుకున్నారు. పిఎంకెతో సీట్ల పంపకాల ఒప్పందం తరువాత ఎన్‌డిఎకు కొత్త శక్తి వచ్చిందని మోడీ అన్నారు. ఏప్రిల్ 19న జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులోని డాక్టర్ ఎస్ రామదాస్ నేతృత్వంలోని పిఎంకెతో అంతకుముందు రోజు బిజెపి సీట్ల భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ప్రాంతీయ పార్టీకి 10 కేటాయించడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కెఅన్నామలై, పిఎంకె వ్యవస్థాపకుడు రామదాస్‌లు తైలాపురంలోని ఆయన నివాసంలో ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా ఈ ఒప్పందం అధికారికంగా జరిగింది.



# 'మీవాళ్లు క్షేమంగా ఉన్నారు..త్వరలో తిరిగొస్తారు'

### బల్గేరియా అధ్యక్షుడికి మోడీ జవాబు

**న్యూఢిల్లీ, మార్చి 19:** సోమాలియా సముద్రపు దొంగల చేతిలో హైజాక్‌కు గురైన ఓ వాణిజ్య ఒడను భారత నౌకాదళం రక్షించడంతో బల్గేరియా అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలియచేశారు. మాల్టా పతాకంపై వెళుతున్న నౌకను సముద్రపు దొంగలు గతేడాది డిసెంబరులో హైజాక్ చేశారు. ఇతర దేశాల ఓడలను దోచుకునేందుకు దానిని మదర్‌షిప్‌గా ఉపయోగించే ప్రమాదం ఉందని భారత నేవీ గుర్తించింది. దానిని విడిపించేందుకు ఐఎన్ఎస్ కోల్‌కతా, ఐఎన్ఎస్ సుభద్రలతోపాటు సీ గార్డియన్ డ్రోన్లను మోహరించింది. ఆపరేషన్‌లో భాగంగా మన తీరానికి దాదాపు 2600 కిలోమీటర్ల దూరంలో వాయుసేన తన 'సి-17' రవాణా విమానం ద్వారా రెండు చిన్నపాటి యుద్ధ బోట్లను కచ్చితమైన ప్రదేశంలో జారవిడిచింది. మార్కోస్ కమాండోలూ కిందికి దిగి, దొంగల ఆటకట్టించారు. మొత్తం 17 మంది బందీలను విడిపించి 35 మంది సముద్రపు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. నౌక సిబ్బందిలో ఏడుగురు బల్గేరియా జాతీయులు ఉన్నారు. దీనిపై ఇప్పటికే ఆ దేశ విదేశాంగ మంత్రి మారియా గాబ్రియెల్ కృతజ్ఞతలు చెప్పగా, తాజాగా అధ్యక్షుడు రుమెన్ రాదేవ్ స్పందించారు. 'భారత నేవీ సాహసోపేత రెస్క్యూ ఆపరేషన్ విషయంలో ప్రధాని మోడీకి కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. 'ఏడుగురు బల్గేరియా జాతీయులు సురక్షితంగా ఉన్నారు. త్వరలో తిరిగి స్వదేశానికి చేరుకుంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు, హైజాకింగ్ వంటి చర్యల కట్టడికి మేం కట్టుబడి ఉన్నాం' అని మోడీ సమాధానం ఇచ్చారు. ఇప్పటికే 'స్నేహితులు ఉన్నది అందుకే కదా' అని మన విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా బల్గేరియాకు భరోసానిచ్చిన విషయం విదితమే.

# లిక్కర్ పాలసీ కేసు: రూ.100 కోట్ల చెల్లింపులపై ఇడి ప్రకటన

### అక్రమంగా ఒక్క రూపాయీ లేదన్న ఆప్

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఢిల్లీ మద్యం విధానంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తోందని దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ బిజెపి పొలిటికల్ వింగ్‌లా పనిచేస్తోందని మండిపడింది. 2021,22 ఢిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారతరాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా తదితరులు కుట్రపన్నారని ఇడి తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు ప్రతిఫలంగా ఆ పార్టీనేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో కవిత భాగస్వామి అయ్యారని పేర్కొంది. ఈ సందర్భంగా ఆప్ నేతలు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్ అరెస్ట్ విషయాన్ని ఇందులో పేర్కొంది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. గతంలోనూ ఇడి ఇలాంటి అవాస్తవ ప్రకటనలు విడుదల చేసింది. ఈ కేసులో 500లకు పైగా సోదాలు జరిపినా వేలమంది సాక్ష్యులను విచారించినా దర్యాప్తు సంస్థలకు అక్రమంగా ఉన్నట్లు నిరూపించేలా ఒక్క రూపాయి కూడా లభించలేదు. చిన్న సాక్ష్యాన్ని కూడా రికవరీ చేయలేదు. అందుకే విసుగెత్తిపోయి ఇలాంటి ఆరోపణలు చేస్తోంది. తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఒక్క కొత్త విషయం లేదు. ఇవన్నీ చూస్తుంటే కేసులో తటస్థ దర్యాప్తు విధానాన్ని వదిలేసి బిజెపికి పొలిటికల్ వింగ్‌గా ఇడి పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది. ఎన్నికల ముందు కేజ్రీవాల్, మనీష్‌సి సోడియా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు అని ఆ పార్టీ మండిపడింది.

# ఎన్నిసార్లు వాదించినా వాస్తవాలు మారవు

### చైనాకు భారత్ కౌంటర్



**న్యూఢిల్లీ, మార్చి 19:** అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా మొండి వాదనలు మానడం లేదు. దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) తమ భూభాగంలోని దేనని ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ ఇటీవల వ్యాఖ్యానించారు. దీన్ని భారత్ తాజాగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లె వేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్ మరో సారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను చైనా 'జాంగ్నాన్'గా పేర్కొంటోంది. 'అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా రక్షణ శాఖ ప్రతినిధి చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను గమనించాం. ఈ వ్యవహారంలో నిరాధార వాదనలను పునరావృతం చేయడం ద్వారా..అవి వాస్తవాలుగా మారిపోవు. ఆ ప్రాంతం ఎల్లప్పుడూ మా దేశంలో అంతర్భాగం. మా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారు' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బల గాలను, సామాగ్రి సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల ప్రారంభించారు. అయితే.. అది తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు.. సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని బీజింగ్ ఇటీవల నోరు పారేసుకుంది. డ్రాగన్ సైన్యం సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేసింది. రెండు సందర్భాల్లోనూ భారత్ విదేశాంగ శాఖ దీటుగా బదులిచ్చింది.

### షాప్ కీపర్‌పై దాడిని నిరసిస్తూ ఆందోళన: బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య అరెస్టు

**బెంగళూరు, మార్చి 19:** కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువ నాయకుడు, బీజేపీ ఎంపీ తెజస్వి సూర్యను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని సిద్ధన్న లేఅవుట్‌లో మొబైల్ దుకాణం నిర్వహిస్తున్న ముకేశ్ అనే యువకుడిపై ఓ వర్గానికి చెందిన యువకులు దాడికి పాల్పడ్డారు. దుకాణంలోని లౌడ్ స్పీకర్లలో హనుమాన్ చాలీసా పెట్టుకున్నాడనే కారణంతో అతడిని తీవ్రంగా కొట్టారు. కర్ణాటక రాష్ట్రానికి ఈ ఘటనను నిరసిస్తూ సిద్ధన్న లే అవుట్‌లో పెద్ద ఎత్తున్న ఆందోళనలు జరిగాయి. ఈ ఆందోళనల్లో ముకేశ్‌కు మద్దతుగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య కూడా పాల్గొన్నారు. ముకేశ్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళన కారులను కంట్రోల్ చేసే క్రమంలో పోలీసులు తేజస్వి సూర్యను అదుపులోకి తీసుకున్నారు.

20-3pg6exHMNWJQE.qxd:20-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# ఆరు ఎమ్మెల్యే స్థానాలిచ్చిన పార్టీకే మా మద్దతు: స్పష్టం చేసిన చేనేత సామాజిక వర్గ నేతలు



మీడియాతో మాట్లాడుతున్న చేనేత సామాజికవర్గ నేతలు

**విజయవాడ, మార్చి 19, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో తమ సామాజిక వర్గానికి కనీసం 6 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించిన పార్టీకే తాము సంపూర్ణమద్ధతు తెలుపుతామని చేనేత సామాజికవర్గానికి చెందిన ఆల్ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నేతలు స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడలో వారు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు, మునిసిపల్ మాజీ చైర్మన్ బండారు ఆనంద ప్రసాద్, ఏఐడబ్ల్యుఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఇనమాల శివరాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఏఐడబ్ల్యుఎఫ్ జాతీయ గౌరవాధ్యలు నక్కిన చిన వెంకట్రాయుడు తదితర నేతలు మాట్లాడుతూ ప్రపంచంలోని సమస్త మానవాళికి కట్టుబట్టనిచ్చిన తమ జాతి భారత జాతీయ జెండా చిహ్నాంగా వున్న తమ చేనేతల సమస్యలు అసెంబ్లీలో పార్లమెంటులోనూ ప్రస్తావించేవారు లేకపోవటంతో తాము రాజకీయంగా ఎంతో వెనుకబాటుకు గురవటం ఆందోళన కలిగించే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన రాష్ట్రంలోని 11 నియోజకవర్గాల్లో కనీసం తమకు 6 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. వైసిపి 2, టిడిపి 1 కేటాయించారని, కనీసం 6 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలను తమ చేనేత వర్గానికి కేటాయిస్తే వారికి మద్ధతు పలుకుతామన్నారు. భారత ప్రధాని మోడీ, జనసేన పవన్కళ్యాణ్లు కనీసం ఒక్క సీటు కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. 70వేల ఓట్లున్న చీరాల, 50వేల ఓట్లున్న మంగళగిరి నియోజకవర్గాల్లో తమకు కాకుండా వేరేసామాజిక వర్గానికి టికెట్ ఇవ్వడాన్ని తప్పుపట్టారు. రాజమండ్రి, హిందూపూర్, కర్నూల్ వంటి 3 పార్లమెంట్ స్థానాల్లో 2 ఎంపి సీట్లు, చీరాల, మంగళగిరి, వెంకటగిరి, మదనపల్లి, ప్రొద్దుటూరు, ధర్మవరం, పుట్టపర్తి, ఎమ్మిగనూరు, రాజమండ్రి రూరల్, గాజువాక, విశాఖ సౌత్ వంటి 11 సీట్లులో కనీసం 6 సీట్లు తమకు కేటాయించాలని, అలాగే చేనేత ల సమస్యలపై అవగాహన వున్నవారికే చేనేత మంత్రిత్వశాఖ కు మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదరి శ్ర మరియు ఏఐడబ్ల్యుఎఫ్ జాతీయకార్యవర్గ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏపి కర్ణభక్త సంక్షేమ సంఘం రాజకీయ విభాగ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు వాసా పల్లవరాజు, భావసార క్షత్రియసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి మోహన్ లక్ష్మాజిరావు, గుడిమెట్ల శివయ్య, అల్లంకి మహేష్, యశోధ తదితరులు పాల్గొన్నారు.



ద్విచక్రవాహన ర్యాలీ దృశ్యం

# హిందూపురం ఎంపి అభ్యర్థి నేనే

## - బహిరంగసభలో పరిపూర్ణానందస్వామి
## - బైకుర్యాలీలో రెపరెపలాడిన కాషాయ జెండాలు

**హిందూపురం, మార్చి 19 ప్రభాతవార్త** జయహో హిందూపురం పార్లమెంట్ పేరుతో బిజెపి నేత, కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ జరిగింది. వందలాది వాహనాల్లో యువకులు కాషాయ జెండాలు కట్టుకుని శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగసభలో స్వామి ప్రసంగిస్తూ హిందూపురం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నది నేనే అని ప్రకటించారు. అన్ని రంగాల్లో పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాని మోడి, అమిత్షా నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని హిందూపురాన్ని కూడా అంతే స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. అంతకుముందు శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ర్యాలీ ప్రారంభమైంది. బెంగుళూరు రోడ్డు, మెయిన్బజార్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. మార్గమధ్యంలో శ్రీవాల్మీకి, పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ బోర్డు సభ్యులు రమేష్రెడ్డి, విహెచ్పి జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, సీనియర్ నేత సురువు రామాంజనేయులు, బిజెపి అధ్యక్షులు నాగేష్, జనార్ధన్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దేవానంద్, వారధి ట్రస్ట్ నిమ్మకాయల రాము, తదితరులు పాల్గొన్నారు.

# గిద్దటూరులో టిడిపి కార్యకర్త హత్య దుర్మార్గం

## - ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తు కేటాయించాలి
## - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ రాక్షస జాతికి చెందిన పార్టీ అదికారం కోల్పోతున్నారన్న అక్కసుతో వైసిపి రాక్షస మూకలు నరమేధం సాగిస్తున్నాయని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.. గిద్దలూరు నియోజకవర్గం గడికోటలో టిడిపి నాయకుడు మూలయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మా కార్యకర్తలపై దాడులు చేసిన వారిని, హత్యలు చేసినవారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. చిలకలూరిపేట ప్రజాగళం సభకు గ్రామం నుంచి పెద్దఎత్తున జనాన్ని తరలించారన్న అక్కసుతో వైసిపి రాక్షస మూకలు గొడ్డలితో నరికి చంపారన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపిన వాళ్ల నాయకుల్ని వైసిపి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకున్నారని అన్నారు. ఎన్నికల సంఘం వైసిపికి ఫ్యాన్ గుర్తును రద్దుచేసి గొడ్డలి గుర్తు కేటాయించాలన్నారు.. మూలయ్య హత్య నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాని, మూలయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# సుబ్రమణ్యస్వామికి షోడశాభిషేకాలు, అలంకరణ



విశేషాలంకరణలో సుబ్రమణ్యస్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి. అయితే భక్తుల తాకిడిని బట్టి ఆలయాధికారులు భక్తులు ఏ ఆలయం వద్ద అధికంగా ఉంటున్నారో అక్కడ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద విశేష పూజలతో పాటు అలంకారాలు నిర్వహించారు. హారతి ఇవ్వటానికి ప్రత్యేక అర్చకుని ఏర్పాటు చేసారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబకొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయం లోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# వివాహేతర సంబంధం - రోకలితో కొట్టి చంపిన భార్య

**కోవూరు, (నెల్లూరు)మార్చి 19 ప్రభాతవార్త :** కోవూరులోని బండారుమాన్యం ప్రాంతానికి చెందిన పి. అయ్యప్ప అనే వ్యక్తి ఫ్లెక్సీలు, కడుతూ రిక్షా లాగుతూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది కాలంగా భార్య దుర్గకు, అయ్యప్పకు వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అయ్యప్ప.. రాజేశ్వరి అనే వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప, దుర్గలు ఇరువురు మద్యం సేవించారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య మాటామాటా చోటు చేసుకున్నాయి. రాజేశ్వరిని ఇంటికి తీసుకురావాలని అయ్యప్ప గట్టిగా చెప్పడంతో దుర్గ రాజేశ్వరిని ఇంటికి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా వారి మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో రాజేశ్వరి అక్కడి నుంచి ఇంటికి వెళ్లింది. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అయ్యప్ప భార్యపై రోకలితో దాడి చేయబోయాడు. ఆ రోకలిని లాక్కొని దుర్గ అయ్యప్పపై నాలుగైదు చోట్ల దాడి చేసింది. దీంతో అయ్యప్ప అక్కడికక్కడే మృతిచెందాడు.

ఈ మేరకు అయ్యప్ప సోదరుడు కోవూరు పోలీస్స్టేషన్కు వెళ్లి సోదరుడి మృతిపై ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా డీఎస్పీ చుట్టుపక్కల వారితో మృతికి గల కారణాలు, వారిరువురు మధ్య ఉన్న సంబంధాలపై ఆరా తీశారు. మృతునికి పదేళ్ల బాలుడు, ఐదేళ్ల కుమార్తె ఉన్నారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది.



# నారా భువనేశ్వరి రేపు తిరుమలకు రాక

**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురు వారం తిరుమలకు రానున్నారు. ఆమె అదేరోజు ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజం గెలవాలి చేపట్టిన యాత్రలో ఆమె తిరుపతి, కడపజిల్లాల్లో పర్య టించను న్నారు. ఇందులో భాగంగా గురువారం తిరుమ లకు చేరుకుని స్వామివారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకోనున్నట్లు సమాచారం.



# స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్పై విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టులో స్కిల్స్కాం కేసులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్పై విచారణ ఏప్రిల్ 16వ తేదికి వాయిదాపడింది. స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టుబెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై మంగళవారం సుప్రీం కోర్టు విచారణను నిర్వహించింది. ఈ కేసులో చంద్రబాబు సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందును ఆయన బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టులో వాదించారు. ఇందుకు ప్రతివాదనలను చంద్రబాబు తరపు న్యాయవాదులు చేసారు. ఏప్రిల్16న ఈ పిటిషన్పై పూర్తి స్ధాయిలో విచారణ చేపట్టనున్నట్లు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో చంద్రబాబు విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు రాజమండ్రి సెంట్రల్ జైలులో 52 రోజుల జ్యూడిషియల్ రిమాండ్లో ఉన్నారు. ఆయన రిమాండ్లో ఉన్న సమయంలో ఆరోగ్యం దెబ్బతిన్నదనే సాకుతో చంద్రబాబు న్యాయవాదులు ఏపీ హైకోర్టును బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అనంతర పరిణామాల్లో ఆయనకు అనారోగ్య కారణాల రీత్యా ఏపీ హైకోర్టు కొన్ని షరతులతో బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో ఆయనకు ఏపీ హైకోర్టు పూర్తి స్ధాయి బెయిల్ ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్పై విచారణ నిర్వహించిన సుప్రీం కోర్టు హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన వెసులుబాటులో కొన్ని పరిమితులు విచారించింది. ఆయన కేసు అంశాన్ని బహిరంగంగా విమర్శించకూడదని స్పష్టం చేసింది. బెయిల్ రద్దు అంశాన్ని వాయిదా వేసింది. ఈ రోజు కేసు విచారణకు రాగా మరోసారి వాయిదా వేసింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆర్థర్



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న షర్మిల

**నందికొట్కూరు,మార్చి 19,ప్రబాతవార్త:** నందికొట్కూరు వై.యస్.ఆర్.సి.పి.ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ వైకాపాను వీడి పి.సి.సి. అధ్యక్షురాలు వై.యస్.షర్మిల సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనకు తిరిగి టికెట్ దక్కుతుందని చివరి వరకు ఎదురు చూచిన వైకాపా అధిష్టానం కడపకు చెందిన డా.ధారా సుదీర్కు టికెట్ కేటాయించారు. దీంతో ఆయన టి.డి.పి.లో చేరుతారని టికెట్టు వస్తుందని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేశారు. అయితే అక్కడ కూడ ఆయన టికెట్టు దక్కక పోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతు త్వరలో తన కార్యకర్తలతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రకటిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థర్ అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో టి.డి.పి. వైకాపాలకు భారీషాక్ తగిలినట్లు అయింది. నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉంటుందని ఎమ్మెల్యే ఆర్తర్ ప్రభావం ఏపార్టీకి నష్టం చేకూరుతుందోనని పార్టీలు చర్చించుకుంటున్నాయి.

# పదవులిస్తే సామాజిక న్యాయం జరగదు

## ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్ రావు




సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు

**తిరుపతి హెల్త్, మార్చి 19, ప్రభాతవార్త** పదవులు ఇస్తేనే సామాజిక న్యాయం జరగదని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాజిక న్యాయమే లక్ష్యంగా స్వతంత్రులుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారికి మద్దతుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నిర్ణయించిందన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా రాయలసీమ ప్రాంతంలో పర్యటన ముగించుకొని మిగిలిన జిల్లాల్లో ప్రజలను చైతన్య పరచడానికి కార్యచరణ చేసామన్నారు. బీసీలను కేవలం రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణించడం దుర్మార్గం అన్నారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలు ప్రకటించిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారందరూ సంపన్నులని, ప్రజల నుంచి వచ్చిన పేద బీసీ నాయకులకు సీట్లు ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. కోట్లు పెట్టి సీట్లు కొనుక్కున్న వారు ఆ పార్టీలకు చట్టసభల్లో మాట్లాడుతున్నారే తప్ప బీసీల గురించి మాట్లాడారన్నారు. బీసీల పరిస్థితి పై బీపీ మండల్ ఇచ్చిన నివేదికను ఎవరు అమలు చేయడం లేదన్నారు. దేశ ప్రధాని మహిళా బిల్లు ప్రవేశపెట్టారని అందులో ఓబీసీ మహిళా వాటా కోసం నేటికి పోరాడుతున్నా మన్నారు. ఓబీసీలకు కుల గణాంకాలు జరపాలని, అప్పుడే సంపూర్ణత వస్తుందన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే బీసీ నాయకులు ప్రజాసంఘాల బలోపేతానికి ఏనాడు తోడ్పాటును అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ ఆచారి, గణేష్, వినోద్ గౌడ్, మధూచారి, మహేష్ యాదవ్, సుబ్రమణ్యం, ద్వారక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాజకీయం గరం.. గరం..

## - తేలని అనంతపురం అర్బన్ టికెట్ - గుంతకల్లు టికెట్పై నాన్పుడు ధోరణి - ఎంపి టికెట్లపై లీకులు



భావన కొండవీటి



ఎద్దుల లలిత్

**అనంతపురం, మార్చి 19**
**ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశంలో టికెట్ల సస్పెన్షన్ కొనసాగుతోంది. ఇదిగో అదిగో అంటూనే వాయిదా పడుతూనే ఉంది. అనంతపురం అర్బన్ శాసనసభ స్థానానికి అభ్యర్థి ఎవరన్నది తెలియడం లేదు. గుంతకల్లు శాసనసభ స్థానానికి గుమ్మనూరు జయరామ్ పేరు ఖరారైందని చెబుతున్నప్పటికీ అధికారికంగా ప్రకటించకుండా టిడిపి అధిష్టాన వర్గం నాన్చుతోంది. ధర్మవరం శాసనసభ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించే అవకాశం ఉందని బిజెపి అభ్యర్థిగా గోనుగుట్ల సూర్య నారాయణ పేరు ఖరారు అయ్యే అవకాశం ఉందని బలంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ అది కూడా అధికారికంగా ప్రకటించకపోవడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. జిల్లాలోని అనంతపురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు అభ్యర్థులు ఎవరన్నది కూడా తేలడం లేదు. అనంతపురం లోక్ సభ స్థానానికి జెసి పవన్రెడ్డి, హిందూపురం లోక్సభ స్థానానికి బికె.పార్థసారధి పేరు ఖరారైందని పచ్చ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే అది కూడా లీకులు మాత్రమేనని ఇంకా అధికారికంగా ఏమి ప్రకటిస్తారో తేలడం లేదు. అనంతపురం అర్బన్ శాసన సభ స్థానాన్ని జనసేనకు కేటాయిస్తారని అందులో భాగంగా టిసి వరుణ్ లేదా మరో మహిళా నాయకురాలి పేరు జనసేన తరుపున టికెట్టు ఇచ్చే అవకాశం కనిపిస్తోందని బలంగా ప్రచారం జరిగింది. తాజాగా అనంతపురం అర్బన్ స్థానాన్ని జనసేనకు బదులు తెలుగుదేశం వారికే టికెట్లు ఇస్తున్నారని గత నాలుగైదు రోజులుగా ప్రచారం జరుగుతోంది. జనసేనకు పొత్తులో భాగంగా సీట్లు తగ్గాయని, తద్వారా అనంతపురం అర్బన్ స్థానాన్ని వదులు కున్నట్లు టిడిపి వర్గాలు బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరుపున ఐదు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రభాకర్చౌదరి ముందంజలో ఉన్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో పాటు రాజకీయాల్లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని బరిలో నిలబడాలని ప్రభాకర్చౌదరి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. టిడిపి సీనియర్ నాయకుడు గడ్డం సుబ్రహ్మణ్యం కుమారుడు ఎద్దుల లలిత్ కూడా అనంతపురం అర్బన్ స్థానానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గడ్డం సుబ్రహ్మణ్యం దివంగత టిడిపి నేత పరిటాల రవీంద్ర ఉన్నప్పుడే టిడిపిలో చురుగ్గా పని చేశారు. తాను పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తన కుమారుడికి టికెట్ ఇవ్వాలని సుబ్రహ్మణ్యం కోరుతున్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెఎం.సైపుల్లా కుమారుడు టిడిపి నాయకుడు కెఎం.జకీవుల్లా కూడా అర్బన్ టికెట్ రేసులో ఉన్నారు. అనంతపురం అర్బన్ స్థానంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్నందున పార్టీకి తమ కుటుంబం చేసిన గుర్తింపుగా టిడిపి టికెట్ ఇవ్వాలని జకీ వుల్లా కోరుతున్నారు. అదే విధంగా బలిజ సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్త భావన కొండవీటి కూడా టికెట్ రేసులో ఉంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పని చేసి భావన కొండవీటి తగిన గుర్తింపు తెచ్చుకుంది. భావన కొండవీటి కమ్మ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకుడు సుధాకర్నాయుడుకి సతీమణి అవుతారు. బావన కొండవీటి ఉన్నత చదువులు చదివి ఎస్కె యూనివర్సిటీలో పొలిటికల్సైన్స్, ఇంగ్లీష్ లిటరేచర్, న్యాయ శాస్త్రంలో పిజి చేయడం విశేషం. పారిశ్రామిక వేత్త దగ్గుపాటి ప్రసాద్ కూడా అనంతపురం అర్బన్ టికెట్ రేసులో ఉన్నారు. హైదరాబాద్ తదతర ప్రాంతాల్లో దగ్గుపాటి ప్రసాద్కు పరిశ్రమలు ఉన్నాయి. రాప్తాడు మండలానికి చెందిన దగ్గుపాటి ప్రసాద్ టిడిపి తరుపున గెలిచి రాప్తాడు ఎంపిపిగా పని చేసిన అనుభవం ఉంది. టిడిపితరుపున పలు వురు నేతలు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. అనంతపురం అర్బన్ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డికి టికెట్ ఇచ్చిన నేపథ్యంలో టిడిపికి ఎవరికి టికెట్ ఇస్తారో ఇదే విధంగా గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి తరుపున గుమ్మనూరు జయం॰ామ్ పేరు దాదాపు ఖరారైందని ప్రచారం ఉన్న ప్పటికీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జితేంద్ర గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# జగన్ బస్సులో వచ్చినా, హెలికాప్టర్లో వచ్చినా ప్రజల నుంచి స్పందన ఉండదు

## - ముందుగా ప్రజలకు క్షమాపణలు చెప్పి ఆయన యాత్ర మొదలెట్టాలి: టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి



**అమరావతి, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఐదేళ్ల తర్వాత ఎన్నికల కోసం తొలిసారి జగన్రెడ్డి ప్రజల మధ్యకు బస్సుయాత్ర పేరుతో బయటకు వస్తున్నందుకు టిడిపి స్వాగతిస్తుందని, అయితే ఇంతవరకు జనాల్లో తిరగని సిఎం ఆయన బస్సులో వచ్చినా, హెలికాప్టర్లో వచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన ఉండదని టిడిపి సీనియర్ నేత, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు.. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇన్నాల్లు పోలీసులతో అబద్ధాలు చెప్పించినందుకు, బారికేడ్లు పెట్టి, పరదాలు కట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేసినందుకు, పచ్చనిచెట్లు కొట్టి పర్యావరణాన్ని నాశనం చేసినందుకు జగన్రెడ్డి ప్రజలకు క్షమాపణలు చెప్పి బస్సుయాత్ర మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. జగన్రెడ్డి, ఆయన కుటుంబానికి ముప్పు పొంచి ఉందికాబట్టి ఎస్పీజీ లాంటి పోలీసు బలగాలను పెంచుతున్నామని డిజిపి 3 నెలల క్రితం తెలిపారని గుర్తుచేశారు. వైఎస్ కుటుంబం ఎక్కడ ఉన్నా సరేవాళ్లకు ఎపి పోలీసులు భద్రత కల్పించాలనటం హేయం అని పేర్కొన్నారు. జగన్రెడ్డికి ప్రమాదం పొంచి ఉననందుకు ఒకటి కాదు రెండు హెలికాప్టర్లు కావాలన్నట్టుగా పోలీసులు మాట్లాడారని అన్నారు... ప్రధాని మోడీ మూడు హెలికాప్టర్లలో వస్తున్నారు కాబట్టి,నాకేం తక్కువ అని జగన్రెడ్డి రెండు హెలికాప్టర్లు తెప్పించుకున్నారని అన్నారు. మొన్నటి వరకు జగన్రెడ్డికి పెను ముప్పు ఉన్నది.. అన్న డిజిపి నేడు బస్సు యాత్రకు ఏవిధంగా అను మతిని ఇస్తారు? అని ప్రశ్నించారు. అంటే సిఎంకి త్రెట్ ఉందా? లేదా? అసలు ఇంటిలిజెన్స్, డిజిపి అబద్దాలు చెప్పారా? అని నిలదీశారు. ప్రజల సొమ్ముతో ఆఖరికి 5 కిమీ కూడ హెలికాప్టర్లో పోయిన ఘనుడు సిఎం జగన్రెడ్డి అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా హెలికాప్టర్ దిగిన చోటు నుంచి మీటింగ్ ప్రదేశానికి వెళ్లే మార్గంలో బారికేడ్లు పెట్టారని, చెట్లు కొట్టేశారని తెలిపారు. అంతేకాకుండా ఆయన కనపడకుండా పరదాలు కూడకట్టారని ఆనం పేర్కొన్నారు.. జగన్రెడ్డి చేయనున్న బస్సుయాత్రకు బారికేడ్లు పెట్టేందుకు, పరదాలు కట్టేందుకు, చెట్లుకొట్టేసేందుకు ఖర్చుఎవరు భరిస్తారు? అని ప్రశ్నించారు.. ప్రభుత్వం భరిస్తుందా? వైపిసి పార్టీభరిస్తుందా? అంటూ నిలదీశారు.. బస్సుయాత్రలోనూ బారికేడ్లు కట్టం అని, పరదాలు కట్టం అని, కొట్లు కొట్టేయం..అని జగన్రెడ్డిగానీ, సజ్జలగానీ చెప్పే దమ్ముఉందా? అంటూ ప్రశ్నించారు.. అసలు జగన్రెడ్డి బయటకు వస్తున్నారంటే ప్రజలు బెంబేలెత్తిపోయారని అన్నారు.



ఉమ్మడి విశాఖ డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక సీనియర్ నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి తదితరులు (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరిక

చెట్టుపల్లి సర్పంచ్ నాగరత్నంతో 30 కుటుంబాలు కూడా..



11లో

## ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బెందాళం పద్మావతి



11లో

# కోస్తాంధ్రాలో భారీ వర్షాలు..!



పిడుగులు పడే అవకాశం ఉండడంతో జాగ్రత్తలు సూచించిన జిల్లా యంత్రాంగం -వాతావరణ శాఖ హెచ్చరిక

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

ద్రోణి ప్రభావంతో ఏపీలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈనెల 20న భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కూడా పడతాయని సూచించింది రైతులంతా అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు పాటించాలంటూ ఏపీ విపత్తుల సంస్థ ఓ ప్రకటనలో హెచ్చరించింది. అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉండటంతో రైతన్నలు వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఉండటమే మేలంటూ వాతావరణా శాఖ మిగతా 8లో

## జగనన్న చేస్తున్న అభివృద్ధిని చూసే.. వైసీపీలోకి వస్తున్నారు..

గంపల వెంకటరామచంద్రరావు, కంచర్ల అచ్యుతరావు -ఎంపీ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి



8లో

## ప్రభుత్వ ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనలకు అనుమతి లేదు

నూతన అనుమతులు జారీ చేయరాదు - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా -జిల్లా నుంచి వీడియో కాన్ఫర్‌లో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



11లో

## దక్షిణ నియోజకవర్గం నేతలతో శ్రీభరత్ ఆత్మీయ సమావేశం



8లో

జగన్‌ను మళ్ళీ సీఎంని చేసేందుకు..

## వైకాపా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

సంక్షేమం, అభివృద్ధి వైకాపాతోనే : తిప్పల దేవన్‌రెడ్డి



10లో

## అభివృద్ధి ప్రదాతకు అభినందనలు

ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజుకి అభినందనల వెల్లువ



8లో

## 65వ రోజుకు చేరుకున్న ఎంపీ ఎంవివి పాదయాత్ర



8లో

సుజాతనగర్ అపార్ట్‌మెంట్‌లో

## అగ్నిప్రమాదం



8లో

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాథంకి అభినందనల వెల్లువ



8లో

## అనకాపల్లి ఎంపీ టికెట్‌పై త్వరలో నిర్ణయం

వైఎస్ఆర్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి



8లో



11లో

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదు చేయండి

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

## కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు చివరి అవకాశం



8లో

## అమ్మ బాబోయ్.. మళ్లీ వచ్చారు

విశాఖలో చెడ్డీ గ్యాంగ్ హల్చల్ - ఓ ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నం ఆపై దాడి - అనుమానితుల ఫోటోలతో ప్రజలు బెంబేలు



11లో

## ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

-నేటి రాత్రి రథోత్సవం, కళ్యాణోత్సవం



11లో

## జగనన్న చేస్తున్న అభివృద్ధి చూసే వైసీపీ పార్టీలోకి వస్తున్నారు..

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

విశాఖపట్నం టీడీపీ సీనియర్ నేత గంపల వెంకటరమాచంద్రరావు ఆయన సతీమణి సంధ్యారాణి అదేవిధంగా గతంలో ప్రజారాజ్యం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన డాక్టర్ కంచర్ల అచ్చుతరావు సోమవారం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో మంగళవారం లాసన్స్ బే కాలనీ, విశాఖ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీసపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు ఎంవివి మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సీనియర్ నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి ముందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించారని ఇప్పటికే నియోజకవర్గంలో కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాలు అభివృద్ధి సామాజిక భవనాల అభివృద్ధి చేపట్టమన్నారు. ఈ ప్రాంతంలో గడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గం అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధి ని గమనించి రానున్న ఎన్నికలలో ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులు వివిధ అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గం నేతలతో శ్రీభరత్ ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బిజెపి జేనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జనసేన పార్టీ నాయకులు వంశీకృష్ణ యాదవ్ సమక్షంలో జనసైనికులతో మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని విధ్వంసాలను కాదని ఆయన పేర్కొన్నారు. విశాఖలోని ప్రతి నియోజకవర్గం ప్రజల సమస్యలు, ఆకాంక్షలు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రణాళికాయుతంగా పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా ఆయన తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

## 65వ రోజుకు చేరుకున్న ఎంపీ ఎంవివి పాదయాత్ర

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ నిరంతరం శ్రమించడం జరిగిందని అర్హులకు అందించామని పార్లమెంటు సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. విశాఖ తూర్పునియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు 65రోజు మంగళవారం లాసన్స్‌బే కాలనీ, పెదవాల్తేరు ప్రాంతాల్లో వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ లక్ష్మిదాస్‌తో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 65రోజుల నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. తూర్పు నియోజక వర్గంలో ప్రతి సచివాలయాల పరిధిలో ఉన్న ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసూకిన చేయగలిగిన పనులు అన్ని సంపూర్ణంగా చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ మమ్మల్ని ఆశీర్వదించాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇన్చార్జి వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు అభినందనలు

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పేరు ప్రకటించడంతో పలు స్వచ్ఛంద సంస్థలు నుంచి సేవా సంఘాలు నుంచి స్థానికుల నుంచి నాయకులు నుంచి అభినందనులు వెలువెత్తుతున్నాయి. ఈ మేరకు కె కె రాజు పేరును ప్రకటించడంతో వివిధ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కె కె రాజుకి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన కె కె రాజు గెలుపుకి పూర్తి స్థాయి లో శ్రమించి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలు సేవా సంఘం సభ్యులు, పార్టీ శ్రేణులు అభిమానులు హామీ ఇచ్చారు.

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంగలి జగన్నాధంకి అభినందనల వెల్లువ

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రొంగలి జగన్నాధం నివాసంలో కలిసి అభినందనలు తెలియజేస్తున్నాము మా నాయకుడు మరి ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని అకాంక్షిస్తు మా నాయకుడిగా మంచి గుర్తింపు పొంది ఉన్నారు. వారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 10సంవత్సరాలుగా నిక్కచ్చిగా నిబద్ధతతో చేసిన సేవలకు గుర్తింపుగా వారికి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా స్థానం కల్పించాలని తద్వారా వారి సేవలు మరింత విశృతం కావాలని గ్రేటర్ విశాఖ మున్సి పల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లు, అనకాపల్లి కాంట్రాక్టర్లు తమ పూర్తి మద్దతు తెలియజేస్తు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ అధ్యక్షులు గొంప చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంది సాయిరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లు గోవిందరావు సలహాదారులు ఎస్ రవీంద్రనాథ్, వైఆవి ప్రసాద్ ఉపాధ్యక్షులు బి రామానాయుడు ఆర్ అప్పలనాయుడు రాజాన రాంబాబు మరి కొందరు అధిక సంఖ్యలో కాంట్రాక్టర్లు, పలువురు వెలమ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు చివరి అవకాశం

విశాఖసిటీ, మార్చి 19 ప్రభాతవార్త

కొత్తగా ఓటు నమోదు చేసేందుకు ప్రభుత్వం మరో చివరి అవకాశం కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌లో మే 13వ తేదీన ఎన్నికలు జరిపేందుకు నిర్ణయించడంతో కొత్త ఓటు నమోదుకు మరోసారి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించారు. ఏప్రిల్ 15వ తేదీలోగా 18ఏళ్ళు వయసు నిండిన వారికి కొత్త ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల నేపథ్యంలో 18 ఏళ్ల వయసు నిండిన వారు ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారు ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉల్పించింది. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు వినియోగించుకోవచ్చు అని స్పష్టం చేశారు.

## కోస్తాంధ్రాలో భారీ వర్షాలు..!

7వ పేజీ తరువాయి..

హెచ్చరించింది. ఆవర్తనం ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని దీని ప్రభావంతో ఉత్తర దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పశ్చిమ గాలులు హిమాలయాల నుంచి కిందకు వచ్చే సమయంలో పీడనం ఏర్పడుతుందని అందువల్లే 20న వర్షాలు పడే అవకాశముందని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు. ఈనెల 26వ తేదీ తర్వాత మాత్రం మళ్ళీ ఎండలు దంచుతాయన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 15వేల హెక్టార్లలో వరిపంట ఉంది సీజనల్ పంటగా పంటగా రైతులు చెరుకు కూడా వేశారు అయితే కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్నలు వేసిన చోట నువ్వు పంట కూడా వేశారు. అతి ప్రస్తుతం పువ్వు పట్టిన దశలో ఉంది బుధవారం పిడుగులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో నువ్వు పంట వేసిన రైతులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. జిల్లాలోని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) పరిధిలో ఉన్న రైతుల గ్రూపులకు పిడుగులు వర్షాలకు సంబంధించిన సమాచారం పంపించారు అనకాపల్లి లోని జేడీఏ మోహన్‌రావు ఆ సమాచారం ఇచ్చిన సూచనల్ని కూడా అధికారులు ఆయా గ్రూపులకు పంపించారు. పిడుగులు, వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. తేమ ఎక్కువగా ఉండే చోట, నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూడాలని రైతులకు సూచించారు. అత్యవసర సమయాల్లో వ్యవసాయ శాఖ అధికారుల్ని సంప్రదించొచ్చన్నారు.

## సుజాతనగర్ అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

విశాఖసిటీ, మార్చి 19 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు పెందుర్తి సుజాతనగర్ గొల్లవానిపాలెంలోగల అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం వీకెండ్ పడిన తరువాత అపార్ట్‌మెంట్ ఐదవ అంతస్తులో ఉన్నా ఫ్లాట్ లో నిప్పులంటుకుంది దీంతో క్రింద అంతస్తులో ఉన్నావారు వాటిని గుర్తించి అపార్ట్‌మెంట్‌లో ఉండలేక ఆందోళన చెందారు. దీంతో అపార్ట్‌మెంట్ లో ఉన్నావారు అంతా క్రిందికి వచ్చేశారు. వాచ్‌మెన్ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు. అనంతరం అపార్ట్‌మెంటు వాసులు అగ్నిమాపక కేంద్రానికి ఫిర్యాదు చేశారు.దీంతో ప్రమాద స్థలాన్ని చేరుకున్నా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు.అసలు ఈ మంటలు ఎందుకు చెలరేగాయి అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## అనకాపల్లి ఎంపీ టిక్కెట్టుపై త్వరలో నిర్ణయం..

విశాఖసిటీ, మార్చి 19 ప్రభాతవార్త

వైసీపీ అనకాపల్లి ఎంపీ టికెట్ అభ్యర్థి పెండింగ్‌లో ఉండడం పై ఆయన స్పందించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉంచిన అనకాపల్లి అభ్యర్థి విషయంలో ఓ నిర్ణయానికి రావాల్సి ఉందన్నారు. త్వరలోనే నిర్ణయం తీసుకుని ప్రకటన చేస్తామన్నారు.ప్రధాని సభలో భద్రతా వైఫల్యానికి ఏపీ ప్రభుత్వానిదే బాధ్యతంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పై వైఎస్ఆర్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. కానీ కూటమి చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని సిద్ధం సభలు జరిగని ప్రతీ జిల్లాలో సీఎం జగన్ పర్యటిస్తారని సుబ్బారెడ్డి స్పష్టం ఇచ్చారు. అన్ని ప్రాంతాల్లో బస్సు యాత్ర నిర్వహణ పై కసరత్తు చేస్తున్నామని టికెట్లు కేటాయింపుతో కార్యకర్తల్లో మరింత జోష్ పెరిగిందన్నారు.

## వైఎస్సార్‌సీపీ తాత్కాలిక అధ్యక్షులుగా పాంగి పద్మారావు



ముంచంగిపుట్టు, మార్చి 19, ప్రభాతవార్త

మండల వైఎస్సార్‌సీపీ తాత్కాలిక అధ్యక్షులుగా పాంగి పద్మారావును అధిష్టానం ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. ఇటీవలే వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్ష పదవికి మలికార్జున్ రాజీనామా చేయడంతో ఎన్నికల దృష్ట్యా తాత్కాలిక అధ్యక్షుడిగా పద్మారావును మండలంలోని వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తల అభిప్రాయం మేరకు నియమించడంతో పాటు వైఎస్సార్‌సీపీ మండల కమిటిని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. గౌరవ అధ్యక్షులుగా వెచ్చంగి పద్మ కూడా కాసులమ్మ, ఉప అధ్యక్షులుగా నాయకం సుందరరావు, చెండా జగన్నాధం, ప్రధాన కార్యదర్శిగా గంపరాయి రామ్మూర్తి, మండల కార్యదర్శులుగా ముక్కి రాంప్రసాద్, గోల్లోరి సన్యాసిరావులతో పాటు సభ్యులను నియమించడం జరిగిందని జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర తెలిపారు. మండలంలో 23 పంచాయితీ వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పద్మారావు అన్నారు.

## బాధ్యతగా మెలిగితే దొంగతనాలను అరికట్టవచ్చు..

ముంచంగిపుట్టు, మార్చి 19, ప్రభాతవార్త



వర్తకులు బాధ్యతగా మెలిగితే దొంగతనాలను అరికట్టవచ్చని జి.మాడుగుల సీఐ ఎస్.రమేష్ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న వర్తకులతో మంగళవారం సిఐ రమేష్ సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న దొంగతనాలపై వర్తకులకు వివరించి, అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యతపై వివరించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ ప్రతి దుకాణదారులు బాధ్యతగా షాప్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రిపూట, షాపు బయట విద్యుత్ లైట్ వెలిగించి ఉంచాలని అన్నారు. వ్యాపారులు, ఇంటి యజమానులు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న భారీ నష్టం తప్పదని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటే దొంగతనాలు జరగవని, అపరిచిత వ్యక్తులను ఆశ్రయం కల్పించవద్దని, అనుమానితులు ఎవరూ కనిపించిన తమకు సమాచారం ఇవ్వాలని సిఐ రమేష్ కోరారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ... ముగ్గురికి తీవ్ర గాయాలు

ముంచంగిపుట్టు, మార్చి 19, ప్రభాతవార్త



మండలంలో గల కిలగాడ ఘాట్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు దిచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. దీంతో ముగ్గురు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలో గల లక్ష్మీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కొర్రా అర్జున్ తన స్వగ్రామమైన డుంబ్రిగూడ మండలం గుంటసీమకు మంగళవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం బయలుదేరారు. ఆన సమయంలో పెదబయలు మండలం సీకరి పంచాయితీ అరిమెర గ్రామానికి చెందిన కొల్లో సీతారాం, ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు పంచాయితీ చట్వా పంచాయితీ మండిపోదర్ గ్రామానికి చెందిన జి.పరమేష్‌లు ద్విచక్ర వాహనం పై ముంచంగిపుట్టు వస్తున్నారు. కిలగాడ ఘాట్ వద్దకు వచ్చేసరికి రెండు ద్విచక్ర వాహనాలు ఒక దానికి ఒకటి ఢీకొన్నాయి. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రోడ్డుపై క్షతగ్రాతులు పడిపోయి సహాయం కోసం ఎదురు చూస్తున్న ఎవరూ స్పందించకపోవడంతో ఆ మార్గంలో పాడేరు వెళ్తున్న ఐటిడిఎ పివో అభిషేక్ క్షతగాత్రల పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్ రప్పించి ముంచంగిపుట్టు సీహెచ్‌సీకి తరలించే ఏర్పాటు చేశారు. ఫోన్‌లో వైద్యులతో మాట్లాడి ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించి పరిస్థితి తనకు తెలియజేయాలని వైద్యులకు సూచించారు. క్షతగాత్రులకు వైద్యాధికారులు గీతాంజలి సంతోష్, రమేష్‌లు వైద్య సేవలు అందించారు. హిందీ ఉపాధ్యాయుడు అర్జున్‌కు తలపై తీవ్రమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో




మెరుగైన వైద్య సేవలు నిమిత్తం అంబులెన్స్‌లో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర వైస్ ఎంపీపీ జి.పరమేష్ లు ద్విచక్ర వాహనంపై ముంచంగిపుట్టు వస్తున్నారు. కిలగాడ ఘాట్ వద్దకు వచ్చేసరికి రెండు ద్విచక్ర వాహనాలు ఒక దానికి ఒకటి ఢీకొన్నాయి. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రోడ్డుపై క్షతగాత్రులు పడిపోయి సహాయం కోసం ఎదురు చూస్తున్న ఎవరూ స్పందించకపోవడంతో ఆ మార్గంలో పాడేరు వెళ్తున్న ఐటిడిఎ పీవో అభిషేక్ క్షతగాత్రుల పరిస్థితి చూసి వెంటనే అంబులెన్స్ రప్పించి ముంచంగిపుట్టు సీహెచ్‌సీకి తరలించే ఏర్పాట్లు చేశారు. ఫోన్‌లో వైద్యులతో మాట్లాడి ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించి, పరిస్థితి తనకు తెలియజేయాలని వైద్యులకు సూచించారు. క్షతగాత్రులకు వైద్యాధికారులు గీతాంజలి, సంతోష్, రమేష్‌లు





వైద్య సేవలు అందించారు. హిందీ ఉపాధ్యాయులు అర్జున్‌కు తలపై తీవ్రమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్య సేవలు నిమిత్తం అంబులెన్స్‌లో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్‌సీపీ నేతలు పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు. ఈ సంఘటనపై ఉపాధ్యాయుడిని భార్య సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ రవీంద్ర కేసు నమోదు చేశారు.



## నూకాంబిక బాలాలయంలో దర్శనాలు నిలిపివేత



### 24 నుంచి పున:దర్శనాలు

అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ప్రఖ్యాత ఇలవేల్పు అనకాపల్లి జిల్లా, పట్టణంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య జాతర సందర్భంగా దేవస్థానం సాంప్రదాయ ప్రకారం బాలాలయంలో వేంచేసియున్న శ్రీ అమ్మవారికి కొత్త అమావాస్య జాతర ముందు రంగులు వేయుట ఆనవాయితీగా వస్తున్నది. కావున తేది 21 గురువారం నుండి 23 శనివారం వరకు రంగులు వేయు నిమిత్తం బాలాలయంలో యున్న శ్రీ అమ్మవారి దర్శనాలు నిలిపి వేసి శ్రీ ఉత్సవమూర్తి అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించబడును. తిరిగి 24వ తేది ఆదివారం బాలాలయంలో ఉన్న శ్రీ అమ్మవారి పున:దర్శన భాగ్యం కల్పించబడునని అదే విధంగా 24వ తేది సాయంత్రం గం.6లకు కొత్త అమావాస్య జాతర సందర్భంగా ఘటాల చాటు కార్యక్రమం జరుపబడునని ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ తెలిపారు.

## ఎపిక్ కార్డుల పంపిణీ వేగవంతం చేయండి : డిఆర్ఓ పద్మావతి

పాడేరు, మార్చి19,ప్రభాతవార్త



ఇటీవల కొత్తగా జనరేట్ ఐన ఎపిక్ కార్డులను త్వరితగతిన స్కాన్ చేసి సంబంధిత తహశీల్దార్లకు అందజేయాలని జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశాల మేరకు డిఆర్ఓ బి.పద్మావతి స్కేనింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన ఎస్ఎస్ఆర్ ప్రకారం 1,48,723 ఎపిక్ కార్డులు జనరేట్ అయ్యాయని, అందులో ఇదివరకే జిల్లాకు చేరిన 68,224 కార్డులను ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రెండవ దశలో జిల్లాకు చేరిన 76,149 కార్డులు (అరకు–28,294,పాడేరు–28,010, రంపచోడవరం–19,845) మూడు బృందాలతో స్కానింగ్ చేయిస్తున్నామని, నేటి రాత్రిలోగా స్కానింగ్ పూర్తి చేసి బుధవారం నాటికి ఆయా మండల తహశీల్దార్లకు పంపించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ పర్యవేక్షణలో ఎస్‌డిటి భవాని, ఎంపిడిఓ పూర్ణయ్య పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొట్టా నాగరాజు

నర్సీపట్నం, మార్చి 19,ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొట్టా నాగరాజును పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఒక్క పరంజ్యోతి మొదట విడతలో ప్రకటించారు. ఈ మేరకు విజయవాడలో మొదట విడతలో 50 మంది అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నర్సీపట్నం. నియోజకవర్గానికి నన్ను ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతికి, రాష్ట్ర అధ్యక్షులు ఒక్క పరంజ్యోతికి, రాష్ట్ర కన్వీనర్ పూర్ణచంద్రరావుకి, నర్సీపట్నం పార్టీ, నియోజకవర్గ కమిటీకి, ఇక్కడ నాయకులు, బహుజన వాదులు, ప్రజలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈరోజు రాష్ట్రంలోనే నన్ను మొదట విడతలో ప్రకటించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు. తాను సామాజిక కుటుంబం నుండి, ఒక కూలి బిడ్డ నుండి వచ్చి ఈరోజు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటున్నానన్నారు. ఎందుకంటే నాలాంటి పేదవాళ్ళు ఎంతో మంది నూటికి 90 శాతం నియోజవర్గంలో ఉన్నారని, వారందరికి ప్రతినిధిగా, వాళ్ళందరి తరపున నేను అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించాలని, ప్రజలందరూ కూడా ఏనుగు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మిగతా పార్టీ లాగా మా పార్టీ దగ్గర ఎలక్ట్రోరల్ బాండ్లు గాని అంబానీ, అదాని దగ్గర గాని మేము ఫండ్స్ తీసుకోమన్నారు. మిగతాఆధిపత్య పార్టీల కాకుండా, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యశ్రీ కన్సీరామ్ ఒక నోటు, ఒక ఓటు సిద్ధాంతంతో వచ్చారన్నారు. అందుకే మేము ప్రజలు ఏమిస్తే అది తీసుకొని మేము ప్రజల కోసం పోరాటం చేస్తామని, ప్రజాసమస్యలపై ధర్నాలు చేస్తాం కాబట్టి, ప్రజలందరూ కూడా మీకు ఉన్న ఆర్థిక స్థోమతను బట్టి ఒక నోటు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మీరు ఇచ్చిన డబ్బులతో మీ కోసం మేము పని చేస్తామని, 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. అలాగే నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలందరికి కూడా ఎవరు జనాభా తమాషా ప్రకారంగా వాళ్లకు రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి బిఎస్పీ పార్టీ ఒకటే సిద్ధంగా ఉందని, కాబట్టి నర్సీపట్నం ఉన్న బహుజనుల అందరూ కూడా బీఎస్పీ పార్టీ గుర్తు అయినా ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గంగాధర్, వైస్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, యువజన అధ్యక్షులు సూరిబాబు, సీనియర్ నాయకులు అప్పారావు, యూత్ నాయకులు అది, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న కళ్యాణోత్సవాలకు ఘనంగా అంకురార్పణ

నక్కపల్లి, మార్చి19, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు ఆలయంలో అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అంకురార్పణ జరిపారు. అనంతరం కంకణధారణతో పాటు పుట్టమన్ను సేకరించారు. అనంతరం స్వామివారిని అశ్వ వాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు.

## మీ వెంటే నేను : వంశీకృష్ణ

### వంశీకృష్ణకే మా మద్దతు... టిడిపి దక్షిణ నియోజకవర్గం శ్రేణులు...

### గడప... గడపకు ప్రచారం చేయాలన్న ఎంపి అభ్యర్థి భరత్




జ్ఞానాపురం ,మార్చి 19, ప్రభాతవార్త

ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం ... భవిష్యత్ టిడిపి, జనసేనల దే అంటూ టిడిపి శ్రేణులు వ్యక్తీకరించారు. దక్షిణ నియెజకవర్గం ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటూ నియోజకవర్గంలో ఉన్న 14 వార్డుల అభివృద్ధికి పాటుపడతానని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుని బరిలిలో నిలిచిన జనసేన నేత వంశీకృష్ణకు టిడిపి పూర్తిస్థాయి మద్దతును ప్రకటించింది. ఈ నేపద్యంలో ఎంపి అభ్యర్థి భరత్ టిడిపి వార్డు అధ్యక్షులను వంశీకృష్ణకు పరిచయం చేశారు. అలాగే వార్డులో క్రియాశీలంగా పనిచేస్తున్న కార్యకర్తలు, ఇతర నాయకులను వంశీకృష్ణకు పరిచయం చేశారు. ఈ నేదప్యంలో ఉమ్మడి అధ్యర్థి వంశీను అత్యధిక మోజారిటీతో గెలిపించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని భరత్ అన్నారు. పార్టీ శ్రేణులు దక్షిణంలో గడప, గడపకు వంశీని తీసుకెళ్లి పార్టీ నిర్ణయాలు తెలియజేయాలన్నారు. దక్షిణంలో రెండుసార్లు గెలిపించిన నేత పార్టీమారి తల్లిపాలు తాగిన రొమ్మునే గుద్దినట్టు వ్యవహారించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా తాను దక్షిణంలో పోటీ చేస్తున్నట్టు పరిచయం చేసుకున్నారు. దక్షిణంలో తనకు ఊహించినదానికంటూ మెరుగైన ప్రజాదరణ లబిస్తోందన్నారు. తనను గెలిపించిన తర్వాత టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలను విస్మరించే పరిస్థితి ఉండదన్నారు. అందరు కార్యకర్తలను తన కుటుంబ సభ్యులుగా బావించి వెన్నంటి వుండి వారికి సహాయకారిగా నిలుస్తానన్నారు. వైసిపీ నాయకుల మాదిరిగా మాటలు ఒకలా, చేతలు మరోలా ఉండవన్నారు. ఇతర పార్టీలో తనకు జరిగిన అన్యాయం విశాఖ ప్రజలకు తెలియంది కాదన్నారు. నమ్మించి , నట్టేట ముంచడంలో ఆయా పార్టీలకు వెన్నతో పెట్టిన విద్యగా ఆయన మాట్లాడారు. పొత్తు ధర్మాన్ని బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. స్థానికత కోసం కొంతమంది మాట్లాడటం బాదాకరమన్నారు. తాను విశాఖకు చెందిన వ్యక్తిగా పేర్కొన్నారు. నిత్యం దక్షిణ నియోజకవర్గం మనుషుల మద్యనే ఉంటున్న తనకు స్థానికత అంటూ కొత్తపేరు పెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తాను దక్షిణ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు అహర్నిశలు పట్టుదలగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు పొడుగు కుమార్ మాట్లాడుతూ దక్షిణం అంటే వాసుపల్లికి భయం అంటూనే ... వాసుపల్లి గెలుపు కోసం అడ్డదార్లు తొక్కుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు హనీఫ్ మాట్లాడుతూ దక్షిణంలో ఉన్న మైనారిటీ ముస్లింలు టిడిపి వెంటే ఉన్నట్టు తెలిపారు. తాజాగా ఉమ్మడి అభ్యర్థి భరిలో ఉన్న వంశీకృష్ణకు బేషరుతుగా మద్దతును ఇస్తామన్నారు. గెలిచిన అనంతరం ముస్లింల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన వంశీని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బొత్స రాము, సారిపిల్లి మహేష్, అయితి మధుబాబు, కేదార్ లక్ష్మి, బలరాం బుజ్జి, టిఎన్‌టియుసి నాయకులు రాజగోపాల్, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుండి అభయ గణపతి వార్షికోత్సవ వేడుకలు



ఆరిలోవ, మార్చి 19, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు సాలిపేట, పెదగదిలి ప్రాంతాల ప్రజల ఆరాధ్య దైవం శ్రీ అభయ గణపతి ఆలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 22 నుండి 24వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షులు వానపల్లి గణేష్, కార్యదర్శి ఇమంది శ్రీనివాస్ తెలిపారు. 22న స్వామివారికి అభిషేకాలు, సాయంత్రం సన్నాయి మేళాలతో స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు, 23న స్వామివారికి పంచామృత అభిషేకంతో పాటు విఘ్నేశ్వర పూజ, నుణ్యాహవచనం, రక్షాభందనం, మండపారాధన, కులశస్థాపన, సహస్రనామార్చన పూజ కార్యక్రమాలు జరుగును, అదే విధంగా 24వ తేదిన ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం, స్వామి వారి కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నసమారాధన జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## మే10న జరిగే నిజరూపదర్శనంకు ప్రాథమిక పరిశీలన : ఇఓ ఎస్.శ్రీనివాసుమూర్తి

సింహాచలం మార్చి19 ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో మే 10వతేదిన జరిగే చందనోత్సవానికి సంబందించిన రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదేశాల మేరకు మంగళవారం విశాఖపట్నం సి.పి.రవిశంకర్ సహాయ సిపి పకీరప్ప స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి వెంకటరావు,డిసిపి సత్తిబాబు,ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాస్‌రావు,ఏసిబి అన్నెపు నరసింహ్ మూర్తి శ్రీస్వామివారి దేవస్థానం ఆలయ ఇఓ ఎస్ శ్రీనివాస్‌మూర్తి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు ఆధ్వర్యంలో మే 10తేదీన జరిగే స్వామివారి చందనోత్సవమునకు సంబందించి ప్రాథమిక పరిశీలన చేశారు. ముఖ్యంగా కోండపైన కోండ క్రింద ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, క్యూలైన్లు నిర్వహణ మినీ బస్సు ఏర్పాటు విషయమై ఆర్టీసి డిపో మేనేజర్‌తోను తదుపరి కార్యాచరణ పై చర్చించారు. వీరితో చినగదిలి ఎమ్మార్వో ఆర్టీసి డిపో మేనేజర్ తదితరులు ఉన్నారు.

## మోదకొండమ్మ ఘటాలను ఎత్తుకున్న డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, మార్చి 19. ప్రభాతవార్త

శ్రీనాధ శ్రీనివాసరావు పరమేశ్వరి దంపతులు ఏర్పాటు చేసిన మోదకొండమ్మ పండుగ మొక్కును ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొని మోదమాంబ ఘటాలు ఎత్తుకొని శ్రీనివాసరావు ఇంటి నుంచి గుడి వరకు 58 ఘటాలతో భారీ సంఖ్యలో కోలాటాల నృత్యాలు డీజే భజాలు, తప్పెటగుల్లుతో సాగారు.

## సిద్ధాంజనేయుని సన్నిధిలో సామూహిక పారాయణం

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్2లో గల శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో శ్రీస్వామివారికి, ఉత్సవ మూర్తికి సింధూర అర్చన, అష్టోత్తము, తమలపాకులతో పూజ ఘనంగా నిర్వహించిధప నైవేద్యమయంత్రి పుష్పములు సమర్పించారు. తదుపరి శ్రీసీతారామా చార్యుల మంగళశాసనంతో ఆలయ ప్రాంగణంలో స్వపంతి మాతృమండలి ఆధ్యాత్మిక మహిళా సేవా సంస్థ వ్యవస్థాపకురాలు ఆర్‌వి.సూర్యకుమారి సారథ్యంలో సంస్త మహిళా సభ్యులు సామూహికంగా సుందరకాండ శ్రీవిష్ణుసహస్రనామం హనుమాన్‌చాలీసా పారాయణం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు,వ్రత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామం నందు నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ (వర్మ) తేజ సమక్షంలో మండల నాయకులు సర్పంచ్ చోడు పల్లి వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ చోడపల్లి నూకరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చెల్లూరి నూకరాజు మాజీ సర్పంచ్ గరికిన రమణ, బోడు పెళ్లి తాతారావు చోడపల్లి రాజు ఎక్స్ వార్డు మెంబర్ చోడు పెళ్లి గణపతి, అప్పలరాజు గరికిన వెంకటేశ్ మేడిశెట్టి బంగార్రాజు, మైలపల్లి తాతాజీ, పట్నాల శ్రీను, చోడపల్లి రామన్న ధోని శ్రీను,నూరాడ నూకరాజు, మల్ల రావణ, చోడి పెళ్లిరాజు, ధోని రాధా, మైలపల్లి నూకరాజు 25మంది ,వారి కుటుంబ సభ్యులు సుమారు 200మంది వైఎస్ఆర్సీపీ లో జాయిన్ అయ్యారు. వీరందరికీ ఎమ్మెల్యేగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి మా మత్స్యకారులకు గత ప్రభుత్వాలు ఏటువంటి అభివృద్ధి చేయలేదని జగన్ కి ,ఎమ్మెల్యే కన్నబాబు రాజునేవీ నిర్వాసితులైన మాకు అన్యాయం జరిగినప్పుడు కొండంత అండగా నిలబడి మీ ప్యాకేజీలు మీకు ఇప్పించే పూచి నాదని చెప్పి హామీ ఇచ్చి ఇచ్చిన మాట చేసినందుకా ఎమ్మెల్యే మా ప్యాకేజీలు మాకు ఇప్పించినందుకు ఉంటామని రానున్న సార్వత్రిక ఎన్నికలలో మా గ్రామం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈకార్యక్రమం అనంతరం గ్రామ పెద్దల పార్టీ నాయకులు ఎమ్మెల్యే,తేజ కి శాలువాతో సత్కరించారు. రాంబిల్లి మండల కొత్తపట్నం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ కి చెందిన ధర్మాల సత్య నారాయణ రెడ్డి, ధర్మాల వెంకటరమణారెడ్డి, ధర్మాల బాబురావు ,వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.ఈకార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కొత్తపట్నం గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ప్రచారం

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త



ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా వెలగపూడి రామకృష్ణ బాబు ని ఎంపీ అభ్య ర్థిగా మతుకుమిల్లి శ్రీభరత్ ని గెలిపించాలని విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంవిపి కాలనీలో సెక్టార్ 1 లో రాష్ట్ర టీడీపీ కార్యని ర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థిగా వెలగపూడి గెలుపు ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు,రాజు, వినిపిల్లి నరేంద్ర వాసు, కాకి శివ, ఈశ్వర్‌రావు శాంతరావు, బంగారు రాజు, శాంతరావు, కనకతదితరులు పాల్గొన్నారు.

## 25న శ్రీ ఆంజనేయస్వామి వారికి మన్యుసూక్తహోమం



విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

విశాఖ స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఈనెల 25న శ్రీ స్వామివారికి మన్యుసూక్తహోమం నిర్వహించబడును అని , ప్రతి నెల పౌర్ణమినాడు ఈ హోమం నిర్వహించబడును పౌర్ణమినాడు ఉదయం 9గంటల నుంచి మన్యు సూక్త హోమం జరుగును. ఈ హోమం రుసుము 516/-లు రూపాయలు గాను ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుఘోష బుణబాధ నివారణ గృహదోష శాంతి కార్యసిద్ధి కలుగునని ఆలయ కార్యానిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## బివిపి నూతన కార్యవర్గం ఎన్నిక

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త

భారత్ వికాస్‌పరిషత్ నూతనకార్యవర్గం ఎన్నిక జరిగింది.భారత్ వికాస్‌పరిషత్‌విశాఖపట్నం శాఖ అధ్యక్షులుగా సిహెచ్.సత్యనారాయణ, కార్యదర్శిగా పి.భాస్కరరావు,కోశాధికారిగా జీఎస్‌వి మాణిక్యాలరావు, మీడియాఇన్‌చార్జి ఎంవి రాజశేఖర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి బివిపి ప్రస్తుత విశాఖపట్నం శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, భారత వికాస్ పరిషత్ ప్రాంత అధ్యక్షులు వరకాలు సన్యాసిరాజు (తాతాజీ), జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్ చంద్రరెడ్డి , ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ,ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌లు సంస్థఅభివృద్ధికి సభ్యులంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## భారత్ -యుఎస్ ద్వైపాక్షిక వ్యాయామం ప్రారంభం

విశాఖసిటీ, మార్చి 19 ప్రభాతవార్త




ద్వైపాక్షిక ట్రై-సర్వీస్ హ్యుమానిటేరియన్ అసిస్టెన్స్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ (హెచ్ఏడీఆర్) భారతదేశం, యుఎస్ మధ్య ఉభయచర వ్యాయామం ను టైగర్ ట్రయంఫ్ పేరుతో ప్రారంభించారు. మంగళవారం ఐఎన్ఎస్ జలాశ్వాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వ్యాయామం రెండు దేశాల మధ్య బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. హెచ్ఏడీఆర్ ద్వారా బహుళజాతి కార్యకలాపాలను చేపట్టడంలో అత్యుత్తమ అభ్యాసాలు, ప్రామాణిక నిర్వహణ విధానాలను పంచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. హార్బర్ ఫేజ్ వ్యాయామం విశాఖపట్నంలో ఈ నెల 18 నుండి 25 మార్చి వరకు కార్యచరణ చేశారు. ప్రీ- సెయిల్ చర్యలు వృత్తిపరమైన విషయాలపైన సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్ వివిధ పనుల ప్రణాళిక అమలు విధానాలపై చర్చలు ఇందులో ఉంటాయి. రెండు దేశాలలో పాల్గొనే సాయుధ దళాల సిబ్బంది మధ్య స్నేహాన్ని మరింత పెంచేందుకు స్నేహపూర్వక క్రీడా కార్యక్రమాలు కూడా షెడ్యూల్ చేశారు. సముద్ర దశలో ఈ నెల 26 నుండి 31 వరకు రెండు దేశాల యూనిట్లు సంయుక్త కమాండ్ కంట్రోల్ సెంటర్ జాయింట్ రిలీఫ్ మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తాయి. రెండు దేశాల బలగాల మధ్యవేగవతమైన సజావుగా సమన్వయాన్ని ప్రారంభించడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్స్ (ఎస్ఓపీ) ని చర్చించడానికి మెరుగుపరచడానికి ప్రణాళిక తోపాటు సమన్వయ వ్యాయామం ఏకకాలంలో చేపట్టాబడుతుంది. భారతనౌకాదళం నుండి పాల్గొనే యూనిట్లలో ల్యాండింగ్ ప్లాట్‌ఫారమ్ డాక్, ల్యాండింగ్ షిప్ ట్యాంకులు (పెద్దవి) వాటి సమగ్ర ల్యాండింగ్ క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు ,గైడెడ్ మిసైల్ ఫ్రిగేట్ ,లాంగ్ రేంజ్ మారిటైమ్ రికనైసెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉంటాయి. యాంత్రిక బలగాలతో సహా ఒక పదాతిదళ బెటాలియన్ సమూహం భారత సైన్యం ప్రతినిధ్యం వహిస్తుంది. భారత వైమానిక దళం మీడియం లిఫ్ట్ విమానాలు, రవాణా హెలిక్టార్లు ,ర్యాపిడ్‌యాక్షన్ మెడికల్ టీమ్ (ఆర్ఏఎమ్‌టి) ని మోహరిస్తుంది. అదనంగా మూడు సర్వీసుల నుండి స్పెషల్ ఆఫ్స్ ఫోర్సెస్ కూడా ఈ వ్యాయామంలో పాల్గొంటాయి. యూఎస్ టాస్క్ ఫోర్స్ దాని సమగ్ర ల్యాండింగ్ క్రాఫ్ట్ ఎయిర్ కుషన్లు ,హెలికాప్టర్లు ,డిస్ట్రాయర్, సముద్ర నిఘా తోపాటు మధ్యస్థలిఫ్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ యూఎస్ మెరైన్‌లతో సహా యుస్ నేవీ ల్యాండింగ్ ప్లాట్ ఫారమ్ ను డాక్‌యార్డులో ఏర్పాటు చేశారు.

## ప్రభుత్వ ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనలకు అనుమతిలేదు

### నూతన అనుమతులు జారీచేయరాదు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

### జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యమైన జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

అగనంపూడి, మార్చి 19, ప్రభాతవార్త



సార్వరతిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు ,పోస్టర్లు, బ్యానర్లును అనుమతించరా దని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీ వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి ఎన్నికల అధికారి డా.ఎ.మల్లి ఖార్జున జివిఎంసి కమిషనర్ సిఎం.సాయి కాంత్‌వర్మ, జాయింట్‌కలెక్టర్ కె.మయూర్ అశోక్, జివిఎంసి అడిషనల్ కమిషన్ కె.ఎస్.విశ్వనాధన్,డిఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్ఒలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలమేరకు హైవేలు, ప్రధాన రహదారులు పక్కన ఇప్పటి వరకు ఉన్న హోర్డింగులను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోఉన్నందున నూతన అనుమతులు జారీచేయరాదని ఆయన సూచించారు.ప్రభుత్వ,ప్రభుత్వరంగ సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరచడంలో ఎటువంటి ఆలసత్వం వహించరాదని పేర్కొన్నారు జిలా సరిహద్దు చెక్ పోస్టుల్లో వెబ్‌కాస్టింగ ద్వారా పర్యవేక్షన ఉండాలని, ఫ్లయింగ్ సా డ్వాడ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరచడం,ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియోగించడం, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల సకాలంలో పరిష్కరించడం తదితర అంశాలపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు.ఈవిఎంల రాండమైజేషన్ ప్ర క్రియ ప్రారంభించాలని ఆయన వివరించారు.

## మార్చి 28న కొండయ్యవలస శ్రీమరిడిమాంబ జాతర మహోత్సవం

అగనంపూడి,మార్చి 19, ప్రభాతవార్త

కొండయ్యవలస గ్రామ రామాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామపెద్దలు బలిరెడ్డిసత్యనారాయణ మరిసా రామచంద్ర రావు విందుల వెంకటరమన మాట్లాడుతూ కొండయ్యవలస గ్రామ బంగారమ్మతల్లి ఘట్టాలు ఊరేగింపు 26వ తేదీన బంగారమ్మ తలిల 27వ తేదీన శ్రీమరిడిమాంబ తలిల ఊరేగింపు కోటి దీపాల మహోత్సవం 28వతేదీన శ్రీమరిడిమాంబ జాతర మహోత్సవం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామపెదదలు గ్రామ పరప్రజల పాల్గొని విజయవంతంచేయాలని కోరారు.శ్రీమరిడిమాంబ ఆలయ కమిటి అద్యక్షుల బలిరెడిడ శ్రీను, సభాధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు పిల్లా రవిపామల వసంతరావు వంకర అప్పల రాజు బుదిరెడ్డి అప్పారావు, బలిరెడ్డి శేఖర్ బదిరెడ్డి కన్నారావుగ్రామ పెద్దలుయూత్ నాయకులు సాయిన సన్యాసిరావు విందుల వరహాలు పట్టారామకృష్ణ బొండా ఈశ్వరరావు విందుల మోహన్రావు విండుదల రాజు ,బుదిరెడ్డి పైడ్రాజు విందుల సింహాచలం విందుల చందు మరిసా నాగేశ్వరరావు, సాలాపు నర్సింగరావు, సిరందాసు రాము, రొంకన రాము స్వయంవరపు కిషోర్‌గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బయోమెడికల్ రీసెర్చ్‌పై గీతంలో అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్ లేషన్ ఇనిషియేటివ్స్ (మూర్తి) పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో మాస్ స్పెక్ట్రో మెట్రి సదుపాయాన్ని ఉపయోగించు కుని బయో మెడికల్ పరిశోధనలలో ఏ విధంగా ప్రాజెక్టు లను నిర్వహించవచ్చో తెలియజేస్తు అధ్యాపకులకు నాలుగురోజుల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నాడు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం ప్రారంబించారు.గీతం విశాఖపట్నం హైదరాబాద్ బెంగ ళూరు ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన మూర్తి ప్రయోగశాలల ద్వారా ప్రపంచ స్థాయి పరిశోధ నలను నిర్వహించాలన్నది తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ డి ఎన్ రావు మాస్ స్పెక్ట్రో మెట్రి ఉపయోగించి చేయతగ్గ పరిశోధనలను వివరించారు ప్రోటియోమిక్స్ మెటబోలోమిక్స్ వంటి విశ్లేషనలకు మాస్ స్పెక్ట్రో మెట్రి ఎలా వినియోగించాలో తెలియజేశారు.ప్రోటీన్ కెమిస్ట్రీకి పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ,మాట్లాడుతూ బోధన పరిశోధన లలో అధ్యాపకులకు మెరుగైన పనితీరు ప్రదర్శించడానాకి ఈ తరహా శిక్షణా రూపొందించామని తెలిపారు కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ పరిశోధన సంస్థల నుంచి శాస్త్రవేత్తలు హాజరైయ్యారు.కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్‌దీప్‌దాస్ వింటర్ స్కూల్ పేరిట నిర్వహిస్తున్న ఈ శిక్షణ ద్వారా మాస్ స్పెక్ట్రో మెట్రి ద్వారా లభించే సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించటం పరిశో ధన ప్రాజెక్టులను నిర్వహించడం ఎలాగో తెలియజేస్తామన్నారు.కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ బాబా అనుశక్తి పరిశోధన కేంద్రం (బార్క్) విశ్రాంత శాస్త్రవేత్త గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫెసర్ బి వి ఆర్ టాటా,ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ పాల్గొన్నారు.

## గీతం ఐఇఇఇ విద్యార్థి విభాగం సమావేశం

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఇసిఇ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం మంగళవారం సమావేశం అయింది ఈసమావేశానికి ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ అనిల్‌కుమార్, ముఖ్యఅతిధిగా హాజరై రక్షణ రంగంలో యాంటెన్నా ప్రయోజనాలపై ప్రసంగించారు రక్షణ రంగంలో ఉపయోగించే క్షిపణుల డిజైనింగ్‌లో యాంటెన్నాలకు గల ప్రాధాన్యత ను వివరించారు. అల్టీమీటర్ యాంటెన్నాలతో పాటు రేడియో ఫ్యూజ్ ,సీకర్ టెలీకమాండ్ యాంటెన్నాల గురించి తెలియజేశారు. గీతం విద్యార్థులు రక్షణ రంగ పరిశోధనలపై ఎన్ఎస్‌టిఎల్ లో గల మ్యూజియంను సందర్శించాలని సూచించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి భరణి చంద్రకుమార్, ప్రొఫెసర్ జె బి సెవెన్_లైన్, ఐఇఇఇ విద్యార్థి విభాగం సలహాదారు డాక్టర్ కె ఎమ్ చిష్టి డాక్టర్ సూరిబాబు, నాయక్, డాక్టర్ యు రత్నకుమార్, డాక్టర్ కె రేణు, డాక్టర్ అరవింద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా పోలమరశెట్టి శ్రీనివాసరావు

విశాఖసిటీ, మార్చి 19 ప్రభాతవార్త

టీడీపీ విశాఖపట్నం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా పొలమరశెట్టి శ్రీనివాసరావు నియమించారు. ఈ మేరకు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆయన పార్టీ అధిస్థానం తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతలు తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు.

## గీతం దూర విద్య డిగ్రీ పిజి కోర్సుల అడ్మిషన్లు

విశాఖపట్నం, మార్చి 19,ప్రభాతవార్త

దూర ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి వివిధ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చదువు కొనసాగించాలనుకునేవారికి నామ మాత్రపు రుసుము తో డిగ్రీ పిజి కోర్సులు చదవుకునే అవకాశాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ లెర్నింగ్ (సిడిఎల్) ద్వారా అందుబాటులోకి తెస్తున్నట్లు సిడిఎల్ డైరెక్టర్ డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు.మొదటి దశలో బిఎ.బికామ్ డిగ్రీ కోర్సులతో పాటు ఎమ్ఎ ఇంగ్లీషులో పిజి కోర్సుకు ఈ ఏడాది ప్రవేశాలను కల్పిస్తున్నామని ఆయన వెల్లడించారు.యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గుర్తింపు తో నిర్వహిస్తున్న ఈ కోర్సులలో ప్రవేశం పొందేవారికి ఆన్‌లైన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందజేస్తామని తెలిపారు ఈ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలకు గీతం సిడిఎల్ వెబ్ సైట్‌ను పరిశీలించ వచ్చునన్నారు. ప్రవేశ ధరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని పూర్తి చేసిన ధరఖాస్తులను మార్చి 31వ తేదీ లోగా అందజేయవలసి ఉంటుందన్నారు.విశాఖ నగరంలోని వారు మరింత సమాచారం కోసం దొండపర్తి లో గల గీతం సిడిఎల్ కేంద్రాన్ని సంప్రదించవలసిందిగా డైరెక్టర్ సూచించారు.

## నిబంధనలకు లోబడి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా పాత్రికేయులు సహకరించాలి



### పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

అగనంపూడి,మార్చి 19, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో సార్వత్రిక ఎనినకలు సజావుగా నిబంధనలకు లోబడి జరిగేటట్టు పాత్రికేయులు సహకరించాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి, జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ సంయుక్తంగా పిలుపునిచాచరు. ఎపియడబ్ల్యుజె అనకాపల్లి జిల్లా కమిటి ఆద్వర్యంలో మంగళవారం సార్వత్రిక ఎన్నికలు- జర్నలిస్టుల పాత్ర అనే అంశంపై పరవాడ మండలం లంకెలపాలెం వద్ద ఎపియుడబ్లుజె పరవాడ ప్రెస్‌క్లబ్ సాయినాథ్ ఫంక్షన్ హాల్లో విలేకరులకు ఒకరోజు జరిగిన శిక్షణా తరగతుల్లో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రవిసభాష్ పట్టన్‌శెట్టి, ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, విలేకరులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలని సంయుక్తంగా సూచ చేసారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారు ఎన్నికల ప్రక్రియ పై క్షణ్ణమైన అవగాహన కలిగ ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో మీడియా పాత్ర చాలా కీలకమని,ఎన్నికల కమిషనర్ నియమ నిబంధనలను అనుసరించి మీడియావారు నడుచకోవాలని కోరారు. విలేకరులకు కలెక్టర్ కార్యలయంలో ఒక మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను తెలియచేసేందు మీడియా వారికి ఎన్నికల కమిషన్ వారిచే అధారిటీ లెటర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి నిబంధనలను అనురించాల, నామినేషన్ల పరిశీలన తుది జాబితా, ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం, ఓటింగ్ ప్రక్రియ ఏ విధంగజరుగుతుది. తమ కోటు ఏ పోలింగ్‌బూత్‌లో ఉన్నది తెల్సుకునే పద్దతులనుగురించి ప్రసారం చేస్తూ ఉండాన్నారు. మీడియా నిబ్దదతతో పనిచేయాలని ఎలక్షన్ అధికారులకు వాస్తవాలను తెలిసే విధంగా ప్రసారాలు ఉండాలన్నారు. కోడ్ వయిలెన్స్ ఎక్కడైనా జరిగితే సంబంధిత అధికారులకు తెలియచేయాలని, ఆ విధంగా మీడియాసహకరించాలని అనకాపల్లి జిల్లాలో ఏ విధమైన పటిష్టమైన చర్యలు చేపట్టారనేది వివరించారు. ఎక్కడైనా ఎన్నికలకు సంబంధించి ఎటువంటి విషయాలు దృష్టికి వచ్చిన తెలియచేసినట్టు సహకరించాలని పాత్రికేయులను కోరారు. ముందుగా డిపిఆర్ ఓ సాయిబాబు ఎన్నికల సమయంలో ఎటువంటి వార్తలురాయాలో అనేది శిక్షణను ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన జిల్లాకలక్టర్, ఎస్పీలను ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర జిల్లా ప్రతినిధులు, పరవాడ ప్రెస్‌క్లబ్ సభ్యులుఘనస్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ,సిఐబాలసూర్యారావు, ఎపియుడబ్ల్యుజె రాష్ట్రనాయకులు స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమద్దాల రాంబాబు, అనకాపల్లిజిల్లా ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, ప్రధానకార్యదర్శి కోరాడ చంద్రరావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, జిల్లా, అధ్యక్ష,కార్యదర్శులు వెంకటప్పారావు, జిల్లా అక్రిడేషన్‌కమిటి సభ్యులు శేఖర్, కోశాధికారి చిరికి లోకేష్, పరవాడ ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు బివిఎస్ రవికుమార్, జగదీష్, విశ్వనాథం, బాబు, శివాజీ, చందు, అనకాపల్లి , చోడవరం, ఎలమంచిలి, మాడుగుల , నక్కపల్లి, అచ్యుతాపురం, సబ్బవరం, మునగపాక, కసింకోట మండలాలకు చెందినప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మోటార్‌బైక్ ఢీకొని లారీ ఎక్కడంతో గిరిజన దంపతులకు తీవ్రగాయాలు : భర్త మృతి



రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామశివారున కాకరపాడు వైపు గల జీడిమామిడి తోట నుండి మోటార్‌బైక్‌పై శరభవరం ఇంటికి వస్తున్న గిరిజన దంపతులను వెనుక వైపు నుండి వేగంగా వచ్చిన లారీ డీకొట్టి వారిపై ఎక్కి వెళ్ళిపోవడంతో ఇద్ధరుకితీవ్రగాయాలు అయ్యాయని శరభవరం మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు తెలిపారు. శరభవరం గ్రామానికి చెందిన లోతా తమ్మారావు, భార్య అనసూయ ఇద్ధరూ కలిసి జీడిమామిడి తోటకు వెళ్ళి వస్తుండగా ఈప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన ఇద్ధరుని రాజవొమ్మంగి పిహెచ్‌సి తరలించగా పిహెచ్‌సి వైద్యాధికారిణి వైద్యసేవలను అందించి మెరుగైన అత్యవసర వైద్యానికి కాకినాడ రిఫర్ చేసారని లక్ష్మణరావు తెలిపారు.108 వాహనంలో తరలిస్తుండగా మార్గమద్యంలో తమ్మారావు చనిపోయాడని అన్నారు. ఏలేశ్వరం సిహెచ్‌సిలో మృతుని భార్య అనసూయ నుండి ఏలేశ్వరం పోలీసులు ప్రమాద వివరాలను నమోదు చేసారని లక్ష్మణరావు అన్నారు. అనసూయను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కాకినాడజిల్లా ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రి తమ్మారావు మృతదేహాన్ని పోస్టమార్టమ్ నిమిత్తం తరలించారు.

## సూరంపాలెం గ్రామశివారున చుక్కలదుప్పి మృతదేహం : పురుగులు పట్టి దయనీయం

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామశివారున కాలువ వద్ధ చుక్కలు దుప్పి మృతదేహాం ఉన్నట్లు అటవీశాఖఅధికారులకు మంగళవారం సాయంత్రం సమాచారం వచ్చిందని రాజవొమ్మంగి సెక్షన్ ఆఫీసరు రాము తెలిపారు. ఆప్రాంతానికి వెళ్ళి చూడగా,మూడేళ్ళు వయస్సుగల చుక్కలు దుప్పి మరణించి పురుగులు పట్టి ఉన్న మృతదేహం ఉన్నదన్నారు. మరణానికి గల కారణాలపై పశువైద్యాధికారి పోస్టమార్టమ్ చేయాల్సి ఉందని తెలిసింది.. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి బీట్ ఆఫీసరు దుర్గాప్రసాద్, లాగరాయి బీట్ ఆఫీసరు ఆనంద్‌బాబు, బేస్‌క్యాంపు సిబ్బంది కాశీ, కుమార్, లోవరాజు, కృష్ణ విధులను నిర్వహించారు.

## వాతంగి రహదారిపై గొర్రె, గేదెలు : ప్రయాణంలో జాగ్రత్తలను పాటించండి



రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కొమరాపురం నుండి వాతంగి, లోదొడ్డి పంచాయతీలకు వెళ్ళే రహదారిపై సాయంత్రం సమయంలో గొర్రె గేదెలు సంచరిస్తున్నాయి .ప్రయాణం చేసేవారు జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంది.పోతురాజు లుబాబు గండి ప్రాంతంలో గొర్రగేదెలు నీటి కోసం రోడ్డు దాటే ప్రయత్నంలో గుంపులుగా వస్తున్నాయని స్థానికులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి : ఐటిడిఎ పీఓ వి.అభిషేక్

ముంచంగిపుట్టు, మార్చి 19, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికాలకు పాడేరు ఐటిడిఎ పీవో, అరకు రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్ సూచించారు. మండలంలో గల లక్ష్మీపురం, బరడ, కించాయిపుట్టు, ఏనుగురాయి, మాకవరం, వనుగుమ్మ, రంగబయలు, బుంగాపుట్టు, బంగారుమెట్ట పంచాయితీలో ఉన్న 15 పోలింగ్ కేంద్రాలను మంగళవారం పాడేరు ఐటిడిఎ పిఓ వి.అభిషేక్ తనిఖీ చేశారు. కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా చేశారు. ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. లక్ష్మీపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను పీఓ అభిషేక్ పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఐసీడిఎస్ వారి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, గర్భిణీకు మంచి పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పీవో అభిషేక్ మాటా్లడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలు చేయాలని, ఎవరు అతిక్రమిచంఇన చర్యలు తప్పవని, సార్వత్రిక ఎన్నికలు విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు కలిసి కట్టుగా పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. తహశీల్దార్ రఫీజాన్, ఎన్నికల ప్రత్యేక అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల నియమావళి విధానాలను సచివాలయ సిబ్బంది పాటించాలి

### పలు సచివాలయ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలో ఎన్నికల నియమావళి విధానాలను తూచా తప్పకుండా పకడ్బందిగా సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం జీకేవీధి మండల పరిధిలో సంకాడ, పెదవలస, లక్కవరపుపేట, దేవరపల్లి సచివాలయాలను ఆయన సందర్శించారు. సచివాలయాల పరిధిలో ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు, పార్టీ సంబంధిత జెండాలు సచివాలయ భవనాలలో పార్టీ సంబంధిత ఫోటోలు లేకుండా వాటిని తొలగించేందుకు సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా పాటించి ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేటట్లు పాత్రికేయులు సహకరించాలి

### పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిబంధనకు లోబడి జరిగేటట్లు పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి, జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సార్వత్రిక ఎన్నికలు జర్నలిస్టుల పాత్ర అనే అంశంపై పరవాడ మండలం లంకెలపాలెం వద్ద ఏపీయూడబ్ల్యూజే పరవాడ ప్రెస్ క్లబ్ సారధ్యంలో సాయినాథ్ ఫంక్షన్ హాల్లో విలేకరులకు ఒకరోజు జరిగిన శిక్షణా తరగతుల్లో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టన్ శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ విలేకరులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలని సంయుక్తంగా సూచన చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారు ఎన్నికల ప్రక్రియపై క్షుణ్ణమైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో మీడియా పాత్ర చాలా కీలకమని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను అనుసరించి మీడియా వారు నడుచుకోవాలన్నారు. మీడియా వారికి ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఒక మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియను ప్రజలకు తెలియజేసేందుకు మీడియా వారికి ఎన్నికల కమిషన్ వారిచే అథారిటీ లెటర్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి నిబంధనలను అనుసరించాలి నామినేషన్ల పరిశీలన తుది జాబితా, ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం, ఓటింగ్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుంది తమ ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉన్నది తెలుసుకునే పద్ధతులను గూర్చి ప్రసారం చేస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఒక వారధిగా అనుసంధానకర్తగా మీడియా తనవంతు పాత్ర పోషించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ రోజున, పోలింగ్ అనంతరం పూర్తి వాస్తవాలను మాత్రమే ప్రసారం చేస్తూ ఉండాలన్నారు. మీడియా నిబద్ధతతో పనిచేయాలని ఎలక్షన్ అధికారులకు వాస్తవాలను తెలిసే విధంగా ప్రసారాలు ఉండాలన్నారు. కోడ్ వైలెన్స్ ఎక్కడైనా జరిగితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఆ విధంగా మీడియా సహకరించాలని అనకాపల్లి జిల్లాలో పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలు ఎటువంటి అవరోధాలకు చోటు లేకుండా సజావుగా జరిగేటట్లు అట్టా అధికారులు వీటి పాత్రికేయులు మరోపక్క ప్రజలు సహకరించాలని కోరారు. అందరం నిబంధనలకు లోబడి పని చేసినప్పుడు సజావుగా జరుగుతాయని ఆ ప్రతిఫలం పొందగలుగుతామని అన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో ఏ విధమైన పటిష్టమైన చర్యలు చేపట్టారు అనేది వివరించారు. ఎక్కడైనా ఎన్నికలకు సంబంధించి ఎటువంటి విషయాలు దృష్టికి వచ్చిన తెలియజేసినట్లు సహకరించాలని పాత్రికేయలను కోరారు. ముందుగా డిపిఆర్‌ఓ సాయిబాబా ఎన్నికల సమయంలో ఎటువంటి వార్తలు రాయాలో అనేది శిక్షణను ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, పరవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పరవాడ డిఎస్పి కెవి సత్యనారాయణ, సీఐ బాలసూర్యారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర రావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు వెంకట అప్పారావు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శేఖర్, కోశాధికారి చిరికి లోకేష్, పరవాడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు బివిఎస్ రవికుమార్, జగదీష్, విశ్వనాథం, బాబు, శివాజీ, చందు, అనకాపల్లి, చోడవరం, యలమంచిలి, మాడుగుల, నక్కపల్లి, అచ్యుతాపురం, సబ్బవరం, మునగపాక, కసింకోట, మండలాలకు చెందిన ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండ్లి కావిడి ఉత్సవంతో స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం ముహూర్తాన్ని అనుసరించి ఉత్సవ కావిడితో లాంఛనంగా ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా ఫాల్గుణ శుద్ధ దశమి బుధవారం (మంగళవారం) పునర్వసు నక్షత్ర యుక్త వృషభలగ్నంలో ఉదయం 10గి.కు పెండ్లి కావిడికి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా గ్రామంలో భక్తులు కొబ్బరి బోండాలు కుడుకలు పసుపు కుంకుమలు స్వామివారికి సమర్పించారు.

### స్వామివారికి నూతన ఇత్తడి గజవాహనం, బంగారు వక్షస్థల లక్ష్మీ...

స్వామివారి ఆలయంలో ముహూర్తాన్ని అనుసరించి 10గి.కు సుమారు రెండు లక్షల రూపాయలతో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జాస్తి వెంకటేశ్వరరావు దంపతులు తయారు చేయించిన నూతన ఇత్తడి గజవాహనమునకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత స్వామివారికి వాహనంగా అధిష్టింపు చేశారు. హైదరాబాద్‌కు చెందిన డా.భగవాన్, భవానీ దంపతులచే సమర్పించబడిన సుమారు 16 గ్రాముల బంగారంతో సుమారు ఒక లక్ష పదివేల ఆరువందల రూపాయలతో తయారు చేయించిన వక్షస్థల లక్ష్మీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారికి అలంకరించారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్

నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త


మండలంలో అన్ని పరీక్షా కేంద్రాలలో పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం పరీక్ష అనంతరం పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ రెండవరోజు హిందీ పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో అన్ని కేంద్రాలలో జరిగినట్లు ఆయన తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో 199 మంది హాజరుకావాల్సి ఉండగా 197 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. గురుకుల పాఠశాలలో 239 మందికి గాను 233, బాలుర ఉన్నతపాఠశాలలో 98మందికి గాను 90, వేంపాడు హైస్కూలు పరీక్షా కేంద్రంలో 219కి గాను208, గొడిచర్ల హైస్కూలు పరీక్షా కేంద్రంలో 244 కిగాను 237 మంది హాజరయ్యారని మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. మండలంలో అన్ని పరీక్షా కేంద్రాలలో కలిపి మొత్తం 999 మంది హాజరు కావాల్సి ఉండగా 965 మంది హాజరయ్యారని, 34 మంది పరీక్షలకు హాజరుకాలేదని గణాంకాలను తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాలలో చీఫ్, డీ.వో, ఇన్విజిలేటర్లు, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బందితో సహా సెల్‌ఫోన్లు పరీక్షా సమయంలో ఉన్నతాధికారులు ఆదేశాలమేరకు నిషేధించడం జరిగిందని ఆయన అన్నారు.

## నిబంధనలకు లోబడి వాలంటీర్లు వ్యవహరించాలి : ఆర్వో గీతాంజలి



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

వాలంటీర్లు ఎన్నికల్లో రాజకీయ ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్‌ఓ. కే.గీతాంజలి హెచ్చరించారు. తహశీల్దారులతో ఆమె మాట్లాడారు. ప్రచారాలు చేయడం ఓటర్లకు ప్రలోభ పెట్టడం చేస్తే కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. ఎంపీడీవోలు వాలంటీర్లకు స్పష్టంగా వివరించాలన్నారు. గ్రామాల్లో ఉద్యోగులు ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలన్నారు. ఎమ్మార్వోలు శ్రీకాంత్, వెంకట రమణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్య శాఖ గ్రీవెన్స్ డే నిర్వహించారు. దానికి నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు వినతిపత్రం డీఎంహెచ్‌కి ఇవ్వడం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా నాయకులు వి.వీరబ్రహ్మం, గోపీనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. (పీఎం పాలెం, ప్రభాతవార్త)

## అంతిమ విజయం ఎన్డీఏ కూటమిదే : పల్లా



గాజువాక, మార్చి 19, ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు బర్మాకాలనీ దుర్గాదేవి ఆలయంలో గాజువాక తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అంతిమ విజయం ఎన్డీఏ కూటమిదేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్‌కు మొండి చెయ్యి చూపించడం ఖాయం అని అన్నారు. ప్రతీ వార్డులో జనసేన తెలుగుదేశం బీజెపిల పార్టీల విస్తృత సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్, అధ్యక్షులు భాశెట్టి అప్పారావు, కార్యదర్శి తాటికొండ సుదర్శన్ రావు, పంచదార్ల ఉగ్రం,కోన వెంకట రావు, గోమాడా వాసు, బాలు నాయుడు, టీవీ మంగ, పీత రమణ, బొడ్డు సత్యారావు, అప్పలరాజు, పిల్లి అప్పారావు, తలరీ రమణ, రాజా, శ్రీధర్, సోములు, భాస్కర్, ఎలాంకి రమణ, మేర బాయ్, కన్నా రావు, మోహన్ రాజా, మురళి, సన్యాసి రావు, దుర్గ, మహిళలు పాల్గొన్నారు.

## రక్తహీనతను తరిమికొట్టాలి



గాజువాక,మార్చి 19,ప్రభాతవార్త

ప్రతి మహిళ రక్తహీనతను తరిమికొట్టి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని సెయింట్ ఆన్స్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి.అంజలీదేవి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ, బర్మా కాలనీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాలలో మంగళవారం ఆమె పౌష్టికాహారంపై ప్రత్యేక ప్రసంగం చేస్తూ మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ఫ్యాట్స్, విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్, ఫైబర్, నీరు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మినరల్స్ తక్కువ అయితే ఎనీమియా వస్తుందని, విటమిన్ “డి” తక్కువైతే చర్మ సంబంధ వ్యాధులు వస్తాయని ఆమె అన్నారు. సమావేశంలో యూనిట్-1 ప్రోగ్రాం అధికారి సంధ్యారాణి యూనిట్-2 ప్రోగ్రాం అధికారి నదియా, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఇందిరా కాలనీ,బర్మా కాలనీలలో సర్వేను కొనసాగించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో దేశభక్తి గేయాలను సాధన చేయడంతో పాటు వినియోగదారుల హక్కులు-బాధ్యతలపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. మొత్తం కార్యక్రమాలను ప్రోగ్రామ్ అధికారులు సంధ్యారాణి, నదియా పర్యవేక్షించారు.

## ఎన్నికల నియమావళి టీమ్‌లు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి19, ప్రభాతవార్త

జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎం.సి.సి., ఫ్లైయింగ్ స్క్వాడ్ వీడియో సర్వెలెన్స్, వీడియో వీవింగ్, స్టాటిక్ సర్వేలెన్స్, మీడియా మోనటరింగ్ టీమ్‌లు వారికి సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా గమనించడం, పరిశీలన, తనిఖీ చేయాలన్నారు. ప్రతీటీమ్‌కు మిగిలిన టీమ్‌లతో సంబంధం వుంటుందన్నారు. దానిని అనసరించి నియమావళి ప్రకారం తగిన చర్యలు చేపట్టవలసి వుంటుందన్నారు. నియమావళి ఉల్లంఘనలో భాగంగా పార్టీ లేదా అభ్యర్థుల ఖర్చు, ర్యాలీలు, సమావేశాలను, ప్రకటనలు, బ్యానర్ల అనుమతులు, వాటికయిన ఖర్చును లెక్కవేయడం నాయకుల ఉపన్యాసాలు మొదలైనవన్నీ ఫ్లైయింగ్ స్క్వాడ్ వీడియోలద్వారా వీవింగ్ టీమ్ గుర్తిస్తుందన్నారు. ఎం.సి.సి. టీమ్ మోడల్ కోడ్‌ను గమస్తుందని చెప్పారు. వీటన్నింటినుండి వచ్చిన అంశాలు, అభ్యర్థులు సమర్పించిన డాక్యుమెంట్లను బేరీజు వేసి చూస్తుందన్నారు. ప్రతి జిల్లాకు వ్యయ పరిశీలకులను నియమిస్తారని, వారికి అభ్యర్థులు సమర్పించిన ఖర్చును వివరించవలసి వుంటుందన్నారు. అలాగే వివిధ పత్రికలలో వచ్చిన ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌ను గుర్తించాలన్నారు. పత్రికలు, టీవీలు, సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ద్వారా వివిధ సంఘటనలలోని నిజానిజాలను వివరించాలన్నారు. ప్రసంగాలు ఏవిధంగా వున్నాయి, ప్రాంతాన్ని, సామాజికవర్గం, మతాలకు సంబంధించి ఎవరైనా మాట్లాడారా, దూషణలు వున్నాయా అన్నది తేల్చాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ ఈ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోపరేటివ్ ఆడిట్ అధికారి గోవిందరాజులు, జిఎస్ డబ్ల్యుఎస్ అధికారి మంజులవాణి, డిఎల్ డివో నాగలక్ష్మి, సిపివో రామారావు, పౌర సరఫంల శాఖ డి.ఎం.జయంతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జై భారత్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా కనిశెట్టి



అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

జై భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా కనిశెట్టి సురేష్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు జై భారత్ పార్టీ కార్యాలయం నందు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కాండ్రేగుల చక్రవర్తిని నియోజకవర్గ కన్వీనర్‌గా, పార్లమెంటు నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా ఆడారి శరత్ చంద్రను నియమించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షునికి వారందరు ధన్యవాదాలు తెలిపారు. నేటి నుండి వారు బాధ్యతలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మార్చి 19, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు రామ్మూర్తి పంతులు పేట, శివ నగర్, బాపూజీ నగర్, స్వర్ణ భారతి, ఎఎస్సార్ నగర్, అంబేద్కర్ నగర్ కోలనీ, ఎకెసీ కోలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ఎలక్షన్ మోడల్ కోడ్, రాజకీయ నాయకుల ఫోటోలు గల బ్యానర్స్, గోడపత్రికలు, కరపత్రికలు మొదలగు వాటిని తొలగించారని వీటి దృష్ట్యా ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డ్స్, రిపోర్ట్స్ పరిశీలించారు, సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఫార్మసీ, తగినన్ని మందులు అందుబాటులో ఉన్నవో లేవో చూసి సెంట్రల్ స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని సూచించారు. బుధవారం, శనివారం వ్యాది నిరోధక టీకాలు ఇప్పించాలని, దానికి తగినట్లుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమీషనర్ ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్శనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ పాల్గొన్నారు.

## పీకే గూడెంలో ఎన్నికలకు మేం సిద్ధం మా బూత్ సిద్ధం

### వైకాపా గెలవడం ఖాయం- జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం : పిఎసిఎస్ చైర్మన్ అరుణ్‌కుమార్



గూడెంకొత్తవీధి, మార్చి 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడం ఖాయం మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పందిరాయి కొత్తగూడెంలో ఎన్నికలకు మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ప్రభంజనం ఖాయమని మేలు జరిగితేనే ఓటేయమని అడిగే అర్హతను కూడా ఇతర రాజకీయ పార్టీలు కోల్పోయాయని వైకాపా పార్టీని ప్రజలు మళ్లీ కావాలంటున్నారని ప్రజలే వెన్నంటి ఉండి అఖండ మెజారిటీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సంక్షేమం దిశగా పనిచేసిన పార్టీగా వైకాపా చరిత్రలో నిలిచిపోతుందని మళ్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని జగన్మోహన్ రెడ్డికి బహుమానంగా ఇవ్వడానికి ప్రజలు నిర్భయంగా ముందుకు కదులుతున్నారని అన్నారు. వైసీపీ మండల కన్వీనర్ బాబి, శ్రీకాంత్, కన్నబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుని కిడ్నాప్‌కు విఫల యత్నం



హుకుంపేట, మార్చి 19, ప్రభాతవార్త

హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ ఒంటిపుట్టు గ్రామానికి చెందిన అడప సురేష్‌కుమార్(35) అనే గిరిజన యువకునికి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు అపహరించడానికి (కిడ్నాప్) విఫల యత్నం చేశారు. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం సురేష్ కుమార్ వంట చేయడానికి కట్టెలు తేవడానికి తమ సమీపానగల స్మశాన వాటిక దగ్గర మంగళవారం పది గంటల సమయంలో వెళుతుండగా కొంతమంది రహదారి పక్కన ద్విచక్ర వాహనంతో కాపుకాచుకుని ఉండగా ఇది గమనించలేని యువకుడు కొండవైపు వెళుతుండగా అతని వెనుక నుండి పట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే వారు ఎందుకు పట్టు ఉంటున్న ప్రయత్నం చేస్తున్నారో అర్థం కాక ఒక్కసారిగా పరుగులు తీశాడు. అదే సమయంలో గ్రామ సమీపంలో కొంతమంది గ్రామస్తులు ఉండగా జరిగిన విషయం వారికి చెప్పగా వారందరూ కలిసి వారి ఆచూకీ కోసం కలియతిరిగారు. అప్పటికే ఒరిస్సా వైపు వాహనాలతో ఉడాయించారు. అయితే వీరి వద్ద ఎటువంటి వాహనాలు లేకపోవడంతో వారిని పట్టుకోలేకపోయారు. కిడ్నాప్ చేయడానికి చూసిన వ్యక్తులు ఒరిస్సా వైపు వెళ్లినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. కావున గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నారని వారి కోసం పోలీసులు ప్రత్యేక నిఘా వేయాలని పలువురు జనులు కోరుతున్నారు.

### జగన్‌ను మళ్ళీ ముఖ్య మంత్రిని చేసేందుకు

## వైకాపా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

### సంక్షేమం, అభివృద్ధి వైకాపాతోనే : తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక, మార్చి 19,ప్రభాతవార్త

పేదల పెన్నిధి,సంక్షేమ వారధి వైఎస్ జగన్మోహనరెడ్డిని మళ్ళీ ఏపీకి ముఖ్యమంత్రిని చేసేందుకు వైకాపా శ్రేణులు సైనుకుల్లా పని చేయాలని గాజువాక ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ వైకాపా డిప్యూటీ కో-ఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి పిలుపునిచ్చారు. గాజువాక నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 64వ వార్డ్ వెంకన్నపాలెం రామాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యకర్తలు సమావేశంలో గాజువాక వైకాపా విజయాన్ని ఆకాంక్షిస్తూ నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక సర్వతో ముఖాభివృద్ధికి విశేష కృషి చేశానని అన్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలోనే హౌస్ కమిటీ, ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలు, ఏపీఐఐసీ ల్యాండ్ సమస్యలు పరిష్కరింపబడ్డాయని నాగిరెడ్డి తెలిపారు. అనేక దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించామన్నారు. వేల కోట్ల రూపాయలతో ప్రతీ వార్డును అభివృద్ధి పదంలో నడిపామని అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామని, నిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.మళ్ళీ నియోజకవర్గంతో పాటు, రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలంటే ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా ఉండాలని అన్నారు. తిప్పల కుటుంబం ముఖ్యమంత్రి జగన్ వెంటే ఉంటుందని అన్నారు. 2019లో తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు అని అన్నారు. యువనాయకులు తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వలన పేదవాళ్లకు మేలు కలుగుతుందని చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రెండు లక్షల 85వేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పారిశ్రామిక వాడల అభివృద్ధి జరిగిందని, పలువురికి ఉపాధి అవకాశాలు కూడా లభించాయని దేవన్ తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే విశాఖపట్నం మరింతగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో అన్ని పథకాలు నేరుగా అందజేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. వైకాపా విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త మంత్రి గుడివాడ, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, నాయకులు ధర్మాల శ్రీను, పల్లా చిన్న తల్లి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కోడ్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవు

### ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



పాడేరు, మార్చి19, ప్రభాతవార్త

మోడల్ కోడ్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాల్లో ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులు, నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణలు, ప్రభుత్వ స్థలాలు ప్రచార హోర్డింగులను నిర్మూలించాలని చెప్పారు. ప్రైవేటు భవనాలపై హోర్డింగులు ఏర్పాటు చేస్తే సంబంధిత భవన యజమాని అనుమతి పొంది ఉండాలన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థల దగ్గర ప్రచార బోర్డులు ఏర్పాటు చేయకూడదన్నారు. ఈ వి యంల వినియోగంపై పోలింగ్ అధికారులకు ఏప్రిల్ 12న మొదటి విడత, మే 1న రెండవ విడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత రంపచోడవరం నుండి పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్ డి.ఆర్.ఓ పద్మావతి, నోడల్ అధికారులు డి.ఎల్.పి.ఓ, పి.ఎస్. కుమార్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్‌కుమార్ రావు, డిపిఆర్‌ఓ పి.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు, చిరుధాన్యాల విలువ హెచ్చింపుపై శిక్షణా కార్యక్రమం



పాడేరు,మార్చి19,ప్రభాతవార్త

పాడేరు మండలం వంజంగి పంచాయితీ కొత్తవలస, బొర్రమామిడి గ్రామాలలో నాబార్డు సహకారంతో స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో 15 రోజులు మైక్రో ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎంఈడిపి) శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. కొత్తవలస గ్రామంలో మహిళలకు చిరుధాన్యాలతో అల్పాహారం తయారీపై బొర్రమామిడి గ్రామ మహిళలకు పసుపు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ మీద శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలు (సర్టిఫికేట్) యూనియన్ బ్యాంక్ ఎల్‌డిఎం ఎస్.రవితేజ, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ (ఆర్డీఓ) ప్రవీణ్ పాల్గొని వారి చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. మహిళలు వారు నేర్చుకున్న వాటి మీద ఔట్ లేట్(షాప్) పెట్టగలిగితే, వారికీ బ్యాంక్ నుండి కావలసిన సహాకారం అందిస్తామని, మహిళలు అందరు వారు చేసిన వంటకాలలో ఏమైనా రెండు రకాలను తయారు చేసి మార్కెటింగ్ చేయగలిగితే మంచి ఆదాయం పొందవచ్చని ఎల్‌డిఎం ఎస్.రవితేజ తెలిపారు. కొత్తవలస మహిళా రైతులు సామ పులిహోర, జొన్న, రాగి బిస్కెట్స్, కొర్ర పాయసం, జొన్న కుడుము, ఇలా 24 రకాల వంటకాలను చిరుధాన్యాలతో తయారు చేశారు. అలానే బొర్రమామిడి మహిళలు పసుపు పొడి, పసుపు పచ్చడి, పసుపు హల్వా, పసుపు పాలు తయారు చేశారు. శిక్షణలో ప్రతిభ చూపిన మహిళలకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ టి-కెవికె దివ్య సుధ, రోస్ మేరీ రైతులకు 15 రోజులు శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మహిళా రైతులను పసుపు ప్రాసెస్సింగ్ యూనిట్ వి.మాడుగుల, చిరుధాన్యాల అల్పాహారశాల విశాఖపట్నంలకు ఎన్‌క్లోజర్ (క్షేత్ర పర్యటన)కు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో స్మైల్ సంస్థ డైరెక్టర్ మురళి, రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చిల్లర దొంగతనాలు



హుకుంపేట, మార్చి 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలో చిల్లర దొంగతనాలు వరుసగా జరుగుతుండడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయంలో పోలీసు గస్తీ లేకపోవడంతో రవికుమార్ అనే పోలీస్ కానిస్టేబుల్ కారు ముందు అద్దాలను పగలకొట్టి కారులో ఉన్న విలువైన వస్తువులు దొంగతనం చేయడానికి విఫలయత్నం చేశారు. అదేకాక గ్రామానికి చెందిన కోరుబిల్లి నరేష్‌బాబుకు చెందిన కారును కూడా ముందు అద్దం పగలగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నించారు. అదే కాక ద్విచక్ర వాహనాలు పెట్రోలను ప్రతిరోజు దొంగతనం జరుగుతూనే ఉంది అయితే రోడ్డు మీద ఉంటున్నటువంటి ఆటో రిక్షాలు, ద్విచక్ర వాహనాల వీల్ క్యాప్‌లు కూడా దోచుకుని పోతున్నారు. గతంలో మెయిన్ రోడ్‌లో సీసీ కెమెరాలు ఉండటంతో కొంత వరకు దొంగతనాలు తగ్గుముఖం పట్టాయి అయితే ఈ మధ్యకాలంలో సీసీ కెమెరాలు మరమ్మతులకు గురికావడంతో వాటిని మరమ్మత్తులు చేయించే నాధుడే కరువయ్యారు. అప్పటినుండి గ్రామంలో ఏదో మూలాన చిల్లర దొంగతనం జరుగుతూనే ఉంది. గ్రామంలో తరచూ చిల్లర దొంగతనాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. కావున రాత్రి సమయాలలో పోలీసు గస్తీ ఏర్పాటు చేసినట్లయితే ఆకతాయిలు దొంగతనాలు చేయకుండా కొంతవరకు నిరోధించవచ్చని గ్రామస్తులు వాపోతున్నారు. తమ విలువైన వాహనాల అద్దాలను పగల గొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకుని చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలీసుల చొరవతో మారుమూల ప్రాంతాలలో ఆఫ్లైన్ విధానంలో రేషన్ అందజేత


### ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం తోడుగా ఉంటుంది : సీఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి,మార్చి 19, ప్రభాతవార్త

మండలంలో ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం అన్నివేళలా తోడుగా ఉంటుందని జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గతవారం సప్పర్ల వారపు సంతలో గాలికొండ, అమ్మవారి దారకొండ పంచాయితీల ప్రజలు ఆన్లైన్లో రేషన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని తమ గ్రామాలలో ఇంటర్నెట్ సదుపాయం లేని కారణంగా రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదని పోలీస్ యంత్రాంగాన్ని ఆశ్రయించడం జరిగింది. తక్షణమే సంబంధిత అధికారులతో సీఐ అశోక్ కుమార్, ఎస్సై అప్పలసూరి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి ఆఫ్లైన్ విధానంలో రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన సంబంధితపై అధికారులు ఆఫ్లైన్ విధానంలో రేషన్ పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మంగళవారం మారుమూల గ్రామాలైన మైనకోట, బుగ్గిరాయి, గుర్రాల గొంది, గొడుగు రాయి, సప్త పాడు, పాత్రుని గుంట, బత్తునూరు, చిలక వీధి గ్రామాలకు బియ్యం పంపిణీ వాహనంతో గ్రామానికి చేరుకుని రేషన్ సరుకులు పంపిణీ చేశారు. మారుమూల గ్రామాలలో ఆఫ్లైన్ విధానంలో రేషన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులందరికీ సక్రమంగా రేషన్ అందుతుందని దీంతో ప్రజలకు రేషన్ తీసుకుని కష్టాలు తీరుతాయన్నారు. ప్రజలకు అన్నివేళలా తాము తోడుగా ఉంటామని గ్రామాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఆన్లైన్ రేషన్ పంపిణీ ఇబ్బందులను గుర్తించి ఆఫ్లైన్లో రేషన్ పంపిణీ సహకరించిన పోలీసు యంత్రాంగానికి రెండు పంచాయితీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి అభినందనల వెల్లువ



గాజువాక,మార్చి 19,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ వైఎస్‌ఆర్సిపి డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డికి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చిన్నతల్లి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపి నాయకులు పల్లా పెంటారావు, ప్రమీల, పుష్ప రామలక్ష్మి, అన్నపూర్ణ, స్వాతి, విజయలక్ష్మి, జోసెఫ్, వెంకటేష్, కనక అభినందనలు తెలిపారు.

## కశింకోటలో క్షయ నివారణపై అవగాహన ర్యాలీ

కశింకోట మార్చి 19 ప్రభాతవార్త



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంసందర్భంగా కశింకోట ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరుపతిరావు ఆధ్వర్యంలో తన వైద్య సిబ్బందితో క్షయవ్యాధి నివారణపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టరు తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహనతో ఉండాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ధనిక,పేద,లింగ వర్గ భేదం లేకుండా టీబీ వ్యాధి సోకుతుందని తెలిపారు.అనుమానిత టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ప్రపంచ దేశాలతో పోలిస్తే మన దేశంలో క్షయవ్యాధి అధికంగా ఉందన్నారు.ఒకరి నుండి మరొకరికి గాలి ద్వారా టీబీ వ్యాధి వ్యాపించి చెందుతుందని తెలిపారు.ఈ వ్యాధి ఊపిరితిత్తులకు మరియు ఇతర అవయవాలు కూడా సోకుతుందని అన్నారు.ఈ వ్యాధి వ్యాపిస్తే ఆరు నెలలు మందులు వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పరమానందరావు, సిహెచ్ఓ సత్యవతి,స్టాఫ్ సూపర్వైజరు వెంకటరమణ,పద్మజ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలో వైద్యుడు డా॥ సతీష్ రాజు ప్రతిభ

ఆరిలోవ, మార్చి 19, ప్రభాతవార్త



మార్చి 21, 22 తేదీల్లో జర్మనీలో మ్యూనిచ్‌లో జరుగనున్న స్మిత్ అండ్ నేఫ్యూ అడ్వాన్స్‌డ్ హిప్ నావిగేషన్ కోర్సుకు హాజరు కావాలని అపోలో సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఐ. సతీష్‌రాజు ఆహ్వానించి నట్లు ఆరిలోవ అపోలో యాజమాన్యం ఒక ప్రకటన లో తెలిపారు. డా॥ సతీష్ రాజు ఈ ప్రతిష్టా త్మక కార్యక్రమానికి ఎంపిక కావడం రోబోటిక్ టోటల్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సల్లో అతని అసాధా రణ నైపుణ్యాన్ని నిరూపిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంపికైన ఇద్దరు భారతీయ సర్జన్లలో డాక్టర్ సతీష్‌రాజు ఒకరని, స్మిత్ అండ్ నేఫ్యూ దాని రోబోటిక్ హిప్ సర్జికల్ సిస్టమ్ ను మే 2024లో ఆపోలో ఆసుపత్రిలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. దేశంలోని ఆరు సిఐటిలా హిప్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌లలో ఒకటిగా గుర్తించబడినందుకుఎంతో ఆనందంగా ఉందని, ఇది మన విశాఖ నగరానికే కాక మన రాష్ట్రానికి ఎంతో గౌరవం తెచ్చే ప్రత్యేకత అని తెలిపారు.

## పదోతరగతి పరీక్షా కేంద్రాలను యంఇఓ తనిఖీలు : ఏడుగురు గైర్హాజర్

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో మంగళవారం నాలుగు పరీక్షా కేంద్రాలను మండల విద్యాధికారి..1 ఎల్.రాంబాబు తనిఖీలను నిర్వహించారు.నాలుగు కేంద్రాల్లో హిందీ పరీక్షకు 451 మంది విద్యార్థులకు ఏడుగురు విద్యార్థులు హాజరుకాలేదని యంఇఓ.1 ఎల్.రాంబాబు తెలిపారు. జెడ్పిలో 122 మందికి 120, రాజవొమ్మంగి బాలుర ఆశ్రమస్కూల్ కేంద్రంలో 119 మందికి 117 మంది, రాజవొమ్మంగి జెడ్పి హైస్కూల్ కేంద్రంలో 142 మందికి 139 మంది, సింగంపల్లి పరీక్షా కేంద్రంలో 58 మందికి 58 మంది హాజరైనారన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్‌సూపరింటెండెంట్లు కారం శ్రీను, బి.చిన్నబాబు, యం.ఆనంద్‌బాబు, కె.వరప్రసాద్ పాల్గొన్నారు.

## కుక్కలు కోట్లాటలో ఎముకలు విరిగిన వృద్ధురాలు : మెరుగైన వైద్యానికి తరలింపు

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ పాతవెలగలపాలెం గ్రామంలో మంగళవారం కుక్కలు కోట్లాటలోపడి గ్రామానికి చెందిన జాగు సత్యవతి (75)సం. అనే వృద్ధురాలకు ఎడమ కాలు గాయాలు కావడంతో జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. వైద్యాధికారిణి డా.యామిని ప్రియ వైద్యపరీక్షలు చేసి కాలు విరిగినట్లు గుర్తించి కట్లు వేసి మెరుగైన వైద్యానికి ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. 108 వాహనంలో సత్యవతిని పైలెట్ గవర్రాజు, ఇయంటి అర్జున్ తరలించారు.

## పిట్సుతో గర్భవతిని మెరుగైన వైద్యానికి తరలింపు : డా,యామిని ప్రియ

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ పూదేడు గ్రామానికి చెందిన గిరిజన మహిళ, గర్భవతి అయిన బూసరి బాలమణి (23) సం.కి పిట్సు రావడంతో జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. డా.యామిని ప్రియ వైద్యపరీక్షలను చేసి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా ఆడ్డతీగల 108 వాహనంలో తరలించారు. చెరుకుంపాలెం గ్రామానికి చెందిన మీసాలల్లి పద్మావతి (45)సం.అనే మహిళాపై కోతి దాడి చేయడంతో ఎఆర్వి వ్యాక్సిన్ వేసినట్లు డా.యామిని ప్రియ తెలిపారు. స్టాఫ్‌నర్స్ లోవతల్లివేణి వైద్యసేవలను అందించారు.

## కేంద్ర ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 105 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కిండ్ర గ్రామంలో మంగళవారం జరిగిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 105 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చినట్లు లాగరాయి పిహెచ్‌సి డా.కె.ఉషశ్రీ తెలిపారు. ఈకార్యక్రమంలో డా.ఉషశ్రీ, సిహెచ్ఓ దైవకృపాచార్యులు, యం.ఎల్.హెచ్.పి బాగ్యలక్ష్మి, ఎఎన్ఎమ్ వెంకటలక్ష్మి, ఎలిటి విశ్వారెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, 12 మంది ఆశకార్యకర్తలుపాల్గొన్నారు.

## 21శోభనబాబు చిత్రగీతాలు పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



ఈనెల 21న నటభూషణ్ శోభన్‌బాబు 16వవర్ధంతి సందర్భంగా ఈనెల 21న శోభన్‌బాబుచిత్రగీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు ఘంటసాల స్వోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థా పక కార్యదర్శివెన్నా తిరుమల రావు తెలిపారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం సాయంత్రం ఎంవిపి కాలనీ లో గల సంస్థకార్యాలయంలో సినీ నిర్మాత, ఉపకార్ సేవ ట్రస్ట్ ఛైర్మన్‌సంధ్ర అద్యశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెన్నాతిరుమలరావు మాట్లాడుతూ కుటుంబ కథా చిత్రాల కథానాయకుడు శోభన్‌బాబు స్మారకార్థంగా ఈనెల 21న ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జరిగేసినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ప్రజాదరణ పొందిన ఈతాలు ఆలపిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా శోభన్‌బాబు వీరాభిమాని కోపూరుసుధాకరరాజును శోభన్‌బాబు స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఇందిరాసోహిణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవిజయగణపతి చతుర్థ వార్షికోత్సవ వేడుకలు

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



శ్రీవిజయగణపతి చతుర్థ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం 95వ వార్డు పరిధిలో గల పురుసోత్తమ పురం దరినున్న కంఫర్ట్ హోమ్స్ ప్రాంగణం ఆధ్యాత్మిక వేదికవద్దసంప్రదా యరీతిసాగాయి. ఆలయ ప్రాంగనాన్ని పుష్పమాలికలతో...పద్మత దీప కాంతులతో శోభిల్లేసి రంగవల్లికలతో ముస్తాబు చేసారు. పరిసరప్రాంతాలైన జీవి కాలనీ, హెచ్‌బికాలనీ నివాసులు తరలిరాగా ఇక్కడి నివాసితులు తొలుత కళాత్మకం లోఆత్మధ్యాహంతో పాల్గొని ఏకదంతుడైన గణనాథుని అర్చించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన వేడుకల్లో ఆవరణలో ఏర్పాట చేసిన మండపంలో విఘ్నరాజ హోమాన్నిసుబ్బారావు, రామకృష్ణంరాజు, వెంకటావు, వరదరాజులు దంపతులు పాల్గొనగా వేద మూర్తులు బొప్పెల్లి భాస్కర్ రావు శర్మ, ఉండ్రపల్లి రామారావు శర్మ నేతృత్వంలో శాస్త్రోయాగం నిర్వహించారు. కలశారాధన, గణపతి హావనం తర్వాత అలనంతకోటి భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. శ్రీవిజయగణపతి ఆలయ కమిటీ అధ్యక్షులు కె.రవీంద్ర, కార్యదర్శి ఎం.సుబ్బారావు, కోశాధికారి ఎం.చంద్రశేఖరరావు, టి.శ్రీదేవి,డి.సునీత ఎల్‌మహాదేవి,సుజాత తదితరులు కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్రపోషించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, మార్చి 19,ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించే నిమిత్తం 21వ తేదీ గురువారంన ఏపీ ట్రాన్స్ కో గాజువాక 132కేవీ టవర్ లైన్లు తీగలు మార్పు నిమిత్తం ఆకిలమెట్ట సెక్షన్ ఆఫీస్ సీతమ్మధార సబ్ డివిజన్ పరిధిలో 11కేవీ సీతాపేట ఫీడర్ 11కేవీ గురుద్వారా ఫీడర్, 11కేవీ శాంతి పురం ఫీడర్లు నను సంబంధించి ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. గురుద్వారా ఏరియా సీతాపేట ఏరియా శాంతిపురం ఏరియా జీవీకే ప్లాజా రమా హాస్పిటల్ ఏరియా సీతమ్మపేట మెయిన్‌రోడ్డు దుర్గా గణపతి ఆలయం ఏరియాలలో విద్యుత్ అంతరాయాలు వుంటాయని ఈఈ జోన్ 1విశాఖ సింహచలం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాలు..

### నేటి రాత్రి రథోత్సవం, కళ్యాణోత్సవం- ఏర్పాట్లు పూర్తి

నక్కపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

జిల్లాలో ఏకైక పుణ్యక్షేత్రమైన ఉపమాకలో ఈ నెల 19 నుంచి స్వామివారి తిరువార్షిక కళ్యాణోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతీ ఏటా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించడం పూర్వం నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఉపమాక ఆలయంలో పంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం శ్రీవారి సేవలు, ఉత్సవాలు జరుగుతుంటాయి. 28వ తేదీ రాత్రి పుష్పయాగోత్సవాలతో ఉత్సవాలు ముగుస్తాయి. కల్యా ణోత్సవాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఉపమాక వస్తుంటారు. బంధుర సరస్సులో వ్యర్థాలు, నాచు తొలగించారు. నీరు ఎక్కువగా వుండడంతో భక్తులెవరూ లోపలికి వెళ్లకుండా పెన్సింగ్ ఏర్పాటు చేశారు. కొండకెళ్లే మార్గంలో వృద్ధులకు ఇబ్బందుల్లేకుండా రెయిలింగ్ మరమ్మతు పనులు పూర్తి చేశారు. కింద ఆలయంలో భక్తులకు ఎండతీవ్రత లేకుండా క్లాత్ డెకరేషన్ చేశారు. ఆలయ ప్రధాన రాజగోపురం ఎదురుగా విశాలమైన రేకుషెడ్తో పాటు, టెంట్లుఏర్పాటు చేశారు. క్యూలైన్ల పనులు కూడా సోమవారం నాటికి పూర్తయ్యాయి. కళ్యాణోత్సవాలు సందర్భంగా బుధవారం తెల్లవారు జాము నుంచి గురువారం ఉదయం వరకూ స్వర్ణాభరణాలతో ఉభయదేవేరులతో కూడిన స్వామివారు భక్తులకు అపురూప దర్శనమిస్తారు. ఆలయ రాతి మండపంలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్త య్యాయి. నర్సీపట్నం డీఎస్పీ పర్య వేక్షణలో నక్కపల్లి సీఐ విజయ్కుమార్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్డివిజన్ పరిధిలోని పలు స్టేషన్ల నుంచి 150 మంది పోలీస్ సిబ్బందిని ఉపమాక వెంకన్న కల్యాణోత్సవానికి బందోబస్తు నిమిత్తం వినియోగించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల్లో చాలా మంది ఇక్కడ గరుడాద్రి పర్వతంపై ఏకశిలపై స్వయం వ్యక్తమైన స్వామి నిజరూపాన్ని దర్శించుకుంటారు. మంగళవారం ఉదయం ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు గొట్టు ముక్కల ప్రసాదాచార్యులు చెప్పారు. ఈ సందర్భంగా మాఢవీధుల్లో సాయంత్రం కావడి ఊరేగింపు. తదుపరి రాత్రి 10 గంటలకు అశ్వవాహనంపై స్వామివారి తొలి తిరువీధి సేవ జరుగుతుందని చెప్పారు.

### ఉత్సవాల షెడ్యూల్..

19మంగళవారం సాయంత్రం 6గం.కు అంకురార్పణ, కంకణధారణ, రాత్రి 10గం.కు అశ్వవాహనంపై తిరువీధి సేవ 20న ఉదయం 9.30గం.ల నుంచి 11గం.ల వరకూ పెద్దపల్లకీలో తిరువీధి సేవ, అష్ట దిక్పాలకుల ఆవాహనం, మధ్యాహ్నం ధ్వజారోహణం రాత్రి 9గం.కు ఎదురు సన్నాహ మహోత్సవం, రాత్రి 12గం.కు రథోత్సవం, తదుపరి స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం, 21వ తేదీ రాత్రి సర్వదర్శనాలు, రాత్రి 9గం.కు హంస వాహనంపై తిరువీధి సేవ 22వ తేదీ నిత్యహోమాలు, భక్తుల దర్శనాలు, 23న సదస్యం (పండితసభ), అనంతరం రాత్రికి పుణ్యకోటి వాహనంపై స్వామివారి ఊరేగింపు 24న సాయంత్రం సీహెచ్ఎల్‌పురం గ్రామం సమీపాన స్వామివారి తోట ఉత్సవం, రాత్రి 9గం.కు ఇత్తడి గజ వాహనంపై తిరువీధి సేవ, 25న మహాపూర్ణాహుతి, చక్రస్నానం, డోలోత్సవం, మధ్యాహ్నం రాజాధిరాజ వాహనంపై తిరువీధి సేవ, అనంతరం రాజయ్యపేట తీరం ఒడ్డున చక్రస్నానం, 26వ తేదీ నుంచి 28వ వరకూ మూడు రోజుల పాటు ఆలయం స్వామివారి పుష్పయాగోత్సవాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

## ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై కృషి చేద్దాం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ



పాడేరు, మార్చి19, ప్రభాతవార్త

ఎన్డిఏ కూటమిలో భాగంగా అరకు పార్లమెంట్ పరిధిలోని పాడేరు, అరకు, రంపచోడవరం అసెంబ్లీ, అరకు పార్లమెంట్‌లో బీజేపీ జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చెయ్యాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పాడేరు జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఎన్డిఏలో చేరిన టీడీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ నిరంకుశ పాలనాపై ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత, మహిళలు తీవ్ర అసహనంతో ఉన్నారని అన్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్‌గా చూడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనాలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ నిస్పృహలకు గురయ్యారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే వైసీపీ ప్రభుత్వం వాటికీ స్టిక్కర్‌లు వేసుకుందని ధ్వజమేత్తారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మరోసారి బీజేపీ, రాష్ట్రంలో ఉమ్మడి ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటు జరగాలని అన్నారు. ప్రజలందరిలో ఉన్న వైసీపీ వ్యతిరేకతను బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీలు తమ ఉమ్మడి అభ్యర్థులకు అనుకూలంగా మార్చు కోవాలని కోరారు. అరకు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీలో ఏ పార్టీ అభ్యర్థికి సీటు వచ్చిన అందరూ సమిష్టిగా పనిచేసి వారిని గెలిపించి, రాష్ట్ర, గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషి చెయ్యాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందోలి ఉమామహేష్, మినుముల గోపాల పాత్రుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ నందోలి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూర్ హెల్త్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కేర్ క్యాంపెనియన్ కార్యక్రమం

పీఎం పాలెం, మార్చి 19, ప్రభాతవార్త



నూర్ హెల్త్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి కేర్ క్యాంపెనియన్ జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, నూర్ హెల్త్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 54 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు. నూర్ హెల్త్ నుంచి డా.మేఘన సలేంద్ర, డా.గంగు నాయుడు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా డా.జిల్లా వైద్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డా.ఉమాపతి పాల్గొన్నారు. డా.జగదీశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు తమ జీవనశైలిని మరింత ఆరోగ్య వంతంగా పెంపొందించుకోవడానికి వివిధ అనారోగ్యాలకు కారణాలు తెలుసుకోవడానికి వ్యాధులు రాకుండా తగు నివారణ చర్యలు చేపట్టడానికి ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.బాలాజీ, డా.ఎంపి హెచ్ఈఓ శ్రీనివాస్, రవిశంకర్, సీహెచ్ఓ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో చెట్టుపల్లి సర్పంచ్

### నాగరత్నంతో 30 కుటుంబాలు చేరిక

నర్సీపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన సర్పంచు గజాల నాగరత్నం అమెభర్త గజాల రాజారావు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు కార్యకర్తలు నాయకులు 30 కుటుంబాలు నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు వీరికి మెడలో కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రులు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజవర్గంలో అభివృద్ధి చేసి చూపించింది తెలుగుదేశం పార్టీ అని ఒక గవర్నమెంట్ హాస్పిటల్ కట్టించింది ఒక డిగ్రీ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ ఐటిఐ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ కట్టించింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. అంతే కాకుండా ప్రతి పల్లెటూర్లోనూ మట్టి రోడ్లను సిసి రోడ్లుగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు రేపు జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించవలసిన అవసర మనందరిపైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా చెట్టుపల్లి సర్పంచి నాగరత్నం మాట్లాడుతూ గత గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలవడం జరిగిందని అయితే నర్సీపట్నం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ తోటి మాత్రం అభివృద్ధి జరుగుతుందని అందులో భాగంగా మాజీ మంత్రి అయ్యన్న ఆధ్వర్యంలో నాతోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్, నాయకులు కార్యకర్తలు జాయిన్ అవ్వడం జరిగిందని జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుకల రమణమ్మ పార్టీ ప్రెసిడెంట్ లాలం శ్రీరంగ స్వామి, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికలలో విజ్ఞత చూపాల్సిన సమయం ఆసన్నమైయింది

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, మార్చి 19, ప్రభాతవార్త

ప్రజాగళం పేరుతో నిర్వహించిన సభలో ఎక్కడ కూడా ప్రజల ప్రస్తవన లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. అధికార దాహం తప్ప జనం సమస్యలు మూడు పార్టీలకు పట్టలేదు. ఈసారి ఎన్‌డిఏకు ఓటు వేస్తే అభివృద్ధికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో పునాది వేయకుండా మళ్ళీ ఓటు వేస్తే పునాది వేస్తాము అంటే ప్రజలు నమ్మేది ఎలా అని మూల వెంకటరావు ప్రశ్నించారు. పార్టీల పునర్ కలయిక రాష్ట్ర పునర్నిర్మాణంనకు అనడం ఒట్టి బూటకం అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడానికి వైసీపీ కారణం అయితే ఇస్తామన్న హోదా, విభజన హామీలు ఇవ్వన్ని బీజేపీని ఏమనాలి అని మూల వెంకటరావు ప్రశ్నించారు. బీజేపీ ఉతిత్తి మాటలకు టీడీపీ, జనసేన మహనందం పొందారు. బీజేపీని పొగడడంలో పోటీ పడ్డారు. కేంద్రంలో పీఠం ఎక్కాక బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో ఏమి చేశారు. వచ్చే ఐదు ఏళ్లలో కూడా ఏమి చేస్తారో చెప్పలేదు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్న బీజేపీ నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏమిచ్చిందో చెప్పాలని అన్నారు. విభజన చట్టంలోని హామీలు ఎందుకు ఇవ్వలేదో చెప్పకుండా దాటావేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం ప్రత్యేక హోదా పైన చేస్తారని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోకి అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ చేత ప్రత్యేక హోదాపై మొదటి సంతకం చేయిస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో హామీ ఇచ్చారని అన్నారు. కావున రాష్ట్ర ప్రజలు ఈ 2024 ఎన్నికలలో విజ్ఞత చూపాల్సిన సమయం ఆసన్నమైయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.

## అమ్మ బాబోయ్ మళ్లీ వచ్చారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో చెడ్డీ గ్యాంగ్ అలజడి మళ్లీ మొదలైంది. శివారు ప్రాంతాలే టార్గెట్‌గా డేంజరస్ గ్యాంగ్ దొంగ తనాలకు పాల్పడుతుండటం భయాందోళనకు గురిచేస్తోంది. నగరంలో దొంగతనాలకు ప్రయత్నించి చెడ్డీ గ్యాంగ్ హడలెత్తించింది.

### అందరూ ఉన్న ఇళ్ళల్లోనే దొంగతనం చేయడం చెడ్డీ గ్యాంగ్ ప్రత్యేకత..

తాజాగా పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో సత్యనారాయణపురంలో ఓ ఇంట్లో దూరి చెడ్డీ గ్యాంగ్ దొంగతనానికి ప్రయత్నించారు. పోలీసుల సమాచారం మేరకు ఆదివారం అర్ధరాత్రి 1గంట నుంచి 1.30గం.ల ప్రాంతంలో సత్యనారాయణపురంలోని యారబాటి రమణమూర్తి ఇంటిలో చెడ్డీగ్యాంగ్ చోరీకి విఫలయత్నం చేసింది. ఇంటి ప్రధాన ద్వారం గ్రిల్స్‌కు ఉన్న ఐరన్‌నెట్‌ను డ్రిల్లింగ్ మిషన్‌తో కట్ చేసి తెరిచారు, అనంతరం ఉన్న తలుపు గడియ వద్ద డ్రిల్లింగ్ యంత్రంతో రెండు రంధ్రాలు వేసి తలుపులు తెరిచి ఇంటిలోకి ప్రవేశించారు. ఇంటిలో యారబాటి రమణమూర్తి కుమారుడు లక్ష్మీభరద్వాజ్ దంపతులు నిద్రిస్తున్న గదిలోకి ప్రవేశిస్తున్న క్రమంలో ఆ దంపతులకు మెలకువ రావడంతో ఎవర్రా మీరు అంటూ గట్టిగా కేకలు వేశారు. లక్ష్మీభరద్వాజ్ తండ్రి రమణమూర్తికి మెలకువ రావడంతో విద్యుత్ షాక్ వల్ల కేకలు వేసినట్లు భావించిన ఆయన పరుగెత్తుకుని వెళ్లి ఇంటి విద్యుత్ మెయిన్‌ను ఆపేశాడు. ఆ సమయంలో చెడ్డీగ్యాంగ్ చేతిలో ఉన్న వస్తువుతో విచక్షణారహితంగా లక్ష్మీభరధ్వాజ్‌ను కొట్టి బయటకు వెళ్లిపోయారు. దొంగల దాడిలో తలకు, చేతికి తీవ్రగాయాలు కావడంతో లక్ష్మీభరధ్వాజ్ విశాఖలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన విశాఖ సీపీ..

ఏపీఎస్‌పీ బెటాలియన్‌కు ఎదురుగా ఉన్న అయినాడ పంచాయితీలోని సత్యనారాయణపురం విశాఖ పరిధిలోకి వస్తుంది. చెడ్డీగ్యాంగ్ దాడి సమాచారం తెలుసుకున్న విశాఖ సీపీ రవిశంకర్ సంఘటన స్థలానికి చేరుకుని రమణమూర్తి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు.

### ఫొటోలు విడుదల చేసిన పోలీసులు..

విశాఖలోని సత్యనారాయణపురంలో ఓ ఇంట్లోకి వచ్చిన దొంగల్లో ఇద్దరూ కేవలం నిక్కర్లతోనే ఉన్నట్టు బాధితులు తెలిపారు. బెల్టు ధరించి కనిపించడంతో వచ్చింది చెడ్డీ గ్యాంగ్ సభ్యులేనని అనుమానం వ్యక్తం చేశారు. పైగా వీరికి సహకరించేందుకు మరో ఇద్దరు కూడా వచ్చి ఆ ప్రాంతం వెలుపుల నక్కినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ సంఘటనలో ఆస్తి చోరీ కాకపోయినప్పటికీ దాడి చేయడంతో పద్మ నాభం పోలీసులు దీనిపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అనుమానితుల ముఖచిత్రాలు చూస్తే వారు చెడ్డీ గ్యాంగ్ సభ్యులగానే చెబుతున్నారు. దీంతో పోలీసులు కొన్ని ఫొటోలు విడుదల చేసి వీరిపట్ల అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించారు.

## అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు.. 268 మంది పరీక్షలకు గైర్హాజర్

పాడేరు, మార్చి19,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండవ రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో 11,118 మంది రెగ్యులర్ విద్యార్థులు, 93 మంది ప్రైవేటుగా విద్యార్థులు హిందీ పరీక్షలు రాయవలసి ఉండగా ఇందులో19,942 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 269 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీరావు తెలిపారు. జిల్లాలో 65పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేలా 11 సిటింగ్ స్క్వాడ్, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్, 520 మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించామని డిఈఓ పేర్కొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదు చేయండి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మార్చి 19,ప్రభాతవార్త

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఎక్కడైనా రూల్స్‌కు వ్యతిరేకంగా అన్యాయం జరిగితే ఆ అన్యాయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. పాసు పుస్తకాలు, సర్వే రాళ్లపై, ఇళ్ల పట్టాలపై జగన్ ఫొటోలు ఉన్నాయన్నారు. టిడ్కో గృహాలకు వైసీపీ రంగులు తీయలేదని, చాలా గ్రామాల్లో వాటర్ ట్యాంకులకు, అంగన్వాడీ భవనాలకు వైసీపీ రంగులు వేశారని, వాటిని తొలగించలేదన్నారు. దీనిపై ఫొటోలు తీసి ఎన్నికల కమిషను, కలెక్టర్, ఆర్డీవోలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

## ప్రభుత్వహో ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనలకు అనుమతి లేదు

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించ రాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడలపై రాతలకు అనుమతి లేదని తేల్చిచెప్పారు. ఎన్నికల సంసిద్ధత, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా మంగళవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లిఖార్జున, జీవీఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసి అడిషనల్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, డిఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్.ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు హైవేలు, ప్రధాన రహదారులు ప్రక్కన ఇప్పటి వరకు ఉన్న హోర్డింగులను సమాన ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో వున్నందునహోనూతన అనుమతులు జారీ చేయరాదని ఆయన సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించ రాదని తేల్చిచెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు పరచడంలో ఎటువంటి అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియ మావళిని పటిష్టంగా అమలుపరచడం,ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టంను విస్తృత స్థాయిలో వినియో గించడం, సి- విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల సకాలంలో పరిష్కరించడం తదితర అంశాలపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ.వి.ఎంల రాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసి అడిషనల్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, డిఆర్వో కె.మోహన్‌కుమార్, ఆర్.ఓలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు

గాజువాక, మార్చి 19,ప్రభాతవార్త



గాజువాక జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జోన్-6 జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ డిసిపి పాల్గొని నగరంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ఎక్కడ రాజకీయ నాయకులకు సంబంధించిన హోర్డింగ్స్ గాని అలాగే వాల్పోస్ట్స్ గాని ఎక్కడా పెట్టరాదని పెట్టిన వాటిని త్వరితగతిని తొలగిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, టిపిబిఓ రేవతిలు పాల్గొని ప్లానింగ్ సెక్రటరీలకు ఇనస్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ప్లానింగ్ సెక్రటరీలకు మౌఖికమైనటువంటి ఆదేశాలు జారీ చేస్తూ, ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లయితే తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోన్లోని పలు సచివాలయాలకు చెందిన ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బెందాళం పద్మావతి

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

నేడు విశాఖకు విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు గురుతుల్యులు, వి.విజయసాయిరెడ్డిని స్థానిక ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్, ఏపీ కళింగ కార్పొరేషన్ బెందాళం పద్మావతి కలిశారు.



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు మొదలైన సందర్భంగా బుధవారం రాత్రి జరిగే రథోత్సవానికి సంబంధించి స్వామివారి ఆభరణాలు కట్టుదిట్టమైన భద్రత నడుమ సీఐ అంబటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు సమక్షంలో ఆలయానికి తీసుకొచ్చారు. ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం స్వామివారి అలంకరణకు తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా ప్రతిష్టాత్మంగా జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో డీఎస్పీ మోహన్ సారధ్యంలో సిఐ అంబటి విజయకుమార్ ఉత్సవాలకు వచ్చే బందోబస్తుకు పూర్తిస్థాయిలో వివరాలను పటిష్టమైన భద్రత విషయాలను వారికి వివరించారు. కళ్యాణోత్సవాల సందర్భంగా ఆలయంలో పెద్ద ఎత్తున లైటింగ్ ఏర్పాటు చేశారు. (నక్కపల్లి- ప్రభాతవార్త)

20 -3pg 9.qxd:20 -3pg 9.qxd 1/1/02 5:50 AM Page 1



# సమ్మర్‌లో సమస్యలు లేకుండా..

జిడ్డు చర్మం, మొటిమలు, వేడి వల్ల చర్మం పొడిబారడం.. ఇలా సమ్మర్ వస్తోందంటే చాలు. ఇబ్బంది పెట్టే సమస్యలెన్నో! వీటన్నింటి నుంచి విముక్తి పొందడానికి చాలామంది చాలా రకాల ప్రయత్నాలే చేస్తుంటారు. ఈ క్రమంలో సౌందర్య సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టక తప్పదు.

**స్నానానికి ముందు వద్దు..**
చర్మ సౌందర్యాన్ని దెబ్బతీసే వాటిలో మృత కణాలు కూడా ఒకటి. వీటివల్ల చర్మం డల్‌గా కనిపిస్తుంది. ఇవి చర్మానికి పోషకాలు అందకుండా చేసి, చెమట గ్రంథుల్ని మూసుకుపోయేలా చేస్తాయి. ఫలితంగా మొటిమలు, మచ్చలు.. వంటివి ఏర్పడతాయి. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా వీటిని తొలగించుకోవడం అవసరం. ఇందుకోసం స్నానం చేయడానికి ముందే ఏదైనా ఎసెన్షియల్ నూనెతో చర్మాన్ని మసాజ్ చేసుకోవాలి. ఆపై స్నానం చేసి.. మీ చర్మతత్వానికి సరిపోయే స్క్రబ్ సహాయంతో మృత కణాలను తొలగించుకోవాలి. ఫలితంగా చర్మానికి ఎలాంటి హానీ కలగకుండా వాటిని సులభంగా వదిలించుకోవచ్చు.

**తేమనందించడం ముఖ్యం..** అవాంఛిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవడం సహజమే. ఇందుకోసం వివిధ రకాల క్రీములు వాడడం, వ్యాక్సింగ్ చేయించుకోవడం.. వంటివి చేస్తుంటారు చాలామంది. అయితే వీటివల్ల చర్మం ఇరిటేట్ అయి ఎరుపెక్కడం, దురద రావడం..



ఇలా పలు సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి అవాంఛిత రోమాలను తొలగించుకోవడానికి ముందు, తర్వాత ఆ ప్రదేశంలో చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడం తప్పనిసరి. ఇందుకోసం చర్మతత్వాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ క్రీమ్‌లను ఎంపిక చేసుకోవాలి. వీటిలోని గ్లిజరిన్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి ఎలాంటి చర్మ సంబంధిత సమస్యలు ఎదురవకుండా చేస్తుంది. అలాగే వ్యాక్సింగ్ చేయించుకునే వారు పదే పదే కాకుండా.. వ్యాక్సింగ్‌కి, వ్యాక్సింగ్‌కి మధ్య కనీసం పదిహేను రోజులైనా గ్యాప్ తీసుకోవడం తప్పనిసరి. ఇలా షేవ్ చేసుకున్న వెంటనే పూల్స్ బీచ్‌లలోని నీటిలో ఈతకొట్టడం సరికాదు. దీనివల్ల ఆ నీటిలోని క్లోరిన్, ఉప్పు, సూర్యరశ్మి.. మొదలైనవాటి వల్ల చర్మంపై ట్యాన్ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి కనీసం 24 గంటల సమయమైనా గ్యాప్ తీసుకోవాలి.

**.చర్మం మెరుపు కోసం..** మనం తీసుకునే ఆహారం సైతం మేని మెరుపుపై ప్రభావం చూపిస్తుంది. అందుకే వేసవి కాలంలోనూ చర్మాన్ని తాజాగా మార్చుకోవడానికి, మెరిపించుకోవడానికి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఫలితంగా మచ్చలేని మెరిసే చర్మం సొంతమవుతుంది.

**ఇరవైనిమిషాల ముందు..**
ఏ కాలమైనా బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇది ఎండనించి మన చర్మాన్ని కాపాడుతుంది. అయితే దీని అవసరం వేసవి కాలంలో మరింత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బయటికి అడుగుపెట్టే ముందు కచ్చితంగా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. అది కూడా బయటికి వెళ్లడానికి కనీసం 20 నిమిషాల ముందే రాసుకోవాలట. అంతేకాదు.. ఇంటికి చేరుకున్న తర్వాత చల్లటి నీటితో ముఖం కడుకోవడం, స్నానం చేయడం తప్పనిసరి. అలాగే చర్మాన్ని తేమగా ఉంచుకోవడానికి మాయిశ్చరైజర్ రాసుకోవడమూ మర్చిపోవద్దు. అది కూడా చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాలి. ▯

# స్ఫూర్తినిచ్చే మహిళలు..

ఎంతో మందికి ఆదర్శంగా నిలిచే మహిళలు. తమను తాము బాగు చేసుకోవడంతోపాటు తమ చుట్టూ ఉన్న పరిస్థితులను కూడా తీర్చిదిద్దితే ఎలా ఉంటుందో ఈ యేడాది తెలుగు మహిళ నిరూపించింది. విభిన్న రంగాలలో విశేషమైన కృషి చేసి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన మహిళలను గూర్చి తెలుసుకుందాం.

**ఊరంతా బాగు ...** మూడేళ్లక్రితం వరకు ఒక




మామూలు పల్లె అది. కానీ, నేడు దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచే స్థాయికి ఎదిగింది. దానికి కారణం సర్పంచ్ మీనాక్షి గాడ్గె. ఆమె కృషి, పట్టుదల ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మఖరా గ్రామాన్ని అద్భుతమైన నగ్రామంగా తీర్చిదిద్దాయి. ఇంటర్మీడియెట్ వరకు చదివిన మీనాక్షి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవికి ఎన్నిక అయింది. మరుగుదొడ్లు కట్టించడం, తాగునీరు ప్రతి ఇంటికి అందేలా చేయడమే కాకుండా ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత ఏర్పాటు చేసి వాన నీరు ఆ గుంటలో పోయేలా చేసిందామె. వాగుపైన వంతెన కట్టించింది. పక్కా రోడ్ల నిర్మాణం, సైడు కాలువల శుభ్రత, స్కూల్‌కు కొత్త భవనం, ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధనను ఏర్పాటు చేయించింది. ఊళ్లో సంపూర్ణ మధ్య నిషేధం అమలుతో పాటు హరిత హారంలో భాగంగా పదివేల మొక్కలు నాటించి, వాటి బాధ్యతను గ్రామస్తులే తీసుకునేలా చేసింది. తడి చెత్త నుంచి ఎరువు తయారు చేసి, పంచాయితీకి లాభం చేస్తోంది. సోలార్ గ్రిడ్లు ఏర్పాటు చేసింది. ఊళ్లోనే నర్సరీ ఉంది. ఊళ్లో జరిగే అంగడిలో నగదు రహిత లావాదేవీలు జరుపుతున్నారు, తడిచెత్త , పొడి చెత్త విభజనను ఇప్పుడు ప్రతి ఒక్కరూ పాటిస్తున్నారు. ఇన్ని మార్పులు తీసుకు వచ్చిన మీనాక్షిని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఈ యేడాది స్వచ్ఛ సుజల్ శక్తి సమ్మాన్ అవార్డుతో సత్కరించింది.

**భారతజట్టులో స్థానం: గొంగడి త్రిష**
భద్రాచలవాసి నరతీష అండర్-19 మహిళల వరల్డ్ కప్-2023 ఫైనల్లో టీమిండియాను జగజ్జేతగా నిలపనడంలో కీలకపాత్ర పోషించింది. ఫిట్‌నెస్ కోచ్ అయిన తండ్రి రామిరెడ్డి ద్వారా మూడేళ్ల వయసులోనే క్రికెట్‌లో ఓనమాలు దిద్దిన త్రిష ఎనిమిదేళ్ల వయసులో హైదరాబాద్ అండర్-16 జట్టులో చేరింది. తర్వాత హైదరాబాద్ స్పోర్ట్స్ అకాడమీలో చేరి, క్రికెటర్‌గా తనను తాను మెరుగుపరుచుకుంటూ భారతజట్టులో స్థానం దక్కించుకుంది. చదువు, ఆటలను బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్లడమే తన ముందున్న లక్ష్యాలు అని చెప్పే త్రిష నవతరపు అమ్మాయిలకు రోల్ మోడల్‌గా నిలుస్తోంది.



**సాహసమే ఊపిరి...** 24 ఏళ్ల అన్వితారెడ్డి పర్వతారోహణలో సరికొత్త రికార్డ్ నెలకొల్పింది. ఎవరెస్టు శిఖరాన్ని ఐదురోజుల్లోనే లక్ష్యాన్ని పూర్తి చేసి వార్తల్లో నిలిచింది. పడమటి అన్వితారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లావాసి. ప్రస్తుతం భువనగిరిలోని రాక్ క్లైంబింగ్ స్కూల్‌లో శిక్షకురాలిగా పనిచేస్తోంది. ఎంతోమంది ఔత్సాహిత యువతీయువకులకు మెలకువలు నేర్పిస్తూనే అడ్వాన్స్‌డ్ కోర్సులను పూర్తి చేసింది. పర్వతారోహణలో మొదటి ప్రొఫెషనల్ కోచ్‌గానూ గుర్తింపు పొందింది. గతంలో సిక్కింలోని రీనాక్, బీసిరాయ్, కిలిమంజారో, లదాక్‌లోని కడే, ఎబ్రూస్ పర్వతాలు అధిరోహించింది. పర్వతారోహణలో ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ, సవాళ్లను అధిగమించే స్థాయికి చేరుకోవడానికి ఎంతో కృషి, సాధన అవసరం. అన్విత ఏర్పరుచుకున్న ఆశయాలు ప్రతి ఆడపిల్లలకు ఆదర్శం. అన్విత సాహసాలు ఎందరికో మార్గ నిర్దేశం చేస్తున్నాయి.



**అవగాహనే ప్రధానం... రేగట్టె వెంకటరమణ**
జాతీయ స్థాయి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా తెలంగాణలోని సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం, ఖాసింపేట గ్రామం నుంచి రేగట్టే వెంకటరమణ ఎంపికయ్యింది. విధుల్లో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డును అందుకొని వార్తల్లో నిలిచింది వెంకటరమణ. ఇంటింటికీ వెళ్లి మహిళలు, పిల్లల ఆరోగం గురించి కనుక్కోవడం, జాగ్రత్తలు సూచించడం, కౌన్సెలింగ్స్ ఇవ్వడం దినచర్యగా చెబుతుంది. గర్భిణులకు సీమంతాలు, స్కూల్ డే, జిల్డ్రన్ డే వంటి కార్యనరకమాలను పురస్కరించుకొని, అందరికీ ఆరోగ్యం కోసం అవగాహన కలినపంచడంలో ముందుండే వెంకట రమణ చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించింది.



**ప్రవేటుకు దీటుగా .. నూగూరి అర్చన**
మంచిర్యాల జిల్లా రెబ్బెనపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలిగా పనిచేస్తున్న నూగూరి అర్చన ఈ యేడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అర్చన తీర్చిదిద్దారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాటు ఆమె సొంత ఖర్చులతో పిల్లలకు నాణ్యమైన



విద్యాబోధన చేస్తూ రెబ్బనపల్లి ప్రాథమిక పాఠశాల అంటే అందరూ మెచ్చుకునేలా తీర్చిదిద్దారు. గిరిజన చిన్నారులకు ప్రత్యేకంగా స్కూల్‌కి ఆటోలు ఏర్పాటు చేసి, మరీ చదువుకు ఊతమిస్తున్నారు. అర్చన విద్యాసేవకు ఇప్పటికే మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ పురస్కారం అందుకున్న అర్చన ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ▯

# లాలి పాడితేనే..



**పిల్లలు గలగలా మాట్లాడేస్తుంటే వచ్చే ఆనందమే వేరు కదూ! మరి పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలంటే ఏం చేయాలో తెలుసా!**

సాధారణంగా పసివాళ్లకు మాటలు నేర్పించే క్రమంలో అమ్మ, నాన్న , తాత.. అంటూ పదాలు చెబుతుంటాం కానీ నిజానికి ఏడు నెలలు వచ్చే వరకూ పసి పిల్లలు ఆ పదాలను అర్థం చేసుకోలేరట. పదకొండు నెలల వరకూ అస్పష్టంగానే అర్థమవుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే మొదటి నెలల్లోనే పాటలు, పద్యాల రూపంలో మనం వాళ్లకు చెప్తే. త్వరగా గ్రహిస్తారట. మరి ఇంకేం మీ పిల్లలకూ లాలి పాటలు పాడేయండి. భాషను త్వరగా నేర్చుకుని గలగలా మాట్లాడేస్తారు. ▯

# పొడిబారిన చేతులు.. మళ్లీ మృదువుగా..

**మనం రోజూ నీటితో చేసే వివిధ పనులు కారణంగా చేతులు తేమను కోల్పోయి పొడిబారిపోతాయి. నిర్జీవంగా మారి పోతాయి. మరి దీనికి పరిష్కారం.. ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలే అంటున్నారు నిపుణులు. వాటి గూర్చి తెలుసుకుందాం..**

◆ ఆలివ్ ఆయిల్, చక్కెరలతో తయారుచేసిన స్క్రబ్ పొడిబారిన చేతులను కోమలంగా మార్చడంలో



సహకరిస్తుంది. ఇందుకోసం అరకప్పు చక్కెరలో టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె వేసుకొని బాగా కలుపుకోవాలి. అవసరమైతే ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా వేసుకోవచ్చు. ఇప్పుడు ఈ మిశ్రమం కొద్దిగా తీసుకొని దాన్ని చేతులపై రాసుకొని రెండు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేయాలి. ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఇలా రోజూ చేయడం వల్ల కొన్ని రోజుల్లోనే పొడిబారిన చేతులు తిరిగి కోమలంగా మారతాయి.

◆ నిమ్మకాయను రెండు ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని చక్కెర పొడిలో అద్దుతూ చేతులు, మణికట్టుపై ఇరవై నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకోవాలి. పాదాలు పొడిబారినా ఈ చిట్కా ఉపయోగించచ్చు. అయితే ముఖానికి మాత్రం దీన్ని ఉపయోగించద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే సున్నితంగా ఉండే ముఖ చర్మంపై నిమ్మకాయను నేరుగా అప్లై చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఎక్కువంటున్నారు.



◆.కలబంద గుజ్జు సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీన్ని చేతులకు రాసుకొని ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయం వల్ల చేతులు పొడిబారడం తగ్గుతుంది.

◆. పొడిబారిన చేతుల్ని కోమలంగా మార్చే సుగుణాలు తేనెలో పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి రోజూ కొద్దిగా తేనె తీసుకొని చేతులకు రాసుకోవాలి. ఇలా అరగంట పాటు ఉంచుకొని ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.

◆ పొడిబారిన చేతులకు తేమను తిరిగి అందించడంలో కోడిగుడ్డులోని పచ్చసొన బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ముందుగా గుడ్డులోని పచ్చసొనను ఒక బౌల్‌లోకి తీసుకొని అది మిశ్రమంగా మారేంత వరకు బాగా కలుపుకోవాలి. ఇప్పుడు దీన్ని చేతులకు, మణికట్టుపై పట్టించి అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆపై సబ్బు, చల్లటి కడిగేసుకుంటే గుడ్డు వాసన రాకుండా ఉంటుంది. ఇలా తరచూ చేయడం వల్ల చేతులు కోమలంగా మారతాయి.

**.. పడుకునే ముందు ఇలా...**
రోజంతా ఇంటి పనులతో, వృత్తి ఉద్యోగాల రీత్యా తీరిక దొరకని వారు పొడిబారిన చేతులకు రాత్రుళ్లు కూడా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. ఇందుకోసం రాత్రి పడుకునే ముందు కాస్త కొబ్బరి నూనె లేదా బాదం నూనెను చేతులకు రాసుకుని బాగా మర్దనా చేసుకోవాలి. ఫలితంగా నూనె చర్మంలోకి బాగా ఇంకి పొడిబారిన చర్మాన్ని తిరిగి రిపేర్ చేస్తుంది. తేమగా, కోమలంగా మార్చుతుంది. ▯

# ఇంటర్వ్యూకు వెళ్తున్నారా!

**అమ్మాయలు ఎన్నో ఇంటర్వ్యూ వెళుతుంటారు. ఈ సారైనా ఉద్యోగాన్ని సంపాదించగలనో లేదో అని భయపడుతుంటారు. ఇటువంటప్పుడు జాబ్‌కు సంబంధించిన విషయాలతోపాటు బాడీ లాంగ్వేజ్‌లో పొరపాట్లుంటే సరిదిద్దుకొని వెళ్లడం మంచిది.**

◆. ఇంటర్వ్యూ చేస్తున్నవారికి ఎదురుగా ఒంటి కూర్చోవడం, కాలుపై కాలువేసుకొనో.. లేదా టేబుల్‌కు దూరంగా కుర్చీకి జారగిలపడటం వంటివి చేయకూడదు. ఇవన్నీ మీలో ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్నట్లు, ఉద్యోగం పట్ల ఉత్సాహం లేదన్నట్లుగా చూపిస్తాయి. ఈ కదలికలు అవతలివారి ఏకాగ్రతను దూరం చేస్తాయి. స్ట్రెయింగ్.. మీ గంభీరతను చాటుతూ ప్రొఫెషనలిజాన్ని చూపెడుతుంది.

◆ చేతులు కట్టుకొని కూర్చోవడం కూడా సరైనది కాదు. ఈ భంగిమ స్వీయరక్షణగా అనిపిస్తుంది. అలాగే మీరు చెప్పగలిగేది ఇకపై ఏదీ లేదనే సంకేతాన్ని అవతలివారికి ఇస్తుంది. అలాకాకుండా చేతులు రెండూ ఫ్రీగా ఉంచికూర్చోవడం మేలు. అప్పుడే ఎదుటివారు చెప్పేదానిపై మీ శ్రద్ధతోపాటు వారిపట్ల మీరు పాటిస్తున్న మర్యాద కనిపిస్తుంది.

◆. ముఖంపై పడిన జుట్టు సర్దుకోవడం, గోళ్లరంగు చూస్తూ.. కాళ్లూపడం, నిమిషానికొకసారి ముఖంపై చేతితో రుద్దు కోవడం వంటివి చేయకూడదు. దాన్ని మీ నిరాసక్తత లేదా భయంగా ఎదుటివారు భావిస్తారు. ఇంటర్వ్యూలో ఎటువంటి కదలికలను ప్రదర్శించకుండా అవసరమైనంత మనరకు జవాబు చెబుతూ, వారు చెప్పేది పూర్తిగా వినడంపై ఏకాగ్రత ఉంచితే మేలు.

◆అడుగడుక్కీ చేతి వాచీ, గోడ గడియారం లేదా ఫోన్‌లో సమయం చూడటం మీ అసహనాన్ని ప్రదర్శిస్తుంది. ఆ ఇంటర్వ్యూపై మీకు ఆసక్తిలేదనే తప్పుడు సంకేతాన్నిస్తుంది. సమయం పూర్తవుతుందనే కంగారు మీకు ఉండి ఉండొచ్చు. అలాకాకుండా ఎదుటకూర్చుననవారు మీ కోసం కేటాయించిన సమయానికి మర్యాదనివ్వగలిగితే చాలు.

◆ బలపై ఉన్న పేపర్‌వెయిట్, పెన్ లేదా కీచెయిన్ వంటి వస్తువులను కదపడంవల్ల మీరు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు లేదా బోర్ ఫీలవుతున్నట్లు ఎదుటివారికి అనిపిస్తుంది. కాబట్టి సౌకర్యంగా కూర్చొని పూర్తిగా అవతలివారు అడిగే ప్రశ్నలమీదే దృష్టిని కేంద్రీకరించి ఆత్మ విశ్వాసంతో సమాధానం చెప్పగలిగిన ప్పుడే మంచి

# పనీర్ చమన్

ఒక్కో ప్రాంతానికి ఒక్కో సంస్కృతి ఉన్నట్టే. వంటల్లోనూ ఎవరి ప్రత్యేకతలు వారికున్నాయి. కశ్మీర్ వాసుల సంప్రదాయక వంటకం కశ్మీరీ పనీర్ చమన్. ఆకర్షణీయంగా ఉండే కశ్మీర్ ఆపిల్ పండ్లు చూస్తే.. ఎప్పుడెప్పుడు తినాలా అనిపిస్తుందో.. ఈ వంటకం కూడా అలాగే నోరూరిస్తుంది. ఇంతకీ దీన్నెలా చేస్తారంటే.. పనీర్‌ను చిన్న ముక్కలుగా కోసి.. ఒక పాత్రలో వేయాలి.



కప్పు పాలల్లో చిటికెడు కుంకుమ పువ్వు వేసి, వేడిచేయాలి. లేత పసుపు రంగులోకి మారాక.. ఆ పాలను పనీర్ ఉన్న పాత్రలో పోయాలి. వాటినలా పక్కనుంచి కడాయిలో కెంచా నూనె వేసి రెండు బిర్యానీ ఆకులు, నాలుగు యాలకులు, ఐదు లవంగాలు, కొంచెం పుదీనా, ఉల్లి తరుగు, అల్లం వెల్లుల్లి పేస్టు పసుపు వేసి వేయించాలి. అవి వేగాక కప్పు పాలు పోసి.. మూడు నిమిషాలు మరిగించాలి. ఇందులో పనీర్ ముక్కలున్న పాలను జతచేసి.. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. చిక్కబడ్డాక తగినంత ఉప్పు వేసి దించేస్తే సరిపోతుంది. పాలూ, పనీర్, మసాలా కలిసిన ఈ కశ్మీరీ పనీర్ చమన్ ప్రత్యేక రుచితో ఆకట్టుకుంటుంది. ఇది బలాన్నిచ్చే మంచి పోషకాహారం కూడా. ▯

# ఏ ఉప్పు వాడుతున్నారు?

**ఎంత గొప్ప వంట చేసినా చిటికెడు ఉప్పు వేయకపోతే దాన్ని రుచి చూడలేం. అయితే, మనం ఒకప్పుడు కల్లుప్పునీ, ఈ మధ్యకాలంలో అయొడైజ్డ్ సాల్ట్‌నీ ఎక్కువ వాడుతున్నాం. కానీ, ఇందులోనూ బోలెడు రకాలున్నాయని తెలుసా?**



**రాతి ఉప్పు:** హిమాలయన్ పిక్ సాల్ట్.. లేత గులాబీ రంగులో కనిపించే ఇందులో ఐరన్ ఆక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అందుకే దీనికా ఛాయ వచ్చింది. సాధారణ ఉప్పులో కంటే ఇందులో సోడియం తక్కువ. ఉప్పు తక్కువ వాడాలనుకునేవారు దీన్ని ఎంచుకుంటే మంచిది. సూపులు, సలాడ్లలో ఎక్కువగా వినియోగిస్తారు.

**కోషెర్ సాల్ట్ :** ముతకగా ఉండే ఈ ఉప్పుతో ఆహార పదార్థాలు నిల్వ చేస్తారు. కాక్‌టెయిల్ గ్లాసుల చుట్టూ పూయడానికీ వాడతారు. వేపుళ్లూ, గ్రిల్ వంటకాలకు ముందు చికెన్, కూరగాయలు వంటివాటిని మారినేట్ చేసేందుకూ దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు.

**సెల్టిక్ సాల్ట్:** లేత బూడిద రంగులో ఉండే ఈ ఉప్పులో తేమ ఎక్కువ. సాధారణ ఉప్పుతో పోల్చితే దీనిలో ఖనిజాల గాఢత సోడియం పాళ్లు తక్కువే. రుచినీ పెంచుతుంది.

**. నల్లఉప్పు:** దీనిలో ఇనుము, ఇతర ఖనిజాలు ఉండటం వల్ల దీనికా పేరు వచ్చింది. చాట్, పానీపూరి పదార్థాల తయారీలో ఎక్కువగా వాడతారు.

**.సీ సాల్ట్ :** ఇందులో ఖనిజాల మోతాదు ఎక్కువ. దీన్ని సాస్‌లు, మసాలా, గ్రేవీ కూరల్లో ఎక్కువగా వాడతారు. టాపింగ్, డ్రెస్సింగ్‌ల్లోనూ వినియోగిస్తారు. ▯

# ఆదివిష్ణువే అనంత పద్మనాభుడు !

అనంతం అంటే అకాశం. శ్రీమహావిష్ణువు అంతటా ఉన్నాడు. అనంతుడంటే సహస్ర ఫణీంద్రుడైన నాగేంద్రుడు. శేషశయనుడైన శ్రీమన్నారాయణుడు పవళించి ఉండగా ఆయన నాభి నుంచి పద్మం ఉదయించింది. అందులోంచి బ్రహ్మ నాలుగు వేదాలు చేతపట్టి సృష్టి చేసేదుకు సిద్ధమయ్యాడు.



కమలలోచనుడు శ్రీహరి కొడుకు కమలానుడు అయిన విరించి వల్ల ఈ ప్రపంచం కమలంలా విరబూసింది. ఆనందానికి, సరిసంపదలకు ఆదిమూలమైన అనంతపద్మనాభ స్వామి వ్రతాన్ని 14 రోజులు భక్తిశ్రద్ధలతో పాటించడం అనవాయితీ, పూజానంతరం 14 ముడుల తోరం కట్టుకోవడం సంప్రదాయం పురుషులు కుడిచేతికి, స్త్రీలు ఎడమచేతికి కట్టుకుంటారు. కొత్త దంపతులు ఈ వ్రతం ఆచరించి తమ దాంపత్యం అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షిస్తారు. దక్షిణ భారతంలో పద్మనాభ స్వామి పుణ్యక్షేత్రాలు ప్రఖ్యాతమైనవి ఉన్నాయి. కేరళ తిరువనంతపురంలో అనంతశయనంగా సుప్రసిద్ధం. శ్రీ రంగ క్షేత్రంలో రంగనాథుడు శేషశాయిగా కనువిందు కలిగిస్తాడు. పద్మనాభ స్వామి వ్రతానికి సంబంధించి ఒక పురాణ గాథ ప్రచారంలో ఉంది. దాని ప్రకారం సుమంతుడి కూతురు సుశీలను పెళ్లాడిన కౌండిన్య మహర్షి-పద్మనాభ వ్రతం ఆచరించాడు. ఒకసారి కౌండిన్యుడు కోపావేశంలో సుశీల చేతి కంకణం తీసి అగ్నికుండంలో విసిరాడు. సగం కాలిన ఆ తోరాన్ని ఆమె మళ్లీ కట్టుకుంది. కొన్నాళ్లకు కౌండిన్యుడు సంపదలన్నీ పోగొట్టుకున్నాడు. చేసిన తప్పు తెలుసుకుని ప్రాయశ్చిత్తంగా పద్మనాభస్వామిని శరణుకోరాడు. మరోసారి దీక్షగా వ్రతం చేయగా.. స్వామి కటాక్షించాడు. దీన్ని బట్టి.. పురుషర్థాలు పాటిస్తూ, దాన ధర్మాలు చేస్తే.. పద్మనాభస్వామి అనుగ్రహం కలుగుతుందని, అలా ఆనంద మకరందం ఆస్వాదిస్తూ జీవితాన్ని నందనవనంగా మార్చుకోవచ్చునని స్పష్టమవుతుంది. ▯

ఆధ్యాత్మికం

# యూనిఫామ్ అమ్మాయిలకు ఇబ్బందా?



శారీరక, మానసిక ఆరోగ్యానికి వ్యాయామం చాలా అవసరం. అయితే కొందరమ్మాయిలు ముఖ్యంగా స్కూల్ పిల్లలు వ్యాయామం అంటేనే బెరుగ్గా, ఇబ్బందిగా ఫీలవుతున్నారట. కారణమేంటో తెలుసా. స్కూలు ఏదైనా యూనిఫామ్ సాధారణమే. అబ్బాయిలకు దానివల్ల సమస్య ఏమీ ఉండదు. కానీ కొన్ని రకాల యూనిఫామ్‌లు మాత్రం అమ్మాయిలకు తెగ ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యంగా ప్రైమరీ స్కూల్ చదువుతోన్న పిల్లలు దానివల్ల పిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడంలేదని యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ తాజా పరిశోధనలో వెల్లడైంది. 135 దేశాలకు చెందిన 5-17ఏళ్ల అమ్మాయిలపై పరిశోధనచేస్తే, అందులో చాలామంది డబ్ల్యూహెచ్‌వో సూచనలకు (రోజుకి 60 నిమిషాల వ్యాయామం) తగ్గట్లు లేరట. అబ్బాయిలతో పోలిస్తే వీళ్ల 7.6 శాతం వెనకబడి ఉన్నారు. అందుకు కారణం పాఠశాలల్లో స్పోర్ట్స్ కిట్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనిఫామ్. స్కర్ట్స్ ఇంకా కొన్ని రకాల డ్రెస్సులను వేసుకోవడానికి ఇబ్బంది పడుతుండటమే. వీటివల్ల బ్రేక్‌టైం గేమ్స్, అవుట్‌డోర్ గేమ్స్ వంటివి ఆడటానికి బాలికలు ఆసక్తి చూపించడం లేదు. అసౌకర్యంగా ఉండే దుస్తులు వేసుకోవడానికి ఇన్‌సెక్యూర్‌గా ఫీలై. మైదానంలో ఆడడానికి సంకోచిస్తున్నారట. దీనివల్ల ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండలేకపోతున్నారట. అందుకే అమ్మాయిలకు అసౌకర్యంగా ఉండే యూనిఫామ్, స్పోర్ట్స్ దుస్తుల్లో కొన్ని మార్పులు చేయాలని స్కూల్ కమ్యూనిటీలకు సూచిస్తున్నారు పరిశోధనలు. ▯

## ఒరియా ఉపాధ్యాయసంఘం అధ్యక్షునిగా కేశవపురియా



కవిటి, మార్చి19ప్రభాతవార్త

కవిటిమండలం ఒరియా ఉపాధ్యాయసంఘం అధ్యక్షునిగా కేశవపురి యా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు మంగళవారం నాడు కవిటి మండలం సహలాల పుట్టుగ జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర ఆప్టో ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి అధ్యక్షతన ఆప్టో మండ లశాఖ ఎన్నికలు జరిగాయి. ప్రమోద కుమార్ పాడి ఎన్నికల ముఖ్యఅధికారిగా, సహాయకులుగా బెసి క్రిష్ణమూర్తి, లావణ్య పాతికలు వ్యవహారిం చారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులు కేశవపురియా, ఉపాధ్యక్షులుగా లింగరాజు పట్నాయక్ , కార్యదర్శిగా మనోజ్‌కుమార్‌మహరణ, సహాయ కార్యదర్శిగా ప్రదీప్‌కుమార్ గౌడ్, కోశాధికారిగా ఉషాకిరణ్‌గౌడ్, కార్యనిర్వహాక సభ్యులుగా వై బాలరాజు, బి దేవదాసు, రరిణి ప్రదాన్, తులసి ప్రదాన్, రష్మిత పతిలను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నేటినుంచి వీరంతా ఆప్టో కవిటిమండలంశాఖ వి ధులను నిర్వహిస్తారు. ఈ సందర్భముగా అధ్యక్షులు కేశవపురియా ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఒరియా విధ్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్రశాఖ సహాయంతో కృషిచేస్తానని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రతినిధులకు ఆప్టోరాష్ట్రశాఖ ప్రతినిధులు, పలువురు ఉపాధ్యాయులు అభినంద నలు తెలిపారు.

## బెంతుల న్యామమైన కోర్కెను తీర్చండి డాక్టరు జగబందు

కవిటి, మార్చి19ప్రభాతవార్త



బెంతుల న్యాయమైన కోర్కెను తీర్చాలంటూ డాక్టరు జగబందు అన్నారు .మంగళవారంనాడు కవిటి మండలకేంద్రంలో చేపడుతున్న నిరాహార దీక్షలు 83వరోజుకు చేరాయి. మంగళవారంనాడు డాక్టరు జగబందు అద్వర్యంలో లొండపుట్టుగ బెంతు ఒరియా యువత నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా డాక్టరు జగబందు పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్‌టిలుగా ఉన్న బెంతు ఒరియాలను 2003సంవత్సరంనుంచి అధికారుల తప్పిదాలవల్ల తొలగించి అన్యాయం చేసారని నేడు బెంతు ఒరియాలది ఏ కులమో తెలియక పోగా విధ్యార్థులు ఆర్థిక, సామాజిక విధ్యా పరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మారడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఆర్థిక, సామాజిక విధ్యాపరంగా వెనుకబడి ఉన్న మా బెంతులను ఆదుకోవాలని వారంతా డిమాండ్ చేసారు. ఇప్పటికే మా రిలేనిరాహార దీక్షలు 83వరోజుకు చేరాయని త్వరలోనే మా ఉద్యమము మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

## ప్రజాగళం సభలో భద్రత లోపం : ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, మార్చి 19 ప్రభాతవార్త

ఇటీవల చిలకలూరిపేటలో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల కూటమి నిర్వహించిన ప్రజాగళం బారీ సభలో పూర్తిగా భద్రత లోపం కనిపిం చిందని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. మంగళవారం ఎస్.కోట లోని టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ళ మాట్లాడు తూ ప్రజాగళం సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ లాంటి పార్టీల అగ్ర నేతలు హాజరయ్యారని ర్ధాం నలుమూలల నుంచి బారీ ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తరలి వచ్చారని అయితే భద్రతా ఏర్పాట్లు చేయడంలో పోలీసు ఉన్నతాధికారులు వఫలమయ్యారని ఆమె ఆరోపించారు. సభను పద్దే పదే అడ్డంకులు కలిగించడం వెనుక ఏదో దురుద్దేశ్యం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజాగళం భద్రతా ఏర్పాట్లు లోపాలపై ఎన్నికల చీఫ్ కమిషనర్ వెంటనే విచారణ జరిపించాలని పోలీసు ఉన్నతాధి కారులపై చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అద్యక్షుడు జీఎస్ నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఎస్.కోట జడ్పీటీసీ అభ్యర్ధి బీశెట్టి అరుణటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి. హెచ్. కిరణ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమిదే విజయం

పార్వతీపురం, మార్చి 19 ప్రభాతవార్త



ప్రజాగళం సభ విజయవంతం అయిందని టీడీపీ, జనసేన, బిజెపి కూటమికి విజయం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారపురెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీఏ ఆధ్వర్యంలో చిలకలూరిపేటలోని ప్రజాగళం సభ విజయవంతం అయిందని అది చూసి వైసిపి పార్టీలు గుబులు మొదలైందని అన్నారు. కానీ ఈ సభ సందర్భంగా కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడం సూచనీయమని అన్నారు. ప్రజాగళం సభకు సాక్షాత్తూ దేశ ప్రధాని మోడీ హాజరైతే సరైన రక్షణ కల్పించని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని ఆరోపించారు. ప్రధానమంత్రి సభకి భద్రత కల్పించడంలో పోలీసులు వైఫల్యం చెందారని, రాష్ట్ర ప్రభుత్వం తీరుపై పోలీసులు వైఫల్యంపై ఈసీకి ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసే, బిజెపి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై ఈసీ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొంతమంది వైసిపి నాయకులు ప్రజాగళం సభ ఫెయిల్ అయిందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న విషయం తెటతెల్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంద్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్, గొట్టాపు వెంకటనాయుడు, మాజీ కౌన్సిలర్ కోలా శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## పంటల వ్యర్థాలను అగ్నికి ఆహుతి చేయకండి



పాచిపెంట, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలో అధికంగా మొక్కజొన్న పంట ఖరీఫ్ సీజన్లో ఏడు ఎకరాల వరకు రబీ సీజన్లో మూడు ఎకరాలకు పైగా రైతులు సాగు చేస్తున్నా పంటల వ్యర్థాలను అగ్నికి పంట పొలాల్లో ఆహుతి చేయరాదని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు రైతన్నలకు సూచించారు. అలాగే వరి సుమారు మూడువేల ఎకరాలు ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్నారని మొక్కజొన్న పంటను, దాన్యాన్ని తీసి వేసిన తరువాత కొంతమంది రైతులు మిగిలిపోయిన గడ్డిని, మొక్కజొన్న వ్యర్థాలను పొలాల్లో తగులు పెడుతున్నారని దీనివల్ల భూమికి అందివాల్సిన పోషకాలు అందకపోగా పర్యావరణానికి చాలా హాని జరుగుతుందని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో పద్మాపురం గురివి నాయుడుపేట గ్రామాలలో పంటలను ఆయన పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ పంటల అవశేషాలను భూమిలో కలియ దున్నుకోవాలని ఈ అవశేషాలలో అనేక పోషకాలు ఉంటాయని వేసవిలో భూమిపై పొరను కప్పి ఉంచడం ద్వారా భూమి వేడెక్కకుండా ఉండటం వల్ల భూమిలో ఉండే తేమ అవిరి కాకుండా ఎక్కువగా కాలం ఉండటం వల్ల భూమి లోపల జీవ వైవిద్యం పెరిగి భూమి సారవంతం అవుతుందని అలాగే పోషకాలు మిగిలి ఉన్న పంటల వ్యర్థాలను కలియ దున్నుకోవడం ద్వారా భూమిలో ఉన్న సేంద్రీయ పదార్థాన్ని స్థిరీకరించవచ్చునని రైతులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసయ సహాయకులు రాకేష్ కుమార్, గణేష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదోతరగతి రెండోరోజు పరీక్షలు

బలిజిపేట, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని పదోతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమ, మంగళ వారాల్లో జరిగిన తెలుగు, హిందీ పరీక్షలు ప్రశాంతవాతావరణంలో జరిగాయన్నారు. బలిజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎ., బి సెంటర్స్‌లో 283 మంది వంతరాం పరీక్ష కేంద్రంలో 128 మంది యొతకతం 411 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. రెండు పరీక్షా కేంద్రాల్లోనూ విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## టీడీపీ ఇంటింటి ప్రచారం

కురుపాం, మార్చి 19 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గ కేంద్రం కురుపాంలో ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. మంగళవారం కురుపాంలో గల వైరుచర్ల ప్రదీప్‌నగర్, మంతినవలస, శోభలతా దేవి కాలనీలలో ఇంటింటికి వెళ్ళి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరు చర్ల వీరేష్‌దేష్, పార్టీ మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఈ ప్రచారకార్యక్రమంలో వెంపటాపు భారతి, పాడిసుధ, బొంగు సురేష్, దొంకాడ రామకృష్ణ, కోలా రంజిత్, జనసేన కన్వీనర్ కద్రక మల్లేష్, జనసేన మండల కన్వీనర్ వంశీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కిమిడి నాగార్జున



గరివిడి, మార్చి 19 ప్రభాతవార్త

చీపురుపల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 26వ ఉత్సవాలు సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవారిని చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున మంగళవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. నాగార్జునతో పాటు అమ్మవారిని దర్శించుకున్న వారిలో టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, పైలబలరాం, దన్నాన రామచంద్రుడు, సారిపాక సురేష్‌కుమార్, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## దొంగ దొరికాడు!

గరుగుబిల్లి, మార్చి 19 ప్రభాతవార్త



గత నెల 26వ తేదీన వేకువ జామున ఖడ్గవలస చోరీకేసులో చోరుడు పట్టుకున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ దొంగతనం కేసులో గరుగుబిల్లికి చెందిన ఒక వ్యక్తి, తూర్పుగోదావరికి చెందిన ఒక వ్యక్తి, బొబ్బిలికి చెందిన ఒకవ్యక్తి పథకం ప్రకారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులను తెప్పించారన్నారు. ముద్దాయిన అయిన శంకరరావు బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర రాజా కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం పోలీసు బృందాలు పట్టుకోవడం జరిగిందన్నారు.. అతని వద్ద నుంచి దొంగలించిన బంగారంలో భాగం అయిన 18.87 తులాల స్వాదీనం పరుచుకుని అరెస్టు చేశామన్నారు. మరింత సమాచారం కోసం ఆయనను వివరాలు పోలీసులు అడుగుగా గరుగుబిల్లికి చెందిన ఒకరిని, తూర్పుగోదావారికి చెందిన ఒకరిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నామన్నారు. ఈ కేసులో దర్యాప్తు బృందాలుగా పాల్గొన్న డిఎస్పీ జి.వి. కృష్ణారావు, పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. రవికుమార్, చినమేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. మంగరాజు, సిసిఎస్ సి.ఐ ఎం. అప్పారావు, ట్రైనింగ్ డీఎస్పీ మహమ్మద్ అజీజ్, గరుగుబిల్లి ఎస్.ఐ వై. అమ్మనరావు, పార్వతీపురం టౌన్ ఎస్.ఐ రవీంద్రరాజు, సిసిఎస్ ఎస్.ఐ. కళాధర్, బలిజిపేట ఎస్.ఐ పాపారావు, జియ్యమ్మవలస ఎస్.ఐ అనిష్ తదితరులను ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించి అందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ఎన్నికల ప్రవర్తన నియమాలను పటిష్టంగా అమలు పరచాలి



మక్కువ, మార్చి 19 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు పరచాలని సాలూరు రిటర్నింగ్ అధికారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో రాజకీయ ప్రకటనలతో ఉన్న హోర్డింగ్‌లను, పోస్టర్లు, కటౌట్లు తదితర ప్రచార సామాగ్రి ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును మంగళవారం మక్కువ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో సహా, వెంకట భైరిపురంలో పరిశీలించారు. శనివారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. ఫ్లైయింగ్ సా ్వడ్లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ నియమ నిబంధనలను పటిష్టంగా అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఎటువంటి ఆలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి విధిగా పాటించాలి

పార్వతీపురం, మార్చి 19 ప్రభాతవార్త




ఎన్నికల నియమావళి విధిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక అన్నారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు తహశీల్దార్‌లు, ఇతర ఎన్నికల సిబ్బందితో జాయింట్ కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. దీని పట్ల అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఎక్కడా ప్రవర్తనా నియమావళి అమల్లో నిర్లక్ష్యం ఉండరాదని ఆమె స్పష్టం చేశారు. ఉద్యోగులు ఎవరు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనరాదని అన్నారు. ఎన్నికల ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టుటకు దృష్టి సారించాలని, ఎక్కడా లోపాలు ఉండరాదని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఎంసిసి బృందాలు, వ్యయ ఖర్చులు, ప్రకటనలు, ప్రచారాలు, కార్యక్రమాలు ఇతర అంశాలను పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎస్‌టి, వీఎస్టీ, వీవీటి, ఎస్‌ఎస్‌టి బృందాలు తమ నివేదికను ఎన్నికల కమిషనను నిర్దేశించిన సమయంలోగా పంపించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమావళి పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆమె ఆదేశించారు. నివేదికల సమర్పణలో ఎటువంటి జాప్యం ఉండరాదని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ వివిధ మండల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సామాలమ్మ తల్లి పండుగ మహోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర రైల్వేస్టేషన్ వద్ద శ్రీ సామాలమ్మతల్లి అమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం తొలేళ్ళ ఉత్సవంతో ప్రారంభమైన అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారంతో ముగిసింది. సాయంత్రం గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఘటాలను ఊరేగించారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయం నిర్మించి దాదాపు 32 సంవత్సరాలు కావస్తోంది. అప్పటి నుంచి ప్రతీ యేటా అమ్మవారి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూనే ఉన్నారు. మొత్తం మీద సామాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలు కమిటీ సభ్యుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## కోడ్ అమలుతో ప్రజాప్రతినిధుల పోస్టర్లపై రంగులు

బలిజిపేట, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని అరసాడ గ్రామంలో మంగళవారం గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి ఇంటి దగ్గర ఉన్నటువంటి రాజకీయ నాయకుల పోటోలకు కనిపించ కుండా రంగులు పూశారు. ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల కార్యక్రమాన్ని కార్యాలయ సిబ్బంది నిర్వహిస్తున్నారు. అలాగే ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లయితే తగు చర్యలు చట్టరీత్యా తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళా పోలీసు, సెక్రటరీ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెండోరోజు టెన్త్ పరీక్షలు



పాచిపెంట, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలో పది ఉననత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మూడు కేంద్రాల్లో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 1.30 గంటల వరకు పరీక్షలు న్విహించినట్లు ఎంఈఒ 2 సతీష్‌కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ ఉండటంతో పరీక్ష కేంద్రం ఆవరణలో ఏ ఒక్కరూ రాకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఎల్లారమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, మార్చి 19 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు తల్లి, భక్తులు కోర్కెలు తీరుస్తున్న అమ్మవారి జామి ఎల్లారమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడురోజుల పాటు నిర్వహిస్తున్న అమ్మవారి జాతర మహోత్సవ వేడుకలలో భాగంగా కోళ్ళ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల టీడీపీ అద్యక్షుడు జీ.ఎస్ నాయుడు, నియోజకవర్గ టీఎస్ఎస్ఎఫ్ బి.మోహన్‌రాజ్, టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు జి.రోహిణి కుమార్, జామి మండల పార్టీ ప్రదాన కార్యదర్శి వర్రి రమణ, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, మాజీ ఎంపిటిసి జి.లక్ష్మి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## కవాతు నిర్వహించిన పోలీసులు

పాచిపెంట, మార్చి 19 ప్రభాతవార్త



మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ముందుస్తు జాగ్రత్తగా ఉన్నతాధికారులు ప్రతిరోజూ ఏదో ఒక గ్రామంలో ఆర్పీఎఫ్ పోలీసులు కవాత్ నిర్వహిస్తున్నారు. నారాయణరావు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో గల కర్రివలస గ్రామంలో ఉన్న వీధుల్లో పోలీసులు కవాత్ నిర్వహించారు. సుమారు 80 మంఇ ఆర్పీఎఫ్ పోలీసులు కర్రి వలస జంక్షన్ నుంచి, కందివీధి, నాయుడువీధి, హరిజన వీధుల్లో కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మే నెల జరగబోయే ఎన్నికల్లో నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటేయ్యవచ్చని ఏరకమైన భయాందోళనకు గురి కావద్దని మీ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చన్నారు.

## ఆరాచక పాలనకు అంతం పలుకుదాం : సంధ్యారాణి



సాలూరు, మార్చి 19 ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన చిలకలూరిపేట బొప్పాడి ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జి. సంధ్యారాణి డిమాండ చేశారు. మంగళవారం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిజెపి టీడీపీ జనసేన తొలి ఎన్డీయే సభతో నాభవిష్యత్ అన్నట్లు విజయవంతమైందని అన్నారు. మూడు పార్టీల కార్యాకర్తలు, అభిమానులంతా పాల్గొని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాపిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారని స్పష్టం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పని చేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని, ఎవరు ఎన్నికుట్రలు చేసిన టీడీపీ, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారు. నిమ్మాది తిరుపతిరావు, పిన్నింటి ప్రసాద్‌బాబు, బందాపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వరసిద్ధి వినాయక ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

వేపాడ, మార్చి 19 ప్రభాతవార్త :



మండలంలోని నీలకంఠరాజపురంలో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యుడు తెలిపారు. నేడు మద్యాహ్నం మూడు గంటల నుంచి గణపతిపూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం గ్రామ ప్రదక్షణ హోమం జలాధివాసం నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. 21 గురువారం ఉదయం 9 గంటల నుంచి గణపతిపూజ మండపాలకు పూజ గణపతి హోమం క్షీరాధివాసం జరుగుతున్నాయన్నారు. 22 శుక్రవారం ఉదయం 7.45 గంటలకు విగ్రహా ప్రతిష్ట యంత్ర స్థాపన కలశ స్థాపన పూర్ణహుతి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అన్న సమారాధన నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా 21వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విజేతలకు మొదటి బహుమతి మిక్సీ రెండు బహుమతి కుక్కర్, మూడో బహుమతి సీలింగ్ ఫ్యాన్ అందజేయనున్నట్లు తెలిపారు. 22వ తేదీన అన్న సమారాధన, అదే రోజు సాయంత్రం 6 గంటలకు చినన పిల్లల మహిళలు కోలాటం, రాత్రి 8 గంటలకు బాలు రైడర్స్ వారి డ్యాన్స్‌బేబి డ్యాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరిపి, స్వామి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## కోడ్ అమలుకు అప్రమత్తంగా వ్యవహారించాలి

నెల్లిమర్ల, మార్చి 19 ప్రభాతవార్త



ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలుకు ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీడీఓ జి. రామారావు సూచించారు. ఆయన మంగళవారం రామతీర్థం, సీతారామునిపేట, కొత్తపేట, దన్నానపేట, ఎటి అగ్రహారం గ్రామాల్లో పర్యటించారు. కోడ్ అమలు పై సమీక్ష చేశారు. ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ నాయకులకు సంబంధించి హోర్డింగ్‌లు గాని, పోస్టర్లు గాని, ఫ్లెక్సీలుగాని ఉంటే తొలగించాలని సూచించారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు ధరించాలని ఆయన సూచించారు. కోడ్ అమలు విషయంలో ప్రతి ఉద్యోగి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## బీసీల నియోజకవర్గంలో పోటీ చేయాలంటే రాజులు భయపడాలి

బొబ్బిలి, మార్చి 19 ప్రభాతవార్త



బీసీలు ఎక్కువగా ఉన్న బొబ్బిలి వంటి నియోజకవర్గంలో పోటీ చేయడానికి రాజులు భయపడే పరిస్థితి రావాలని, ఆ స్థాయిలో ఈ సారి వారిని ఓడించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా ఉండాలన్నారు. బీసీల ఉనికిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మరోసారి రాజుల బీసీల ప్రాంతంలో పోటీ చేయాలంటనే భపడాలన్నారు. నియోజకవర్గంలో 90 శాతం దాటి ఉన్న బీసీలను గెలిపించాలని పదిశాతం కూడా లేని రాజులను ఓడించాలని బీసీ సంఘాల కొద్ది రోజుల క్రితం చేసిన ప్రచారానికి ధన్యవాదాలన్నారు. ఇటీవల బొబ్బిలి రాజులు నిర్వహించిన సమావేశంలో రాజుల పక్కన కూర్చున్న బీసీ అయిన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు మాట్లాడుతూ బీసీ అయిన తనకు టీడీపీ 2009లో టిక్కెట్టిస్తే శంబంగి మోసం చేశారని అనడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ఆ రోజుల్లో సీనియర్ అయిన తనను కాకుండా పొమ్మనకుండా పొగబెట్టే ఉద్దేశ్యంతో జూనియర్ అయిన లక్ష్మనాయుడుకు టిక్కెట్ ఇచ్చిన చంద్రబాబుకు బుద్ది చెప్పాలనే ఉద్దేశ్యంలో మా అభిమానులు వేరే వ్యక్తికి ఓటేసిన విషయం ఫలితాలు తరువాత తనకు తెల్సిందన్నారు. పోలింగ్ రోజున వారి చిన్నాన్న బందువులు పక్కి గ్రామంలోనే ఉన్నారు కదానన్నారు. రాజుల అన్నదమ్ముల్లో ఒకరంటే ఒకరికి పని చేయరని టీడీపీ కార్యకర్లఉ నాకులే చెప్పుకుంటున్నదే ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

### మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



కంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్తకంఠంగా ఖండించారు. మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కంచిలి పంచాయతీ గొల్ల కంచిలి గ్రామానికి చెందిన కొంత మంది వైఎస్సార్‌పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో రామ్మోహన్‌నాయుడు సమక్షంలో చేరిన విషయం తెల్సిందే. కాని చేరిన నాయకులు మళ్లీ వైఎస్సార్‌పార్టీలో చేరినట్లు విజయమ్మ సమక్షంలో కండువా వేసుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, మాదిన రామారావు, మద్దిల భాస్కరరావు, కొర్రాయి బుడ్డు, బొడ్డ హరిబాబు, దుబ్బ రామయ్య, డొక్కరి చిన్నబాలయ్య, డొక్కర బుచ్చయ్య, కాళ్ల మోహనరావు, కర్రి రాజారావు, రాపాక శేఖర్, దుబ్బ వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 'ఉస్తాద్ భగత్‌సింగ్' మాస్సీ భగత్స్ బ్లేజ్ రిలీజ్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పవర్‌ప్యాక్డ్ మ్యాసివ్ యాక్షనర్ ఉస్తాద్ భగత్‌సింగ్.. హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది... భగత్స్ బ్లేజ్ టీజర్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ప్లజెంట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు... ఉస్తాద్ భగత్‌సింగ్ తన రేంజ్‌ను విమర్శించే వారికి ఘాటుగా సమాధానం ఇస్తాడు. గాజు పగలే కొద్ది పదునెక్కుద్ది.. గ్లాసంటే.. సైజు కాదు.. సైన్యం.. కన్పించని సైన్యం అని



కౌంటర్ ఇవ్వటం గూస్ బంప్స్ తెప్పించింది. హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్ పాత్రను స్టైలిష్, పవర్‌ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు.. పంచ్ డైలాగులు పవర్‌ఫుల్‌గా ఉన్నాయి.. టీజర్‌లో పవన్ కళ్యాణ్ గన్స్ ఫైర్ చేయటం మెస్మరైజింగ్‌గా ఉంది... ఈ వీడియోలో హీరోయిన్ శ్రీలీల కూడ కన్పించారు.. యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉన్నాయి.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఆకట్టుకుంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రానికి నిర్మాతలు..

# 'ఓం భీమ్ బుష్' సెన్సార్ కంప్లీట్: రిలీజ్‌కు రెడీ

శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనుగంటి , యువి క్రియేషన్స్, వి.సెల్యులాయిడ్ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం ఓం భీమ్ బుష్... ఈచిత్రం ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది.. ఓవర్సీస్, కొన్ని ఇతర ప్రాంతాల్లో 21న ప్రీమియర్లు ప్రదర్శించనున్నామని మేకర్స్ తెలిపారు. ఈలోగా ఈచిత్రం సెన్సార్ పనులు పూర్తిచేసుకని యుబైఏ సర్టిఫికెట్ అందుకుంది.. ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ఔటింగ్ అని తెలిపారు. ఇది



యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియెన్స్‌ను సమానంగా ఆకట్టుకోనుందని తెలిపారు. కాలేజీ నేపథనయంలో బ్యాంగ్ బ్రోస్ ఫన్ ధమాకాతో సినిమా ప్రారంభంకానుంది.. ఆ తర్వాత భైరవపురం గ్రామంలో క్రేజీ రైడ్‌ఉంటుందన్నారు.. ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు సినిమా చివరల్లో భారీ ఎమోషన్‌తో ఊహించని ట్విస్టులతో అద్భుతంగా ఉంటుందని తెలిపారు. కాన్సెప్ట్ చాలాకొత్తగా ఉంటుందని తెలిపారు.. రిపోర్టులు పూర్తిగా పాజిటివ్‌గా ఉండటంతో మరో 3 రోజుల్లో సమ్మర్ ట్రీట్ అందించేలా భారీ అంచనాలతో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

రాజమౌళి తనయుడు కార్తికేయ రీసెంట్‌గా డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి కూడా అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ప్రేమలు చిత్రం కార్తికేయ సమర్పణలో తెలుగులోవిడుదలైంది.. ప్రముఖ బ్యానర్స్‌పై ప్రేమలు చిత్రాన్ని కార్తికేయ తెలుగు ప్రేక్షకులకు అందించారు.. ఇక్కడ కూడా సినిమా బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. రోజురోజుకీ ఈసినిమా తెలుగు వెర్షన్ కలెక్షన్స్ పెరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ బ్లాక్ బస్టర్ విజయం అందించిన నమ్మకంతోన కార్తికేయ ఇపుడు నిర్మాణ రంగంలోని కూడ అడుగుపెట్టారు.. బాహుబలి




వంటి సెన్సేషనల్ చిత్రాన్ని నిర్మించిన నిర్మాణ సంస్థ ఆర్కా మీడియా వర్క్స్ సంస్థతో కలిసి కార్తికేయ రెండు క్రేజీప్రాజెక్టులను రూపొందించనున్నారు. ఈ ప్రాజెక్టుల రూపకల్పనలో కార్తికేయతో నిర్మాత శోభు యార్లగడ్డ చేతులు కలుపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి ఈచిత్రాలకు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కార్తికేయ తెలుగులో విడుదల చేసిన ప్రేమలు చిత్రానికి ఫహాద్ ఫాజిల్ కూడ ఓ నిర్మాత అనే సంగతి తెలిసిందే.. దీంతోపాటు నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే.. ఆయన కార్తికేయ రూపొందించనున్న రెండుచిత్రాల్లో ప్రధానపాత్రలో కన్పించనున్నారు.. అందులో ఒకటి స్నేహాన్ని ఆధారంగాచేసుకుని రూపొందిస్తున్న 'ఆక్సిజన్' చిత్రం.. ఈచిత్రంతో సిద్ధార్థ్ నాదెళ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మరోచిత్రం థ్రిల్లింగ్ ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతోంది.. డోంట్ ట్రబుల్ ది ట్రబుల్.. అనే టైటిల్‌నుఫిక్స్‌చేశారు. ఈచిత్రంతోనూ శశాంక్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.




# 5 భాషల్లో 'ఆదిపర్వం' ట్రైలర్

లక్ష్మీ మంచు ప్రధాన పాత్రలో నటించిన సోషియో ఫాంటసీ చిత్రం ఆదిపర్వం... ఈచిత్రానికి సంజీవ్ మేగోటి దర్శకత్వం వహించారు.. రావుల వెంకటేశ్వరరరావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఎఐ ఎంటర్‌టైన్‌మెంట్స్, సంయుక్త నిర్మాణంలోన ఐదు భాషల్లో ఈసినిమా రూపుదిద్దుకుంటోది.. ఈచిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా ఐదు భాషల్లో టీజర్‌ను విడుదల చేశారు. తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్



ఎన్.గిరిధర్ చేతులమీదుగా ఆదిపర్వం తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్‌రెడ్డి తమిళ ట్రైలర్‌ను విడుదల చేశారు.. నీలకంట కన్నడ ట్రైలర్‌ను, శిల్పా ప్రతాప్‌రెడ్డి మాలయాళ ట్రైలర్, చిత్ర సమర్పకుడు రావుల వెంకటేశ్వరరావు హిందీ ట్రైలర్‌ను విడుదలచేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, బిల్డర్ కైపా ప్రతాప్‌రెడ్డి, నటీనటులు ఢిల్లీ రాజేశ్వరి, సత్యప్రకాష్, శివ కంఠమనేని, వెంకట్‌కిరణ్, జెమినీ సురేష్.ఆదిత్య ఓం, శ్రీజిత ఘోష్, సీనియర్ జర్నలిస్టులు ప్రభు, ఆర్‌డిఎస్ ప్రకాష్, సినిమాటోగ్రాఫర్ హరీష్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఘంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మంచు లక్ష్మి మాట్లాడుతూ, అన్ని రకాల ఎమోషన్స్ ఈచిత్రంలో ఉంటాయని తెలిపారు. అందరికీ ఈసినిమా నచ్చుతుందని అన్నారు.కార్యక్రమంలో దర్శకుడు సంజీవ్ మేగోటి, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు ప్రభు తదితరులు మాట్లాడారు.

# స్టార్ హీరో ప్రెస్టీజియస్ పాన్‌వరల్డ్ మూవీ 'కంగువ' టీజర్

నేషనల్ అవార్డు విన్నర్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రతిష్టాత్మక పాన్ వరల్డ్ మూవీ కంగువ.. టీజర్ విడుదలైంది.. ఈ టీజర్ విజువల్ వండర్‌ఫుల్‌గా ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది... కంగువ పాత్రలోసూర్య పోరాట యోధుడిగా కన్పించారు.. పులితోసూర్య చేసిన ఫైట్ సీక్వెన్స్ స్క్రీన్‌మీదే చూడాలని అన్పించేలా ఉంది.. హార్స్ ఫైటింగ్, బిగ్‌షిప్ వార్ సీన్స్ వరల్డ్ సినిమా హిస్టరీలోని ఎపిక్ వార్ మూవీస్‌ను కంగువ టీజర్ గుర్తుచేసింది.. హై క్వాలిటీ విజువల్స్‌ను దేవిశ్రీ ప్రసాద్



బ్యాగ్రౌండ్ మ్యూజిక్ మరింత ఎలివేట్ చేసింది... ఉదిరన్‌తో కంగువ చేసిన రూత్‌లెస్, ఫెరోషియస్ ఫైట్ టీజర్‌లో హైలెట్‌గా నిలిచింది.. ఈసినిమా కోసం హీరోసూర్య పడిన శ్రమంతా ఆయన మేకోవర్, క్యారెక్టర్ ప్రతిభించింది.. కంగువ సినిమాను భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కెఇ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న కంగువ త్రీడీలోకూడా ప్రేక్షకుల ముందుకు రానుంది.. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈసినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ఈసినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

# ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'టెనెంట్'

పొలిమేర 2 బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత సత్యం రాజేష్ హీరోగానటిస్తున్నత ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ టెనెంట్... వై.యుగంధర్ దర్శకత్వం వహిస్తున్నార. ఈచిత్రాన్ని మహాతేజ క్రియేషన్స్ బ్యానర్‌పై మోగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్‌రెడ్డి,ఎన్, సహనిర్మాత.. ఇప్పటిఏ విడుదలైన ట్రైలర్ మంచి స్పందన రాబట్టుకుంది. ప్రజంట్ జనరేషన్‌లో మహిళలు ఎంత



అప్రమత్తంగా ఉండాలో తెలియజేసేలా చాలా విలువైన కంటెంట్‌తోపాటు ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం ఏప్రిల్ మూడో వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోది.. మేఘా చౌదరి, చందన పయావుల, భరత్ కాంత్ నటిస్తున్నారు.. సాహిత్య సాగర్

# ఘనంగా మురళీమోహన్ స్వర్ణోత్సవ వేడుక

## తెలుగు దర్శకులు, తెలంగాణ నటీనటుల నూతన కార్యవర్గానికి సత్కారం

సీనియర్ నటుడు మురళీమోహన్... తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అడుగిడిగి 50 సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , తెలుగు సినిమావేదిక సంస్థలుఘనంగా మాట్లాడారు.. అట్లూరి పూర్ణచంద్రరావు గారిచేతుల మీదుగా 33వ ఏట కళామతల్లి ఆశీస్సులు పొందిన తాను,, నటుడిగా, వ్యాపారవేత్తగా విజయవంతంగా రాణించానని తెలిపారు. ఈ క్రమంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని అన్నా కార్యదర్శులు దామోదర ప్రసాదన, ప్రసన్నకుమార్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ఉపాధ్యక్షుడు వశిష్ట, తెలంగాణ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు మురళీమోహన్ ఔన్నత్యాన్నికొనియాడారు.స్వర్ణోత్సవ వేళ ఓ




సత్కరించాయి.. సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, వీస్ విజయ్ వర్మ పాకాలపాటి, నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదరప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్, వ్యాపారవేత్త కోగంటి సత్యం, 20 మందియువ కథానాయికల సమక్షంలో పండితుల వేదమంత్రాల మధ్య మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగిన కార్యక్రమంలో మురళీమోహన్ రు. ఇదే వేదికపై ఇటీవల జరిగిన ఎన్నికల్లో వీరశంకర్ అధ్యక్షునిగా విజయం సాధించిన తెలుగు దర్శకుల సంఘం కార్యవర్గాన్ని, శుభోదయం సుబ్బారావు నేతృత్వంలో విజయం సాధించిన తెలంగాణ మూవీ టెలివిజన్ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మురళీమోహన్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. నిర్మాతల మండలి అధ్యక్ష, గొప్పనటుడిని సత్కరించుకునే అవకాశం రావటం పట్ల చైతన్య జంగా, విజయ్ వర్మ ఆనందం వ్యక్తం చేశారు. రామ్ రామిరరెడ్డి అందించిన ప్రశంసా పత్రం, మిమిక్రీ రమేష్ చేసిన ఎంటర్‌టైన్‌మెంట్ ఆకట్టుకుంది. అంతేకాకుండా జర్నలిస్టులు ధీరజ్ అప్పాజీ, కూనిరెడ్డి శ్రీనివాస్‌లను మురళీమోహన్ సత్కరంచారు..

శ్రీకాకుళం వార్త



# వైభవంగా జలయాత్ర

ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త



స్థానిక డబ్బూరివీధి పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మరియు దక్షిణ కాళీమాత ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జలయాత్ర నిర్వహించారు. ఈ నెల 21వరకు పూజలు నిర్వహించనున్నారు. బాహుదా నది నుంచి కలశాలతో జలయాత్ర చేపట్టారు. మండపార్చన, రుద్రపారాయణం, హోమం నిర్వహించారు. 20న ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట, ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు చండీ హోమం పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న సామూహిక కుంకుమ పూజలు 36 హారతులు, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారి

ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పడాల పార్థివ్ శ్రీవాత్సవ్ చోటు దక్కించుకున్నారు. ఏడేళ్ల బాలుడు 1 నుంచి 100 వరకు క్యూబ్స్‌ను 4 నిమిషాల 24 సెకన్స్‌లో చెప్పినందుకు చోటు దక్కించుకున్నాడు. తండ్రి అప్పలనాయుడు లొద్దపుట్టి గణిత ఉపాధ్యా యుడుగా, తల్లి లక్ష్మి ఎఎస్‌పేట ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. ప్రస్తుతం రవీంద్రభారతి స్కూల్‌లో చదువుతున్న చిన్నారి గతంలో 1 నుంచి 50 వరకు క్యూబ్స్‌ను 1 నిమిషం 36 సెకన్లలో రాసి చోటు దక్కించు కున్నారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు దక్కించుకోవడం పట్ల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# నియోజకవర్గ ఎన్నికల కంట్రోల్ రూం ఏర్పాటు

ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త



అసెంబ్లీ నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల కంట్రోల్ రూంను స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి బి.సుదర్శనదొర చెప్పారు. 9114115363 మరియు 1950 టోల్‌ఫ్రీ నెంబరుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి విషయంలో 24 గంటలు అందుబాటులో ఉంటామని ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. తప్పుడు సమాచారం, తప్పుడు ఫిర్యాదులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రశాంత ఎన్నికలకు నిబంధనల ప్రకారం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుంచి చిట్టిబాబు, నూకయ్య, బిజెపి నుంచి బుద్దాల నిర్మలారెడ్డి, సత్యం, రామ్మూర్తి, తులసీరావు, తెలుగుదేశం పార్టీ నుంచి కాళ్ల ధర్మారావు, సదానంద రౌళో పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్

పాతపట్నం, మార్చి 19 ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం సిఐ నల్లి సాయి, ఎస్సై మహమ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో రిజర్వు పోలీసు దళాలతో కలిసి స్థానిక శివశంకర్ కాలనీ, దువ్వారివీధి, బ్రాహ్మణవీధి తదితర వీధుల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి కావద్దని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిబంధనలకు ఎవరూ ఆటంకం కలిగించరాదని సూచించారు..

# ధృడమైన ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధం : ఏపీఎం

ఆముదాలవలస, మార్చి 19 ప్రభాతవార్త



భారత రాజ్యాంగం ప్రకారం మన ధృడమైన ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటే వజ్రాయుధమని వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. అందుకు వయోజనులంతా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు శతశాతం తమ కుటుంబ సభ్యులతో పాటు స్వయంశక్తి సంఘాలు, గ్రామ సంఘాలలో అర్హత గల వారందరినీ ఓటర్లుగా చేర్పించుకుని పోలింగ్ రోజు క్రమశిక్షణగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అని న్ని గ్రామ సంఘాలలో కూడా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకుల సూచనల మేరకు స్వీప్ యాక్టివిటీస్ సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రాల్ పార్టిసిపేషన్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో గల అన్ని ప్రభుత్వ రంగ కార్యాలయాలు, కళాశాలలు, బ్యాంకులు, పోస్టాఫీసులు, బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ తదితర చోట్ల ప్రజలు ఎక్కువగా సంచరిస్తున్న ప్రాంతాల్లో పోస్టర్లను అంటించి, స్వయంశక్తి సంఘ మహిలలతో ర్యాలీలు నిర్వహించి ఓటర్లుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెదుర్లవలస గ్రామ సంఘం లీడర్లతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నడగాంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల జాతర

నరసన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని నడగాం గ్రామంలో సోమవారం నుంచి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. కోదండరామస్వామి వారి దశమ వార్షికోత్సవంలో భాగంగా ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి కళ్యాణం, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అన్నదానం, మెగా డాన్స్ ఈవెంట్లు, గణేష్ బుర్రకథ వంటి పలు కార్యక్రమాలను నిర్వహించారు. కీర్తిశేషులు రాడ మోహనరావు, లుకలాపు వెంకటకృష్ణనాయుడు ఆశీస్సులతో సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రవికుమార్, యువత, గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలి వస్తున్నారు.

# వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం

బూర్జ, మార్చి 19 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ పరిధిలో ఉన్న కొమ్ముvalస, నరే ంద్రపురం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తూ రిజర్వేషన్ కల్పించడమే కాకుండా అనేక పథకాలను అందించి ఆదుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఆముదాలవలస ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తమ్మినేని కోరారు. ఆయనతో పాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, నాయకులు గుమ్మడి రాంబాబు, వెంకటరావు, మగాది నారాయణమూర్తి, బొడ్డేపల్లి నాగరాజు, కరణం కృష్ణనాయుడు, వావిలపల్లి గోవిందరావు, జడ్డు మహేష్, మజ్జి రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'విమెన్ ఇన్ స్టెమ్' స్కాలర్‌షిప్‌లను ప్రారంభించిన బ్రిటిష్ కౌన్సిల్

గార, మార్చి 19 ప్రభాతవార్త

యుకె విద్యా అవకాశాలు, సాంస్కృతిక సంబంధాల కోసం అంతర్జాతీయ సంస్థ, బ్రిటిష్ కౌన్సిల్, యుకె విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో స్టెమ్ ప్రోగ్రాంలోని మహిళల కోసం బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ యు.కెలో తమ మాస్టర్స్‌ను అభ్యసించాలనుకునే మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్ల కోసం రూపొందించబడింది. భారతదేశం, ఇతర దక్షిణాసియా దేశాల నుంచి మహిళా స్టెమ్ స్కాలర్‌ల కోసం 25 స్కాలర్‌షిప్‌లు రిజర్వ్ చేయబడ్డాయి. ఇవి ఐదు యు.కె. ఉన్నత విద్యాసంస్థలు క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం లండన్, ఆంగ్లియా రస్కిన్ విశ్వవిద్యాలయం, గ్రీన్విచ్ విశ్వవిద్యాలయం, సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం మరియు కోవెంట్రీ విశ్వవిద్యాలయంలు అందుబాటులో ఉంటాయి.

# పాతపట్నంలో వర్షం

పాతపట్నం, మార్చి 19 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో సోమవారం నుంచి మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం పాతపట్నంలో ఒక మోస్తరు వర్షం కురిసింది.

# 'పది' పరీక్షలకు పోలీస్ బందోబస్తు



పాతపట్నం, మార్చి 19 ప్రభాతవార్త

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి జరుగుతున్న నేపథ్యంలో స్థానిక పోలీసులు పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా విద్యార్థులు ప్రశంతంగా పరీక్షలు రాసేందుకు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# నౌపడ పోలీస్‌స్టేషన్‌లో మోటార్ సైకిల్ వేలం

సంతబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఈ నెల 20న బుధవారం హోండా సీబీ షైన్ మోటార్ సైకిల్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై కిషోర్‌వర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఆగస్టు నెలలో సీజ్ చేసిన ఈ మోటార్ సైకిల్‌ను ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొవాలని ఆయన కోరారు.

# జగనన్న కాలనీలో అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలి

కంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

కంచిలి మండలం చిన్న కొజ్జిరియా పంచాయతీ జగనన్న కాలనీలో సర్పంచ్ గడప సీతారాం అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని తహశీల్దార్ నిలుపుదల చేయాలని ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్ర భీమారావు మరికొంత మంది సిహెచ్.మోహనరావు, ఎర్ర చంద్రశేఖరం, చెత్త పద్మనాభం, ఎర్ర లోకనాధం, ఎ.జగ్గారావు, చెత్త మోహనరావు, జి.రోహిణికుమార్, ఎం.రమణమూర్తి, తదితరులు తహశీల్దార్‌కు వినతిపత్రంలో కోరారు. జగనన్న కాలనీలో సర్వే నెంబరు 268/2 నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించి ఉన్నారని అందులో కొంత స్థలం సర్పంచ్ గడప సీతారాం కాలనీ అభివృద్ధి కొరకు ప్రభుత్వం పెట్టినప్పటికీ దానిని సర్పంచ్ ఆక్రమించుకుని సొంతంగా ఇల్లు నిర్మిస్తున్నారని అన్నారు. అధికారులు వెంటనే ఇల్లు నిర్మాణం నిలుపుదల చేయాలని లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

# గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు



వీరఘుట్టం, మార్చి 19 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రేగులపాడు, హుస్సేన్‌పురం, కొంచ గ్రామాల్లో సాయుధ బలగాలు కవాతను నిర్వహించారు. ఆయా గ్రామాల పురువీధుల్లో వీరఘట్టం ఎస్సై ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి బందోబస్తును నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ సెంట్రల్ పారా మిలటరీ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు.







## ఐపిఎల్‌లో వారి పేరు చెబితేనే

# విధ్వంసం

### ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసే టాప్ టెన్ బ్యాటర్లు

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాత వార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే విధ్వంసకర ఆట. కొలి ఓవర్ తొలి బంతి నుండే ఎదురుదాడే వ్యూహంగా విధ్వంసకర బ్యాటర్లు చెలరేగిపోతారు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ బ్యాటర్లు వీరవిహారం చేస్తుంటే క్రికెట్ అభిమానులు మంత్రముగ్ధులవుతారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికి ఐపీఎల్ 16 సీజన్లను పూర్తి చేసుకుని ఇప్పుడు 17వ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకూ పూర్తయిన ఐపీఎల్ సీజన్లలో ఎందరో విధ్వంసకర బ్యాట్స మన్‌లుగా రికార్డుకెక్కారు. క్రిస్ గేల్ నుండి గిల్ వరకూ తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించారు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఉన్న అటువంటి టాప్ 10 ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే యూనివర్సిల్ బాస్‌గా క్రిస్ గేల్ గుర్తింపు తెచ్చుకున్నాడు.

తొలి బంతి నుండి ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే గేల్ ఒక్కసారి క్రీజులో నిలదొక్కుకున్నాడంటే బంతులు బౌండరీలు దాటాల్సిందే. నీళ్ల తాగినంత సునాయాసంగా గేల్ సిక్సర్లను బాదేస్తాడు. ఐపీఎల్ వచ్చిన తొలి నాళ్లలో శతకం సాధించడమే ఒక పెద్ద విషయమే కాకుండా ఆశ్చర్యంగా ఉండేది. కానీ క్రిస్ గేల్ 175 పరుగులతో సునామీ సృష్టించాక ఇది సామాన్యమైపోయింది. తర్వాత చాలా మంది విధ్వంసకర ఆట తీరుతో శతకాలు సాధించారు. 2013లో పుణెవారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగుళూరు తరపున బరిలోకి దిగిన గేల్ 175 పరుగులతో బౌలర్లను ఊచకోత కోశాడు. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీలు అవతలపడేశాడు. ఇప్పటి వరకూ ఈ రికార్డును దాటే మొనగాడు రాలేదు. కాగా 2008లో ఐపీఎల్‌లో సెంచరీ అంటే అప్పట్లో పెద్ద విషయమే. శతకం చేస్తే అందరూ ఆశ్యర్యపోవాల్సిందే. అప్పుడే కోతకత్తా నైట్ రైడర్స్ తరపున బరిలోకి దిగిన మెక్ కల్లమ్ బెంగుళూరు బౌలర్లను ఓ ఆట ఆడుకున్నాడు. 158 పరుగులతో ఐపీఎల్ శతకం చాలా తేలికని బ్యాటర్లకు అర్థం అయ్యేలా చేశాడు. ఇక గత ఏడాది జరిగిన ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరపున బరిలోకి దిగిన డికాక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై డికాక్ 140 పరుగులతో భారీ శతకం సాధించి రికార్డు సృష్టించాడు. విధ్వంసకర ఆటను ఆడే ఆటగాడుగా ఏబీ డివిలియర్స్ పేరుతెచ్చుకున్నాడు. బంతిని మైదానం నలుమూలల సునాయసంగా ఆడగల విధ్వంసకర ఆటగాడిగా స్థానం సంపాదించాడు. అతని షాట్లు చూస్తే క్రికెట్ గురించి తెలిసిన వారెవరికైనా మతిపోవాల్సిందే. 2015 ఐపీఎల్ బెంగుళూరు తరపున బరిలోకి దగిన డివిలియర్స్ ముంబాయి బౌలర్లను ఉతికి ఆరేస్తూ 133 పరుగులు చేశాడు. టీమిండియాలో స్టార్ ఆటగాడుగి ఉన్న కెఎల్ రాహుల్ 2020 సీజన్‌లో అద్భుత శతకంతో అభిమానులను అలరించాడు. పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగిన రాహుల్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరుపై 132 పరుగులతో చెలరేగాడు. శుభమన్ గిల్ విషయానికి వస్తే గత ఏడాది జరిగిన ఐపీఎల్‌లో నయా స్టార్ గిల్ చెలరేగిపోయాడు. గుజరాత్ తరపున బరిలోకి దిగిన గిల్ ముంబయిపై 129 పరుగులు చేసి తన సత్తాను విశ్వవ్యాప్తంగా తెలియచేశాడు. ఈ సారి గుజరాత్ కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్న గిల్ బ్యాట్ నుండి మరికొన్ని ఇన్నింగ్స్‌లు అభిమానులకు చూపిస్తాడనేది నమ్మకం అభిమానుల్లో ఉంది. ఐపీఎల్ 2012 సీజన్‌లో తన తడాఖా చూపించాడు.

ఆ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగుళూరు తరపున బరిలోకి దిగిన గేల్ 128 పరుగులతో బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. రిషభ్ పంత్ విషయానికి వస్తే 2018లో జరిగిన ఐపీఎల్‌లో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిలీన క్యాపిటల్స్ తరపున బరిలోకి దిగిన పంత్ 128 పరుగులతో సత్తా చాటి తాను ఎంత విలువైన ఆటగాడినో అందరికీ తెలిసొచ్చేలా చేశాడు. కాగా 2010లో జరిగిన ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున బరిలోకి దిగిన మురళీ విజయ్ రాజస్థాన్ రాయల్స్‌పై అద్భుత ఇన్నింగ్స్ ఆడేదు. 127 పరుగులతో కీలక ఇన్నింగ్స్ సాధించాడు. డేవిడ్ వార్నర్ ఐపీఎల్ 2021 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున బరిలో నిలిచిన వార్నర్ కోల్‌కతాపై చెలరేగాడు. 126 పరుగులు చేసి ప్రత్యర్థులకు తన సత్తా ఏమిటో చూపించాడు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ షాక్

### మూడు ఐపిఎల్ మ్యాచ్‌లకు హసరంగ దూరం




**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024కు సంబంధించిన 17వ సీజను కొన్ని గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రారంభం కాగానే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు పెద్ద షాక్ తగిలింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడే తొలి మూడు మ్యాచ్‌లకు శ్రీలంక లెగ్ స్పిన్నర్ వానిందు హసరంగ దూరం కానున్నాడు. జాతీయ జట్టు విధుల కారణంగా అతడు ఐపీఎల్–2024 సీజన్ కోసం భారత్‌కు ఆలస్యంగా రానున్నాడు. గత ఏడాది జరిగిన మినీ వేలంలో హసరంగను 1.5 కోట్ల రూపాయలకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. గత ఏడాది అగస్టులో టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన హసరంగ తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. దీంతో బంగ్లాదేశ్‌తో మార్చి 22 నుండి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు. ఈ సిరీస్ ఏప్రిల్ 3న ముగియనుంది. అనంతరం హసరంగ భారత్ చేరుకుని ఎస్‌ఆర్‌హెచ్ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. కాగా హసరంగ గత మూడు సీజన్లలో ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 26 మ్యాచ్‌లు ఆడి 35 వికెట్లు పడగొట్టాడు.




## అఫ్ఘాన్‌తో సిరీస్ రద్దు చేసుకున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** అఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌ను ఆడేందుకు మరోసారి క్రికెట్ ఆస్ట్రేలియా వెనుకడుగు వేసింది. ఈ నేపథ్యంలో అఫ్ఘన్‌తో సిరీస్‌ను రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ టీ 20 సిరీస్ వాయిదా వేయబడుతుందని క్రికెట్ ఆస్ట్రేలియా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. 2021 సెప్టెంబరులో అఫ్ఘనిస్తాన్‌పై తాలిబాన్ నియంత్రణను చేపట్టినప్పటి నుండి ఆస్ట్రేలియా ఆ జట్టుతో ద్వైపాక్షిక క్రికెట్‌ను ఆడేందుకు నిరాకరించింది. ఆస్రేటియా సిరీస్‌ను రద్దు చేయడం ఇదే తొలిసారి కాదు. నవంబరు 202 1లో ఏకైక టెస్టు మ్యాచ్‌ను రద్దు చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా 2023లో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడకుండా వైదొలగింది. తాజాగా టీ 20 సిరీస్‌ను వాయిదా వేసింది. యూఏఈలో అగస్టులో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రాం కింద అఫ్ఘనిస్తాన్‌తో ఆస్ట్రేలియా మూడు మ్యాచుల టీ 20 సిరీస్‌ను ఆడాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్ వాయిదా వేయబడుతుందని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది.

అఫ్ఘనిస్తాన్‌లో మహిళలు, బాలికల పరిస్థితులు మరింత దిగజారుతున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఇరు జట్లు చివరిసారిగా 2023 వన్డే వరల్డ్ కప్‌లో తలపడ్డాయి.ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో గెలిచింది. అఫ్ఘనిస్థాన్ ఇటీవల యూఏఈ వేదికగా ఒక టెస్టు, మూడు వన్డేలు,

## ఫైనల్ క్వాలిఫైయింగ్ రౌండ్‌కు సుమిత్

**హైదరాబాద్,మార్చి19, ప్రభాతవార్త:** ఫ్లోరిడాలో జరుగుతున్న మియామి ఓపెన్ టెన్నిస్ టోర్నీలో భారత స్టార్ టెన్నిస్ క్రీడాకారుడు సుమిత్ నగాల్ అరంగేట్ర మ్యాచ్‌లో సత్తాచాటాడు. మెన్స్ సింగిల్స్ క్వాలిఫయర్స్‌లో ఫైనల్ రౌండ్‌కు చేరుకుని మెయిన్ డ్రాకు అడుగు దూరలో నిలిచాడు. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో సుమిత్ 7–6 (7–3), 6–2 తేడాతో కెనడా ప్లేయర్ గాబ్రియేల్ డియల్లోను ఓడించాడు. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌ను టై బ్రేకర్‌లో నెగ్గిన సుమిత్ రెండో సెట్‌ను ఏకపక్షంగా దక్కించుకుని వరుస సెట్లలోనే ప్రత్యర్థిని మట్టి కరిపించాడు. రెండో రౌండ్‌లో హాంకాంగ్ ఆటగాడు కోల్‌మన్ వాంగ్‌తో సుమిత్ తలపడనున్నాడు.

## ఐపిఎల్ కోసం హైదరాబాద్‌లో ప్రాక్టీస్ ప్రారంభించిన కెప్టెన్ కమిన్స్ టీమ్

**హైదరాబాద్, మార్చి 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024 కోసం కొత్త కెప్టెన్ పాట్ కమిన్స్ సారధ్యంలో టైటిలే లక్ష్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ బరిలోకి దిగితోంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఐపీఎల్ క్యాంప్‌లో ఆటగాళ్ల సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లు సైతం ప్రారంభించారు. ఎస్‌ఆర్‌హెచ్ ఏ, ఎస్‌ఆర్‌హెచ్ బి గ్రూపులుగా విడిపోయి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడారు. ఈ మ్యాచ్‌లో ఏ జట్టుపై 6 వికెట్ల తేడాతో బి జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్ ఏ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 196 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో అభిషేక్ శర్మ (73), రాహుల్ త్రిపాఠి (42 నాటౌట్) చెలరేగడంతో ఎస్‌ఆర్‌హెచ్ బి జట్టు 19 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 199 పరుగులు చేసింది. కాగా ఈ నెల 23న హైదరాబాద్‌లో జట్టు తన తొలి మ్యాచ్‌లో కోల్‌కతాను ఢీకొట్టనుంది.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మార్చి 19:** దేశీయ స్టాక్ మార్కె ట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగి సాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ముఖ్యంగా సూచీ ల్లో అధిక వెయిటేజీ కలిగిన టిసిఎస్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాల వల్ల సూచీలు మరింత ఒత్తిడికి లోనయ్యాయి. ఓ దశలో సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా నష్టపోయింది. చివరికి సెన్సెక్స్ 736.37 పాయింట్లు క్షీణించి 72,012.05 పాయింట్లు నిలిచింది. నిఫ్టీ కూడా 238.25 పాయింట్లు పతనమై 21,817.45 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు క్షీణించాయి. బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.04గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 86.48 డాలర్లు, బంగారం ఔన్సు 2,155 డాలర్ల వద్ద ట్రేడ వుతున్నాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈ వారమే నిర్ణయం తీసు కోనుంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. హాంకాంగ్, దక్షిణ కొరియా షేర్లు నష్టపోవడంతో ఆ ప్రభావం ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లపైపడింది. ఆసియాలో చాలా వరకు మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. బ్లాక్ డీల్ ద్వారా 2.02 కోట్ల టిసిఎస్ షేర్లను టాటా సన్స్ విక్రయం నేపథ్యంలో ఆ కంపెనీ షేర్లు 3శాతం మేర క్షీణించింది. ఇతర ఐటి కంపెనీలైన హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ట్రేడవడం సూచీలపై ప్రభావం చూపింది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు అమ్మకాలు దిగడమూ మరో కారణం. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడమూ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.


## బుల్లెట్ రైళ్లలో మేడిన్ ఇండియా చిప్‌లు..



**న్యూఢిల్లీ, మార్చి 19:** దేశంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందనే విషయంపై దేశవ్యాప్తంగా ఆసక్తినెలకొంది. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చారు. 2026 నాటికి ఈ రైలు పట్టాలపై పరుగులు పెడుతుందన్నారు. 'రైజింగ్ భారత్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన పలు కేంద్ర ప్రాజెక్టు పురోగతిపై మాట్లాడారు. 'బుల్లెట్ రైలు కోసం 500 కి.మీల ప్రాజెక్టును నిర్మించేందుకు వివిధ దేశాలకు దాదాపు 20 సంవత్సరాలు పట్టింది. కానీ, భారత్ 8–10 సంవత్సరాల్లోనే దాన్ని పూర్తి చేయనుంది. అది కూడా ప్రపంచ స్థాయి సౌకర్యాలతో 2026 నాటికి ఈ రైలు పట్టాలెక్కనుంది. మొదట గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా వరకు దీనిని నడపనున్నాం. 2028 నాటికి ముంబై- అహ్మదాబాద్ పూర్తి మార్గం అందుబాటులోకి రానుంది' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్న అహ్మదాబాద్–ముంబై మధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఇది అందుబాటులోకి వస్తే కేవలం 2.58 గంటల్లో అహ్మదాబాద్ నుంచి ముంబై చేరుకోవచ్చు. ఈ యేడాది డిసెంబరు నాటికి తొలి మేడిన్ ఇండియా చిప్ తీసుకు రానున్నట్లు కేంద్రమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. 'వికసిత్ భారత్‌కు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం చాలా కీలకమైనది. రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్ల ఉత్పత్తిలో టాప్–5 దేశాల్లో భారత్ నిలుస్తుందని మేం విశ్వాసంగా ఉన్నాం. అమెరికా చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీతో ఒప్పందం జరిగింది. ఈయేడాది డిసెంబరు నాటికి మనదేశంలోని ఈప్లాంట్ నుంచి తొలి మేడిన్ ఇండియా చిప్ రానుంది.

## ఆరేళ్లలో రూ.3 లక్షల కోట్లకు వస్త్ర ఎగుమతులు: ఎఇపిసి

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఉత్పత్తి సామర్థ్యాలలో పెరుగుదల, శ్రామిక శక్తి నైపుణ్యం వంటి చర్యల వల్ల భారత్ నుంచి వస్త్ర ఎగుమతులు వృద్ధి చెందుతాయని అపెరల్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఇపిసి) చైర్మన్ సుధీర్ సెఖ్రి మంగళవారం అన్నారు. 2030 నాటికి రూ.3 లక్షల కోట్ల వస్త్ర ఎగుమతుల లక్ష్యాన్ని సాధించడంలో ఈ చర్యలు సహాయపడతాయని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్నటువంటి టైలర్లు, నాణ్యత చెక్ చేసే కార్మికులు సరిపోవడం లేదు. ప్రతి సంవత్సరం సుమారు 1,50,000 మంది నైపుణ్యం కలిగిన కార్మికులను తయారు చేస్తున్నాము, అనుకున్న లక్ష్యాన్ని చేరడానికి శ్రామికశక్తి శక్తివంతం చేయాల్సి ఉందని అన్నారు. దేశంలోని ఎగుమతి సంస్థలు ఇప్పటికే భారీ పరిమాణంలో ప్రాథమిక ఉత్పత్తులను నిర్వహించలేకపోతున్నందున సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అసవరం ఉందని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తోందని సుధీర్ సెఖ్రి తెలిపారు. వస్త్ర పరిశ్రమలో రాణించడానికి 2015లో అపెరల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. దీనిలో చదువుకున్న వారిలో 10శాతం అభ్యర్థులు సొంతంగా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోగా, దాదాపు 8శాతం మంది తదుపరి చదువులు కొనసాగిస్తున్నారని ఎఇపిసి కౌన్సిల్ పేర్కొంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.